# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,234 | పేజీలు -12 | బుధవారం -24 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## సీఎం రేవంత్ కోసం కేంద్రమంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేశా: కిషన్‌రెడ్డి

### కేంద్రమంత్రి ఖట్టర్‌తో సీఎం రేవంత్, కిషన్‌రెడ్డి భేటీ.. మెట్రో రెండోదశపై చర్చ

రేవంత్‌రెడ్డి రెండుసార్లు లేఖ రాసినట్లు వెల్లడించిన కిషన్ రెడ్డి

- జూన్ 22న అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌తో సంయుక్త భేటీ జరిగినట్లు తెలిపారు
- సమావేశాలు సానుకూల వాతావరణంలో జరిగాయని వెల్లడి
- తెలంగాణ అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేస్తానన్న కేంద్ర మంత్రి



హైదరాబాద్: కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి , కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంయుక్తంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ, తెలంగాణలో కీలక ప్రాజెక్టులపై చర్చించారు. మెట్రో ఫేజ్-2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో నిన్న సీఎం రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి సమావేశమై ఐఆర్ఎఫ్‌సీ రుణం అంశంపై చర్చించారు. ఈనేపథ్యంలో ఖట్టర్‌తో జరిగిన సమావేశంలో అశ్వినీ వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. మిగతా 2 లో



2లో

### రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి

- జిల్లాకు ఒక మండలంలో 'సమీకృత భూభారతి'
- సాదాబైనామాల క్రమబద్ధీకరణపై వేగం పెంచాలి: మంత్రి పొంగులేటి
- రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాసుపుస్తకాలను ప్రభుత్వం జారీ
- పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

### కోర్టులో చరిత్ర సృష్టించిన ఏఐ.. లాయర్లను మట్టికరిపించి కేసు గెలిచింది

బ్రిటన్‌లో ఏఐ ఆధారిత న్యాయసంస్థ తొలి కోర్టు విజయం



2లో

- గార్‌ఫీల్డ్ ఏఐ సిద్ధం చేసిన కేసుకు కోర్టు అనుకూల తీర్పు
- రూ.50 వేల ఖర్చుతో రూ.8.8 లక్షల క్లెయిమ్ గెలుపు
- సాక్ష్యాలు, పత్రాలన్నీ ఏఐ తయారు చేసింది



2లో

### ఇక వేగంగా ఆర్డీఎస్ ఆధునికీకరణ

- తుంగభద్ర జలాలపై తెలంగాణకు ఉన్న న్యాయబద్ధమైన హక్కుల రక్షణ విషయంలో రాజీ పడబోం
- తెలంగాణకు వచ్చే నీటి వాటాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే చర్యలు చేపట్టాలి
- ప్రధాన కాలువ పనులు పూర్తి చేయాలి
- తుమ్మిళ్ల ఎత్తిపోతల రెండో దశలో మల్లమ్మకుంట, జూలకల్, వల్లూరు జలాశయాలను 2.12 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన 3,165 ఎకరాల భూసేకరణ చేపట్టాలి

### ఏ కలతో అయితే నేను బ్యాట్ పట్టుకున్నానో.. ఆ కల ఇప్పుడు నెరవేరింది: వైభవ్ సూర్యవంశీ



2లో

- 15 ఏళ్లకే టీమిండియాకు ఎంపికైన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ
- సచిన్ టెండూల్కర్ 36 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన యువ క్రికెటర్
- ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా క్రీడల జట్టులో చోటు

## పరిశ్రమల్లో తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి

### ఫార్మాసిటీ అగ్నిప్రమాదం

- విశాఖ పరిశ్రమలపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు
- విశాఖ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం, ఇద్దరు కార్మికుల మృతి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



విశాఖపట్నం: విశాఖపట్నం సమీపంలోని అనకాపల్లి జిల్లా, పరవాడ ఫార్మా సిటీలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై మిగతా 2 లో



2లో

### ఫార్మాసిటీలో అగ్నిప్రమాదంపై చంద్రబాబు విచారం

- పరవాడలోని ఫార్మాసిటీలో భారీ అగ్నిప్రమాదం
- సజీవ దహనమైన ఇద్దరు కార్మికులు
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో అత్యంత విషాదకరమైన మరో ఘటన చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లా పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో ఈ ఉదయం ఒక భారీ అగ్నిప్రమాదం సంభవించింది.

## సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయం..

### మళ్లీ మెట్రో పట్టాలు ఎక్కాలంటే 2028లో కేసీఆర్ రావాల్సిందే

- రేవంత్ రెడ్డి ఎజెండా ఎప్పుడు ఒక్కటే ఉంటది
- లంకె బిందెల కోసం తిరుగుతా ఉన్నడు. మెట్రో దగ్గర 280 ఎకరాల విలువైన భూములున్నాయి
- చూడండి రాబోయే రోజుల్లో ఎవరికి అమ్ముతాడు.. ఎవరు కొంటారు. ఎట్లా అమ్ముతాడో చూస్తారు
- బ్రహ్మాండంగా 72 కిలోమీటర్ల మెట్రో కట్టింది. మెట్రోకు మొత్తం టెండర్ ప్రక్రియ పూర్తి



హైదరాబాద్: రేవంత్ రెడ్డి ఎజెండా ఎప్పుడు ఒక్కటే ఉంటది. మెట్రో భూముల మిగతా 2 లో

### బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.41 లక్షల కోట్లు.. నగదు కొరతకు ఆర్‌బీఐ చెక్





2లో

- బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.41 లక్షల కోట్లకు పైగా నిధులు విడుదల చేసిన ఆర్‌బీఐ
- ఏడు రోజుల వేరియబుల్ రేట్ రెపో వేలం ద్వారా నగదు లభ్యత పెంపు
- జీఎస్టీ చెల్లింపుల కారణంగా ఏర్పడిన నగదు లోటును అధిగమించేందుకు చర్యలు



2లో

### ఢిల్లీలో 'ఎక్స్‌ప్రెస్ అడ్డా'.. ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్

- వివిధ అంశాలపై మంత్రిని ప్రశ్నించిన వ్యాఖ్యాత వందిత మిశ్రా
- ప్రతిష్టాత్మక వేదికపై పలు ప్రశ్నలకు సమాధానమిచ్చిన లోకేష్
- జాతీయ స్థాయిలో ఆసక్తిని రేకెత్తించిన ఏపీ పరిణామాలు

## 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్

### 80కి పైగా అజెండా అంశాలకు ఏపీ క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్

- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం.. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు
- ప్రభుత్వ సంస్థల ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62కు పెంపు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం
- రాష్ట్రంలో రూ.34 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం
- ఉండవల్లి, జ్యుడీషియల్ అకాడమీకి భారీగా నిధులు కేటాయింపు





అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు మిగతా 2 లో

## అవినీతి కేసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు

- అంతా అయిపోయింది... అసెంబ్లీలో స్టాలిన్‌ను అనుకరించిన ముఖ్యమంత్రి విజయ్
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై తీవ్ర వాగ్వాదం
- డీఎంకేపై తీవ్ర ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి విజయ్
- స్టాలిన్ మేనరిజంను అనుకరించి చూపించిన విజయ్
- ముఖ్యమంత్రి ప్రసంగానికి నిరసనగా డీఎంకే ఎమ్మెల్యేల వాకౌట్



వాదోపవాదాలు, నాటకీయ పరిణామాల మధ్య అట్టుడికింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి

తమిళనాడు: తమిళనాడు శాసనసభ మంగళవారం నాటి సమావేశాల్లో తీవ్ర విజయ్, ప్రతిపక్ష డీఎంకే మధ్య తీవ్ర స్థాయిలో మాటల మిగతా 2 లో

## కోర్టులో చరిత్ర సృష్టించిన ఏఐ.. లాయర్లను మట్టికరిపించి కేసు గెలిచింది

ఢిల్లీ: న్యాయరంగంలో కృత్రిమ మేధ (ఏఐ) కొత్త చరిత్ర సృష్టించింది. బ్రిటన్‌కు చెందిన గార్‌ఫీల్డ్ ఏఐ అనే ఏఐ ఆధారిత న్యాయసంస్థ.. నిజమైన న్యాయవాదులతో పోటీ పడి కోర్టు కేసులో విజయం సాధించింది. ప్రపంచంలో ఏఐ సాయంతో నడిచే సంస్థ నేరుగా గెలిచిన తొలి కేసుగా దీనిని భావిస్తున్నారు. ఫ్రీలాన్స్ హెచ్‌ఆర్ ప్రొఫెషనల్ టామిరెస్ కమల్ టాక్విడిర్‌కు ఒక హాస్పిటాలిటీ సంస్థ చెల్లించాల్సిన ఫీజులు ఎగ్గొట్టింది. దీంతో గార్‌ఫీల్డ్ ఏఐ సేవలను ఆమె ఆశ్రయించింది. కేవలం 400 పౌండ్లు (సుమారు రూ.50 వేల) చెల్లించి ఈ సేవలు పొందింది. ఏఐ సాయంతో ఈ కేసుకు సంబంధించిన పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర న్యాయపరమైన డాక్యుమెంట్లన్నీ గార్‌ఫీల్డ్ ఏఐ సంస్థ సిద్ధం చేసింది. విచారణ వేళ ఒక మానవ న్యాయవాదిని కోర్టులో వాదనలు వినిపించేందుకు నియమించింది. లండన్‌లోని వాండ్స్‌వర్త్ కౌంటీ కోర్టులో దాదాపు మూడు గంటలపాటు విచారణ జరిగింది. ఇరు పక్షాల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. చివరికి కోర్టు టాక్విడిర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆమెకు 7,000 పౌండ్లు (సుమారు రూ.8.8 లక్షలు) చెల్లించాలని ఆదేశించింది. ప్రత్యర్థి సంస్థ దాఖలు చేసిన కౌంటర్ క్లెయిమ్‌ను కూడా కోర్టు కొట్టివేసింది. గార్‌ఫీల్డ్ ఏఐ సహ వ్యవస్థాపకుడు ఫిలిప్ యంగ్ దీన్ని న్యాయరంగంలో గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. ఏఐ సాయంతో న్యాయసేవలు మరింత తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నాడు. ప్రస్తుతం గార్‌ఫీల్డ్ ఏఐ 10 వేల పౌండ్ల (సుమారు రూ.12.5 లక్షలు) వరకు ఉన్న చిన్న క్లెయిమ్ కేసులను స్వీకరిస్తోంది.

## ఢిల్లీలో 'ఎక్స్‌ప్రెస్ అడ్డా'.. ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక 'ఎక్స్‌ప్రెస్ అడ్డా' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' గ్రూప్ సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆ పత్రిక నేషనల్ ఒపీనియన్ ఎడిటర్ వందిత మిశ్రా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వందిత మిశ్రా అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జాతీయ మీడియా వేదికపై ఆయన పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం ఆయన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సమాజంలో మార్పునకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖులతో 'ఎక్స్‌ప్రెస్ అడ్డా' కార్యక్రమాన్ని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంటుంది. గతంలో కేంద్ర మంత్రులు ఎస్. జైశంకర్, నితిన్ గడ్కరీ, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ వంటి దిగ్గజాలు ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రిగా రెండోసారి బాధ్యతలు చేపట్టారు. 2024 శాసనసభ ఎన్నికల్లో ఆయన మంగళగిరి నియోజకవర్గం నుంచి 91 వేలకు పైగా ఓట్ల భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే.

## రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి

హైదరాబాద్: సాగుభూముల యాజమాన్య హక్కులకు రక్షణ కల్పించడానికి, రిజిస్ట్రేషన్-మ్యుటేషన్‌లను పారదర్శకంగా నిర్వహించడానికి తీసుకొచ్చిన సమీకృత భూభారతి పోర్టల్‌ను త్వరలో జిల్లాకు ఒక మండలంలో అమలు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న ఆయన రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై పలు అంశాలపై సమీక్షించారు. సాగు భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వేమ్యాప్ జతచేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 5మండలాల్లో ఈ విధానం అమలు జరుగుతుండగా.. ఆయాచోట్ల ఎలాంటి పరిస్థితులు ఉన్నాయంటూ ఆరా తీశారు. అన్నిచోట్లా ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించారు. దీంతో త్వరలో రెండో దశలో భాగంగా ప్రతి జిల్లాకు ఒక మండలంలో ఈ విధానం అమలు చేసేందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. "భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాసుపుస్తకాలను ప్రభుత్వం జారీ చేసింది. గతంలో వీటి కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు దరఖాస్తు చేసిన వెంటనే అందేలా వ్యవస్థను రూపొందించాం. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి" అని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులు అందగా ఇప్పటివరకు 6 లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. మంత్రి స్పందిస్తూ "మిగతా దరఖాస్తుదారులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీచేయాలి. ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించుకోవాలి" అని మంత్రి తెలిపారు.

## ఏ కలతో అయితే నేను బ్యాట్ పట్టుకున్నానో.. ఆ కల ఇప్పుడు నెరవేరింది: వైభవ్ సూర్యవంశీ

ఢిల్లీ: భారత క్రికెట్‌లో సరికొత్త సంచలనం నమోదైంది. కేవలం 15 ఏళ్ల 71 రోజుల వయసులోనే యువ బ్యాటింగ్ కెరటం వైభవ్ సూర్యవంశీ భారత టీ20 జట్టుకు ఎంపికై చరిత్ర సృష్టించాడు. ఈ ఎంపికతో 36 ఏళ్ల క్రితం క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన రికార్డు బద్దలైంది. రాబోయే ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు 2026 ఆసియా క్రీడలకు ప్రకటించిన భారత జట్టులో వైభవ్‌కు చోటు దక్కింది. 1989లో సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల 205 రోజుల వయసులో భారత జట్టులోకి అరంగేట్రం చేసి, అతి పిన్న వయసులో అంతర్జాతీయ క్రికెట్ ఆడిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు వైభవ్, అంతకంటే తక్కువ వయసులోనే జాతీయ జట్టుకు ఎంపికై ఆ రికార్డును అధిగమించాడు. రాబోయే పర్యటనల్లో అతను తుది జట్టులో ఆడితే, భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా మరో అరుదైన ఘనత సాధిస్తాడు. భారత జట్టుకు ఎంపికైన సందర్భంగా బీసీసీఐ విడుదల చేసిన వీడియోలో వైభవ్ సూర్యవంశీ భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా జెర్సీని అందుకున్న క్షణాలను వివరిస్తూ.. "ఈ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఏ కలతో అయితే నేను బ్యాట్ పట్టుకొని ప్రాక్టీస్ మొదలుపెట్టానో, ఆ కల ఇప్పుడు నెరవేరింది. నా జీవిత ప్రయాణంలో ఇది ఒక పెద్ద అడుగు. ఈ రోజే ప్రత్యేకం. ఈ జెర్సీని చూసినప్పుడు కలలో ఉన్నట్లు అనిపించింది. ఆగకుండా నవ్వుతూనే ఉన్నాను. కొన్నిసార్లు మనం ఊహించనిది జరిగినప్పుడు ఎలా స్పందించాలో కూడా తెలియదు. నాకు సరిగ్గా అలాగే అనిపించింది" అని తన ఆనందాన్ని పంచుకున్నాడు. భారత జట్టు షెడ్యూల్ ప్రకారం.. జూన్ 26, 28 తేదీల్లో ఐర్లాండ్‌తో రెండు టీ20లు, ఆ తర్వాత జులై 1 నుంచి 11 వరకు ఇంగ్లండ్‌తో ఐదు టీ20లు ఆడనుంది. సెప్టెంబర్ 24 నుంచి ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది.

## బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.41 లక్షల కోట్లు.. నగదు కొరతకు ఆర్‌బీఐ చెక్

హైదరాబాద్: ఆర్‌బీఐ నేడు బ్యాంకింగ్ వ్యవస్థలోకి భారీగా నగదును విడుదల చేసింది. ఏడు రోజుల వీఆర్ఆర్ (వేరియబుల్ రేట్ రెపో) వేలం ద్వారా రూ.1.41 లక్షల కోట్ల తాత్కాలిక నిధులను విడుదల చేసింది. జీఎస్టీ చెల్లింపుల కారణంగా వ్యవస్థలో ఏర్పడిన నగదు కొరతను అధిగమించేందుకు ఆర్‌బీఐ ఈ చర్యలు చేపట్టింది. ఇటీవలి జీఎస్టీ చెల్లింపుల వలన బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో నగదు బయటకు వెళ్లింది. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యత ఒక్కసారిగా పడిపోయింది. జూన్ 21న రూ.30,685 కోట్ల మిగులులో ఉన్న వ్యవస్థ, జూన్ 22 నాటికి రూ.19,971 కోట్ల లోటుకు చేరుకుంది. ఈ పరిణామంతో స్వల్పకాలిక మనీ మార్కెట్ వడ్డీ రేట్లపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. సగటు కాల్ మనీ రేటు 5.43 శాతానికి చేరింది. ఇది ఆర్‌బీఐ రెపో రేటు కన్నా 0.18 శాతం ఎక్కువ. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఆర్‌బీఐ, వ్యవస్థలో తగినంత నగదు ఉండేలా చర్యలు తీసుకుంది. 5.26 శాతం కటాఫ్ రేటుతో బ్యాంకులకు నిధులను అందించింది. ఇలాంటి సమయాల్లో ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోతే, నిధుల సమీకరణ వ్యయం పెరిగి, ఆర్థిక వ్యవస్థలో రుణ ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. ఇది ఆర్థిక మందగమనానికి దారితీసే ప్రమాదం ఉంది. ఆర్‌బీఐ సాధారణంగా పన్ను చెల్లింపులు, ముందస్తు పన్ను చెల్లింపులు లేదా ఇతర కాలానుగుణ రుణ డిమాండ్ వంటి కారణాల వల్ల ఏర్పడే స్వల్పకాలిక నగదు లోటును సరిదిద్దేందుకు వివిధ ద్రవ్య విధాన సాధనాలను ఉపయోగిస్తుంది. తాత్కాలిక నగదు అవసరాల కోసం వీఆర్ఆర్ వేలాలను నిర్వహిస్తుంది. దీని కింద బ్యాంకులు తమ వద్ద ఉన్న ప్రభుత్వ సెక్యూరిటీలను ఆర్‌బీఐ వద్ద తాకట్టు పెట్టి నిధులు పొందుతాయి. ఇక, దీర్ఘకాలిక ద్రవ్య లభ్యత కోసం ఆర్‌బీఐ సెకండరీ మార్కెట్ నుంచి ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయడం లేదా డాలర్-రూపాయి స్వాప్ వేలాల నిర్వహణ వంటి చర్యలు చేపడుతుంది. తాజా చర్యతో బ్యాంకింగ్ వ్యవస్థలో స్వల్పకాలిక నిధుల ఒత్తిడి తగ్గి, ఆర్థిక కార్యకలాపాలు సజావుగా సాగేందుకు మార్గం సుగమమైంది.

## ఫార్మాసిటీలో అగ్నిప్రమాదంపై చంద్రబాబు విచారం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో అత్యంత విషాదకరమైన మరో ఘటన చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లా పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో ఈ ఉదయం ఒక భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరవాడ ఫార్మా సిటీలోని 'దక్షిణ ఎనర్జీ' పరిశ్రమలో ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించి, దట్టమైన పొగతో పాటు మంటలు వ్యాపించాయి. ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీసినప్పటికీ.. ఇద్దరు కార్మికులు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతను గమనించిన అధికారులు తక్షణమే స్పందించారు. ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ కేంద్రం నుంచి మరొక ఫైర్ ఇంజన్‌ను స్పాట్‌కు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. గాయపడిన బాధితులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ ప్రమాదానికి గల అసలు కారణాలపై సమగ్ర సాంకేతిక విచారణ జరపాలని చెప్పారు.

## సీఎం రేవంత్ కోసం కేంద్రమంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేశా: కిషన్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. గత రెండు రోజులుగా ఢిల్లీలో రేవంత్‌రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేలా తాను సమన్వయం చేసినట్లు వెల్లడించారు. జూన్ 22న అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం జరిగిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇవాళ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌తో కలిసి మరో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమావేశాలు సానుకూల వాతావరణంలో జరిగాయని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తనకు రెండుసార్లు లేఖ రాసి కేంద్ర మంత్రులతో భేటీకి అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ ప్రతినిధిగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ కృషి చేస్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణకు సంబంధించిన అభివృద్ధి అంశాల్లో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

## ఇక వేగంగా ఆర్డీఎస్ ఆధునికీకరణ

హైదరాబాద్: రాజోలి బండ నీటి మళ్లింపు పథకం(ఆర్డీఎస్) ఆధునికీకరణను వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి.. ఇంజినీర్లను ఆదేశించారు. తుంగభద్ర జలాలపై తెలంగాణకు ఉన్న న్యాయబద్ధమైన హక్కుల రక్షణ విషయంలో రాజీ పడబోమని స్పష్టంచేశారు. సచివాలయంలో ఆర్డీఎస్, తుమ్మిళ్ల ఎత్తిపోతలు, తుంగభద్ర జలాలు తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. కేసీకెనాల్‌కు అనధికార నీటి మళ్లింపులు, ఆర్డీఎస్ పరిరక్షణ, ప్రధాన కాలువకు నీటి విడుదలలో తలెత్తుతున్న సమస్యలు తదితర అంశాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి మాట్లాడుతూ..'తుంగభద్ర నుంచి ఆర్డీఎస్ హెడ్‌రెగ్యులేటర్ ద్వారా తెలంగాణకు వచ్చే నీటి వాటాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే చర్యలు చేపట్టాలి. ప్రధాన కాలువ పనులు పూర్తి చేయాలి. తుమ్మిళ్ల ఎత్తిపోతల రెండో దశలో మల్లమ్మకుంట, జూలకల్, వల్లూరు జలాశయాలను 2.12 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించేందుకు అవసరమైన 3,165 ఎకరాల భూసేకరణ చేపట్టాలి' అని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయం.. మళ్లీ మెట్రో పట్టాలు ఎక్కాలంటే 2028లో కేసీఆర్ రావాల్సిందే

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ఎజెండా ఎప్పుడు ఒక్కటే ఉంటది. మెట్రో భూముల ఆయన ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కాం మాత్రం పక్కా ఉంటది. ఆయన కన్నంతా మెట్రో భూముల మీద పడ్డదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. లంకె బిందెల కోసం తిరుగుతా ఉన్నడు. మెట్రో దగ్గర 280 ఎకరాల విలువైన భూములున్నాయి. సుమారు రూ.30 వేల కోట్ల విలువ చేసే భూములు. ఆయన అన్నదమ్ములకో, బావమరిదులతో, అల్లుడికో కట్టబెట్టేందుకే ఆ 280 ఎకరాల విలువైన భూములపై కన్నేసిండు కాబట్టే ఇవాళ ఆ మెట్రోను స్వాధీనం చేసుకుని.. 14 వేల కోట్ల భారం ప్రజల మీద రుద్ది ఆ భూములను అమ్ముకొని తనకు కావాల్సిన వాళ్లకు కట్టబెట్టే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నడని మండిపడ్డారు. చూడండి రాబోయే రోజుల్లో ఎవరికి అమ్ముతాడు.. ఎవరు కొంటారు. ఎట్లా అమ్ముతాడో చూస్తారన్నారు కేటీఆర్. కేసీఆర్ ప్రభుత్వం బ్రహ్మాండంగా 72 కిలోమీటర్ల మెట్రో కట్టింది. మెట్రోకు మొత్తం టెండర్ ప్రక్రియ పూర్తి చేసిందన్నారు కేటీఆర్. రాయదుర్గం మీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ఎయిర్‌పోర్ట్ దాకా పోతూ మధ్యలో రాజేంద్రనగర్ దగ్గర 3 స్టాపులు పెట్టి పట్ట ణం పెరుగుతున్నది.. ఇక్కడికెళ్లి అక్కడిదాకా ట్రాఫిక్ పెరుగుతుంది. మరి ఆ ట్రాఫిక్ సమస్య ఉండొద్దని చెప్పి 2023 జూన్-జులై ప్రాంతంలో టెండర్ పూర్తి చేసి మొత్తం మెట్రో రెడీగా కొబ్బరికాయలుకొట్టి మొదలుపెట్టినం. సీఎం రేవంత్ రెడ్డి రాగానే తీసుకున్న తుగ్లక్ నిర్ణయం ఎయిర్ పోర్ట్ మెట్రో రద్దు. ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎందుకు రద్దు చేస్తున్నవ్ నాయనా అంటే చెప్పడని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆ ఎయిర్‌పోర్ట్ మెట్రో కొనసాగి ఉంటే ఈ పాటికే పూర్తయిపోతుండే. రెండేళ్లలోనే పూర్తికావాలని షరతు పెట్టినం. అందులో లాండ్ అక్విజిషన్ కూడా లేదు. భూసేకరణ సమస్య కూడా లేదు. ఔటర్ రింగ్ రోడ్డును అంటుకొని బ్రహ్మాండంగా ఎయిర్‌పోర్ట్ దాకా మధ్యలో బుద్వేల్, నార్సింగిలో స్టాపులు పెట్టి ట్రాఫిక్ సమస్య తగ్గాలే.. హైదరాబాద్ పెరగాలే.. అనే ఉద్దేశంతో మనమొక నిర్ణయం తీసుకున్నామన్నారు. రెండున్నర ఏండ్లు అయిపోయిన తర్వాత ఇప్పుడు కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారు.. మళ్లీ మెట్రో పట్టాలు ఎక్కాలంటే 2028లో కేసీఆర్ రావాల్సిందేనన్నారు కేటీఆర్ .

## అవినీతి కేసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు

మొదటి పేజి తరువాయి

ప్రతిపక్ష డీఎంకే మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం నడిచింది. ముఖ్యమంత్రి ప్రసంగానికి నిరసనగా డీఎంకే సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, డీఎంకే పార్టీ పేరుతో అక్రమంగా నిధులు సేకరిస్తోందని ఆరోపించడంతో పాటు, అవినీతికి పాల్పడిన వారిని తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనల్లో వాస్తవం లేదని, అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆయన విమర్శించారు. విజయ్ ప్రసంగానికి డీఎంకే సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. స్పీకర్ జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ, డీఎంకే సభ్యులు నినాదాలు చేస్తూ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇదే సమయంలో విజయ్ తన ప్రసంగంలో డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌ను అనుకరించడం అందరి దృష్టిని ఆకర్షించింది. గతంలో సీట్ల పంపకాల చర్చల సందర్భంగా "అంతా సెటిల్ అయిపోయింది" అనేలా స్టాలిన్ ప్రదర్శించిన మేనరిజంను విజయ్ అసెంబ్లీలో అనుకరించి చూపించారు. దీంతో అధికార పక్ష సభ్యులు చప్పట్లతో సభ హోరెత్తింది. తమ ప్రభుత్వం సీపీఎం, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పార్టీలతో పొత్తు పెట్టుకోవడాన్ని ఈ సందర్భంగా విజయ్ సమర్థించుకున్నారు. ప్రజాధనాన్ని దోచుకునే ప్రసక్తే లేదని, మహిళల భద్రతతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## పరిశ్రమల్లో తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి

విశాఖపట్నం: విశాఖపట్నం సమీపంలోని అనకాపల్లి జిల్లా, పరవాడ ఫార్మా సిటీలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, విశాఖ పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని పరిశ్రమల్లో తక్షణమే భద్రతా తనిఖీలు (సేఫ్టీ ఆడిట్) నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరవాడ మండలం, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని 'దక్షినా ఎనర్జీ' కెమికల్ ఫ్యాక్టరీలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించడంతో ఇద్దరు కార్మికులు లోపలే చిక్కుకుని సజీవదహనమయ్యారు. మరో ఇద్దరు గాయపడగా, వారిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన గురించి తెలియగానే పవన్ కల్యాణ్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## 35 వేల ఉద్యోగాల కల్పనకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి

అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు, బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మొదటి, రెండో దశ కోసం సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు సంబంధించి 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

## వైద్యారోగ్య రంగంలో లాభాపేక్ష లేని సంస్థలు రావాలి

అమరావతి: వైద్యారోగ్య రంగంలో లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. సోమవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రజతోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఒక గొప్ప స్ఫూర్తితో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి అంకురార్పణ జరిగింది. ఈ ఆస్పత్రి ప్రస్థానం వెనుక ఒక బలమైన నేపథ్యం ఉంది. మా అత్తగారికి క్యాన్సర్ సోకిన సమయంలో మెరుగైన చికిత్స కోసం సరైన ఆస్పత్రులు అందుబాటులో లేవు. అప్పట్లో ముంబై, చెన్నై వంటి నగరాల్లోనే క్యాన్సర్ ఆస్పత్రులు ఉండేవి. దురదృష్టవశాత్తూ ఆగస్టు సంక్షోభం సమయంలోనే ఆమె క్యాన్సర్ కారణంగా కన్నుమూశారు. సరైన వైద్యం అందక మరెవరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో ఈ ఆస్పత్రిని నిర్మించాం. ఎన్టీఆర్ దార్శనికతకు తోడు పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో ఈ ఆస్పత్రి ఆవిర్భవించింది. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ మేనేజింగ్ ట్రస్టీగా, డాక్టర్ నోరి దత్తాత్రేయుడు వంటి ప్రముఖ వైద్యుల సహకారంతో ఈ ప్రయాణం మొదలైంది. తొలుత 100 పడకలతో ప్రారంభమైన ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, నేడు ఒక మహా వృక్షంగా ఎదిగింది. ఈ 25 ఏళ్ల ప్రస్థానంలో ఎంతోమంది త్యాగాలు దాగి ఉన్నాయి. ఎన్నో సవాళ్లను అధిగమించి నందమూరి బాలకృష్ణ ఈ సంస్థకు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ ఆస్పత్రి ద్వారా బాలకృష్ణ అందిస్తున్న సేవలు అభినందనీయం. వెండితెరపై ఎవర్ గ్రీన్ హీరోగా, హిందూపురం ఎమ్మెల్యేగా బిజీగా ఉన్నప్పటికీ, ఆయన క్రమం తప్పకుండా ఆస్పత్రిని సందర్శించి రోగులకు భరోసా కల్పిస్తున్నారు. పూర్తిస్థాయిలో లాభాపేక్ష లేని సంస్థగా బసవతారకం ఆస్పత్రిని నడుపుతున్నారు. ప్రస్తుతం 650 పడకల సామర్థ్యంతో ఏపీ, తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా ప్రాంతాల క్యాన్సర్ బాధితులకు ఈ ఆస్పత్రి ఆశాదీపంలా నిలుస్తోంది. ఏడాదికి 3 లక్షల మందికి పైగా బాధితులకు చికిత్స అందిస్తూ, రోజుకు సగటున 22 శస్త్రచికిత్సలు చేస్తూ పేదలకు కొండంత అండగా ఉంటోంది. అమరావతిలో వెయ్యి పడకల ఆస్పత్రి ఏర్పాటుకు ముందుకు వచ్చిన బాలకృష్ణను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. దేశంలోనే అతిపెద్ద లాభాపేక్ష లేని వైద్య సంస్థగా బసవతారకం ఎదగాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

ప్రజా సేవకు అంకితమైన కుటుంబం

"ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే దిశగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రివెంటివ్, క్యూరెటివ్, ప్రిడిక్టివ్ విధానాన్ని అమలు చేస్తున్నాం. ప్రభుత్వంతో పాటు లాభాపేక్ష లేని ప్రైవేటు సంస్థలు కూడా ముందుకు వస్తేనే పేదలకు నాణ్యమైన వైద్యం చేరువవుతుంది. బసవతారకం వంటి మరిన్ని స్వచ్ఛంద సంస్థల అవసరం నేడు ఎంతైనా ఉంది. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ఆయన స్థాపించిన పార్టీ ద్వారా మేము రాజకీయంగా కృషి చేస్తుంటే, ఆయన కుమారుడు బాలకృష్ణ, కుమార్తె భువనేశ్వరి తమ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో నిలుస్తున్నారు. తల్లి పేరుతో బాలయ్య బసవతారకం ఆస్పత్రిని నడుపుతుంటే, భువనేశ్వరి తన తండ్రి పేరిట ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్య సేవలు అందిస్తూ తలసేమియా బాధితులకు అండగా నిలుస్తున్నారు. ప్రజల కోసం ఈ స్థాయిలో కృషి చేస్తున్న కుటుంబం మరొకటి ఉండదు. పేదలకు సేవ చేయడంలో ఉండే తృప్తి వెలకట్టలేనిది. బాలకృష్ణ, భువనేశ్వరి చేస్తున్న సేవా కార్యక్రమాలు నిజంగా అభినందనీయం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు అనుప్రియా పటేల్, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ, తెలంగాణ వైద్యారోగ్య శాఖల మంత్రులు సత్యకుమార్ యాదవ్, దామోదర రాజనరసింహ, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, భరత్, ఆస్పత్రి ట్రస్ట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ, నారా బ్రాహ్మణి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్, కిషన్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారు

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి ఒక్కటే ఎజెండా ఉందని, అది మెట్రో భూముల స్కామ్ అని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, "రేవంత్ రెడ్డి కన్నంతా మెట్రో భూముల మీదే పడింది. ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కామ్ పక్కా ఉంటుంది" అని ఆరోపించారు. మెట్రో సమీపంలో 280 ఎకరాల విలువైన భూములు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30 వేల కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఈ భూములను తన అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుళ్లకు కట్టబెట్టడానికే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. దీని కోసం ప్రజలపై రూ.14 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు."కేసీఆర్ ప్రభుత్వం 72 కిలోమీటర్ల మెట్రోను బ్రహ్మాండంగా నిర్మించింది. ఎయిర్‌పోర్ట్ మెట్రో టెండర్లు కూడా పూర్తి చేసి, 2023 జూన్-జులైలోనే పనులు ప్రారంభించాల్సి ఉండగా, రేవంత్ రెడ్డి వచ్చి ఎయిర్‌పోర్ట్ మెట్రోను రద్దు చేశారు. ఇది తుగ్లక్ నిర్ణయం" అని కేటీఆర్ మండిపడ్డారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో కొనసాగి ఉంటే ఈ పాటికి పూర్తి అయి ఉండేదని చెప్పారు. భూసేకరణ సమస్య కూడా లేకుండా, ఔటర్ రింగ్ రోడ్డును అనుసంధానం చేసి ట్రాఫిక్ సమస్యలు తగ్గించాలని ఆలోచన చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని, మళ్లీ మెట్రో పనులు ప్రారంభించాలంటే 2028లో కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేయాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు బ్రేక్?

హైదరాబాద్: మెట్రో రైలు విస్తరణ ప్రక్రియ మళ్లీ మొదటికొచ్చింది. మెట్రో రైల్ విస్తరణపై కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త విధానానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అంగీకారం తెలిపారు. ఈ తాజా ఒప్పందం ప్రకారం.. ప్రాజెక్టుపై సమగ్ర అధ్యయనం చేసే బాధ్యతను ఎస్‌బీఐ కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయించాయి. అయితే, ఈ కొత్త పరిణామంతో గతంలో చర్చల్లో ఉన్న ఐఆర్ఎఫ్‌సీ రుణం (ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్)సీన్ నుంచి పూర్తిగా మాయమవ్వడం గమనార్హం. కేంద్ర ప్రతిపాదనల ప్రకారం మెట్రో ఫేజ్-1కు సంబంధించి మళ్లీ కొత్తగా విలువ నిర్ధారణ (వాల్యుయేషన్) ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ వాల్యుయేషన్ పూర్తయిన తర్వాతే, ప్రాజెక్ట్ స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, తగిన ఆర్థిక సంస్థ ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. ఆ తర్వాతే మెట్రో ఫేజ్-2 విస్తరణ, దానికి అయ్యే నిర్మాణ వ్యయం,నిధుల సేకరణ అంశాలపై క్షేత్రస్థాయి అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఎస్‌బీఐ కన్సల్టెన్సీ అధ్యయన ప్రక్రియను వేగవంతం చేసేందుకు కేంద్రం నుంచి ఒకరు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారిని నియమించనున్నారు. వీరిద్దరూ సమన్వయం చేసుకుంటూ కన్సల్టెన్సీకి అవసరమైన వివరాలను అందిస్తారు. ఈ సంస్థ ఇచ్చే తుది నివేదిక ఆధారంగానే హైదరాబాద్ మెట్రో విస్తరణపై భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేయనున్నారు. కేంద్రం తెచ్చిన ఈ కొత్త విధానం వల్ల మెట్రో విస్తరణ ప్రక్రియ మళ్లీ మొదటికి రావడమే కాకుండా, పనుల్లో మరింత ఆలస్యం జరిగేలా కనిపిస్తోంది. ఈ ఎస్‌బీఐ కన్సల్టెన్సీ తన అధ్యయనాన్ని పూర్తి చేయడానికి ఎంత సమయం తీసుకుంటుందనే గడువుపై ప్రస్తుతం ఎలాంటి స్పష్టత లేదు. దీంతో మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు ఎప్పుడు పట్టాలెక్కుతాయనే దానిపై సందిగ్ధత నెలకొంది.

## అప్పుడు వారి చేతులు వణికాయ్

దిల్లీ: ప్రస్తుతం రాజ్యాంగాన్ని పైకెత్తి చూపుతున్న చేతులు... నక్సల్స్ హింస తీవ్రంగా ఉన్న సమయంలో గజగజ వణికేవంటూ కాంగ్రెస్‌ను, ఆ పార్టీ నేత రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాలకు గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు వెనుకబడిన ప్రాంతాలుగా ముద్ర వేసేవని, కానీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక వాటి రూపురేఖలను మార్చే సవాలును స్వీకరించిందని, అక్కడి ప్రజలను నిరాశ నుంచి బయటపడేసేందుకు కృషిచేసిందని తెలిపారు. దిల్లీలో సోమవారం జరిగిన రిపబ్లిక్ సమ్మిట్-2026లో ఆయన మాట్లాడారు. "ప్రభుత్వాలు ఎన్నిమారినా... తరాలు ఎన్ని మారినా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో హింస అలాగే కొనసాగేది. సౌకర్యాలు కల్పించేవారు కాదు. ప్రభుత్వ వాహనాలు వెళ్లినా బుల్లెట్ల వర్షం కురిసేది. కానీ 2014 తర్వాత ఆ పరిస్థితి మారింది. నక్సల్ టెర్రరిజం ఇప్పుడు అంపశయ్యపై ఉంది. నక్సల్స్ ప్రభావిత జిల్లాలను మా ప్రభుత్వం ఆకాంక్షిత ప్రాంతాలుగా గుర్తించింది. ప్రస్తుతం అవే ఆయా ప్రాంతాల గ్రోత్ ఇంజిన్లుగా మారాయి. భారత్ ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థే కాదు. విశ్వసనీయ అంతర్జాతీయ శక్తి. ప్రపంచానికి వెయ్యేళ్ల భవిష్యత్తును నిర్మిస్తోంది" అని మోదీ వ్యాఖ్యానించారు..

## అమెరికా పౌరసత్వం మరింత ఖరీదు..!

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇమిగ్రేషన్ రూల్స్‌ను కఠినతరం చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆయన కార్యవర్గం చేసిన ప్రతిపాదనలతో అమెరికా పౌరసత్వం మరింత ఖరీదుగా మారనుంది. పౌరసత్వ దరఖాస్తుల ఫైలింగ్ ఫీజులను 75 శాతం మేర పెంచాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ (ఐఎూ) ప్రతిపాదించింది. సక్రమ మార్గంలో వచ్చిన వలసదారులు పౌరసత్వానికి దరఖాస్తు చేసుకుంటే.. ప్రాసెసింగ్, వెట్టింగ్ ఖర్చులు భరించాల్సిరావడంతో పాటు ఇప్పటివరకు ఉన్న పలు మినహాయింపులను కూడా కోల్పోనున్నారు. పౌరసత్వ దరఖాస్తు (పేపర్ బేస్డ్) ఫైల్ చేయడానికి ఫీజు 760 డాలర్ల నుంచి 1330 డాలర్లకు పెరగనుంది. ఆన్‌లైన్ దరఖాస్తు విషయానికొస్తే.. 710 డాలర్ల నుంచి 1280 డాలర్లకు ఫీజు పెంపును అధికారులు ప్రతిపాదించారు. ఈ కొత్త ఫీజులు అమల్లోకి వస్తే.. 75 శాతం మేర భారం పడనుంది. ఏదైనా సిటిజన్‌షిప్ అప్లికేషన్ తిరస్కరణకు గురైతే.. దానిని తిరిగి పరిశీలించాలని కోరినా సరే.. ఖర్చుల మోత మోగనుంది. ఆ రుసుము 830 డాలర్ల నుంచి 1475 డాలర్లకు అంటే 645 డాలర్ల మేర పెరగనుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదిత నిబంధనలపై 60 రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నారు.

### ట్రంప్‌తో ఏకాభిప్రాయం లేదు

అలాగే అమెరికాలో ఆదాయ ఆధారిత మార్గదర్శకాల ప్రకారం.. దరఖాస్తుదారులకు ప్రస్తుతం లభిస్తోన్న మినహాయింపులను తొలగించాలని డీహెచ్ఎస్ ప్రతిపాదించింది. 400 శాతం లేక అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న దరఖాస్తుదారులకు రెడ్యూస్డ్ ఫీజ్ ఆప్షన్‌ను తీసేయాలని సూచించింది. ఈ కొత్త రూల్స్ వల్ల సహజంగా పౌరసత్వం పొందడానికి అర్హత ఉన్న శాశ్వత నివాసితులు.. తమకున్న అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## మారుతి సుజుకి విక్టోరిస్ - ఎడ్జ్ ఎడిషన్' నూతన కారును ఆవిష్కరించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నల్గొండలోని ఆతోరిసేడ్ మారుతి సుజుకి అరేనా డీలర్ అయిన పవన్ మోటార్స్ సోమవారం సరికొత్త 'మారుతి సుజుకి విక్టోరిస్ - ఎడ్జ్ ఎడిషన్' యొక్క గ్రాండ్ లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులను ఆకర్షించే విధంగా మార్కెట్లోకి నూతన డిజైన్, అధునాతన సాంకేతికతతో వచ్చే వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి మాట్లాడుతూ, "సరికొత్త విక్టోరిస్ ఎడ్జ్ ఎడిషన్ను నల్గొండకు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.విక్టోరిస్ ఫైవ్ స్టార్ భద్రతా రేటింగ్ ఉన్న కారు అత్యంత వేగంగా 1 లక్ష కార్ల అమ్మకాలను సాధించిన కారు, విక్టోరిస్ కార్ 2026 'ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. " ఎడ్జ్ ఎడిషన్ " ప్రత్యేకతలు సాధారణంగా జి ం వేరియంట్కు అదనంగా ' ఎడ్జ్ ఎడిషన్ 'లో నలుపు రంగు శైలి ఉంటుంది నల్లని క్లాడింగ్ ం సిల్వర్ స్కిడ్ ప్లేట్, 17-అంగుళాల అల్లాయ్ వీల్స్, లెడ్ డ్రిల్ లు, లెడ్ ప్రొజెక్టర్ హెడ్ల్యాంప్లు,డ్యూయల్-టోన్ ఎక్స్టీరియర్ ం ఏరో వెంట్స్ అంచులు ( ఎడ్జెస్ ) షార్క్ ఫిన్ యాంటెన్నా, రూఫ్ రైల్స్, రియర్ స్పోయిలర్భా భారతీయ రోడ్లకు అనుగుణంగా మారుతి సుజుకి నిరంతరం ఆవిష్కరణలు చేస్తూనే ఉంటున్నారు.ఈ ఎస్ యు వి ఆ నిబద్ధతకు నిదర్శనం. ప్రత్యేక లాంచ్ ఆఫర్లు మరియు టెస్ట్ డ్రైవ్ ల కోసం వినియోగదారులు అద్దంకి బైపాస్ రోడ్, చెర్లపల్లిలోని పవన్ మోటార్స్ను సందర్శించవలసిందిగా కోరారు.వినియోగదారులు ఇప్పుడు నల్గొండలోని చెర్లపల్లి, అద్దంకి బైపాస్ రోడ్లో ఉన్న పవన్ మోటార్స్ (మారుతి సుజుకి అరేనా) వద్ద విక్టోరిస్ ఎడ్జ్ ఎడిషన్ను బుక్ చేసుకోవచ్చని తెలిపారు . ఈ కార్యక్రమానికి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు జానకి గుమ్మల మోహన్ రెడ్డి, బొజ్జ శంకరయ్య, దొడ్డి రమేష్ , పేరిక స్వాతి వినాయక్ రాజ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి, సీనియర్ అధికారులు సి సి ఓ కందల రవి రెడ్డి, జి ఎమ్ నాగమణి వినియోగదారులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగరేణి మండలం లో ప్రారంభమైన విత్తన మేళా - రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు

రైతు వేదికల్లో అవగాహన సదస్సులు

సింగరేణి వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 23 : సింగరేణి(కారేపల్లి )మండలంలోని అన్ని రైతు వేదికల వద్ద మంగళవారం "రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విత్తన మేళా, అవగాహన సదస్సుల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఆధునిక సాగు పద్ధతులు,ఎరువుల వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.వ్యవసాయ శాఖ అధికారులు,విత్తనాలు,ఎరువులు,పురుగుమందుల డీలర్లు రైతులకు నానో యూరియా,నానో డీఏపీ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అలాగే వివిధ రకాల పప్పుధాన్యాలు,నూనెగింజ పంటలు,కూరగాయల విత్తనాలు,ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ వాటి సాగు విధానాలను తెలియజేశారు.ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న రకాల వరి విత్తనాలను రైతులకు చూపించి,బోనస్‌కు అర్హత కలిగిన వరి రకాలపై అవగాహన కల్పించారు.ఒకే రకమైన పంటల సాగుకు పరిమితం కాకుండా పప్పుధాన్యాలు,నూనెగింజల పంటలను సాగు చేయాలని సూచించారు.పంట మార్పిడి విధానం వల్ల భూసారం పెరగడం,తెగుళ్లు తగ్గడం,దిగుబడులు మెరుగుపడడం వంటి ప్రయోజనాలను వివరించారు.అదేవిధంగా పంట కోత అనంతరం వచ్చే పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని,దీనివల్ల భూసారం పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని రైతులకు సూచించారు.మండలంలోని రైతులకు రైతు వేదికల వద్దే నాణ్యమైన విత్తనాలు,పప్పుధాన్యాల విత్తనాలు,ఆధునిక ఎరువుల వినియోగంపై పూర్తి సమాచారం అందించడంతో పాటు వ్యవసాయ రంగంలో కొత్త సాంకేతికతలను పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్, ఆయా గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈఓలు )మున్నీ, నరేష్, మహేష్, చంద్రకళ, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విత్తన డీలార్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన విశ్వనాథపల్లి సర్పంచ్ రాజు ప్రైవేట్ స్కూల్ నుంచి సర్కార్ బడికి సర్పంచ్ కూతురు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 23 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రసంగాలకే పరిమితం కాకుండా ప్రైవేటు స్కూల్లో చదువుతున్న తన కూతురును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు కారేపల్లి మండలంలోని విశ్వనాథపల్లి సర్పంచ్ ఇస్లావత్ రాజు. సర్పంచ్ కూతురు ఇస్లావత్ రవళి ఓ ప్రైవేటు స్కూల్లో చదువుతోంది. విశ్వనాథపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఇటీవల నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి ప్రతీ ఇంటికి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి ఆకర్షితుడైన సర్పంచ్ ప్రభుత్వ పాఠశాల పై ప్రజలకు నమ్మకం కల్పించాలని తన కూతురును ప్రభుత్వ బడిలో చేర్చేందుకు నిర్ణయించుకున్నాడు.విశ్వనాథపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ లో మంగళవారం చేర్పించారు. స్కూల్లో చేరిన రవళికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను హెడ్మాస్టర్ పద్మ అందజేసి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ రాజును అభినందించారు.

## అయోధ్య నగర్ బస్తీ ప్రెసిడెంట్ గా బాబీ నాన్న ఆశయాలతో ముందడుగు, కాలనీ అభివృద్ధే లక్ష్యం



కుత్బుల్లాపూర్ జూన్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అయోధ్య నగర్ కాలనీ (బస్తీ ) లో కాలనీ అధ్యక్ష్య ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష ఎన్నికల్లో వివిధ గుర్తులతో అభ్యర్థులు పోటి చేయగా గంట గుర్తు అభ్యర్థి బాబీ గెలుపొందారు. అభివృద్దే లక్ష్యంగా, నిబద్ధతే బాధ్యతగా, సౌకర్యాల కల్పనే ధ్యేయంగా గతంలో దివంగత నేత నాన్న ఏసన్న కాలనీలో చేసిన సేవలు, మౌలిక వసతులు, నియోజకవర్గ ఎమ్మెల్యే కే.పి వివేకానంద సహకారంతో గెలుపొందానని బాబీ తెలిపారు. కాలనీలో రామాలయ నిర్మాణమే తన లక్ష్యమని, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై నిరంతరంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గెలిపించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు, నాన్న అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలలు, కలశాలలో అధిక ఫీజులు వసూళ్లు విద్య సంస్థల నోటీస్ బోర్డులో జాడ లేని ఫీజుల "పట్టిక"

జీ వో నెంబర్ 91 నీ బంధనాలు పాటించక పోయిన పట్టించుకోని అధికారులు

తల్లి దండ్రుల ఆశయాలే యాజమాన్యాల క్యాష్..పీవైఎల్ , పిడిఎస్ యు, పీవోడబ్ల్యూ డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 23 : అధిక ఫీజులు.... వసతులు కరువు...అంటూ (పీవైఎల్) ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ మాట్లాడుతూ... పెక్సిల్స్ రంగు ఆర్భాటాలతో కొత్త సంవత్సరం ప్రారంభమైన ప్రైవేట్ పాఠశాలలో సాధారణంగా ఎండలు, వర్షాలు,వరదలు వంటి ప్రకృతి విపత్తులో ప్రజలు భయపడుతూ ఉంటారు కానీ " జూన్ జూలై వచ్చిందంటే ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజులు ఎంత పెంచుతాయో మని తల్లిదండ్రులు వణికి పోతున్నారు . పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తల్లితండ్రులను క్యాష్ గా మార్చుకుంటున్నారు నిబంధనలు పాటించకుండా ఆకర్షణీయమైన ప్రకటనలు లతో తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఇష్టం రాజ్యాంగ ఫీజులు వసూళ్లు చేస్తున్నారు పాఠ్య పుస్తకాల కొనుగోళ్లలో అదనంగా మరియు కొంత బాదుతున్నారు. ఆర్థిక భారమైన వీధి లేని పరిస్థితిలో తల్లితండ్రులు ఫీజులు చెల్లిస్తున్నారు ఇంకా నిబంధనలు అమ్ములు చేయకపోయినా విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించ గా వారితో పని చేయించవలసిన మంత్రులు, ఎమ్మెల్యే లు కూడా నోరు మెదపడం లేరు పాఠశాలలో ఫీజుల పట్టిక లేక తల్లిదండ్రులు అప్పులు పాలు అవుతున్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాగా ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా అరకొర వసతులతో పాఠశాలను నడుపుతూ ఫీజులను మాత్రం అమాంతం పెంచేశారు యూనిఫామ్ పార్టీ పుస్తకాలు నోట్ పుస్తకాలు పాఠశాల లోనే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు ముందస్తుగా పుస్తకాల కోసం పదివేల రూపాయల వరకు యూనిఫామ్ కోసం మరో ఐదు వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు బయటి మార్కెట్లో రెండువేల రూపాయలు మించి ఉండదని పుస్తకాలను ఆయా పాఠశాలల ముద్రణ చేయించుకొని నాలుగు ఐదు రెట్ల ధర పెంచి అమ్ముతున్నారు. యూనిఫామ్ పుస్తకాలు ప్రైవేట్ పాఠశాలలో అమ్మకాలు జరుపుకూడదనే నిబంధనలు ఉన్న కూడా ఎవరు పట్టించడం లేదు ఐఐటి. జేఈఈ, నీట్ , ఏసి క్యాంపులు యోగ రాకెట్ క్రీడలు చేసి డాన్స్ మ్యాజిక్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అంటూ తల్లితండ్రులను నమ్మిస్తున్నారు. ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు 25% ఉచిత సీట్లు ఇవ్వాలని నిబంధనలు ఉన్న అమలు చేయడం లేదు ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల వసుళ్ళ చేయటం తల్లితండ్రులకు వినలేని భారంగా మారింది. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించడం లేదు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. తక్షణమే అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాల కళాశాలలో దోపిడిని అరికట్టాలని కోరుతున్నాం లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు డిమాండ్ చేసినాడు.

## విత్తన మేళా కార్యక్రమాన్ని పారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు మంత్రుల సలహాలు, సూచనలు

అదిలాబాద్ జిల్లా జూన్ 23 (లోకల్ గైడ్)రైతు ముంగిట్లోకి నాణ్యమైన విత్తనాలు" అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం ఆదిలాబాదు గ్రామీణ మండలం అంకోలి రైతు వేదికలలో నేటి నుండి జూన్ 30, 2026 వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్న "విత్తన మేళా" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులకు కలెక్టర్ విత్తనాలను అందజెసి, సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ విత్తన మేళా ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు, రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి సాగు సీజన్ ప్రారంభంలోనే విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతు వేదికలను వేదికగా చేసుకుని శాస్త్రవేత్తలు, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆధునిక సాగు పద్ధతులపై, నానో ఎరువుల వాడకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సన్న వడ్లు, పప్పుదినుసులు, నూనె గింజలు వివిధ రకాల కూరగాయల నాణ్యమైన విత్తనాలను రైతు వేదికల ద్వారా నేరుగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దళారులను ఆశ్రయించి నకిలీ విత్తనాలతో మోసపోకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని జిల్లాలోని రైతాంగమంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులు అందుకోవాలని సూచిస్తూ, ఇఫ్కో సంస్థ ప్రవేశపెట్టిన నానో ద్రవ ఎరువుల వినియోగంపై ఆయన ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మార్కెట్లో నానో యూరియా ప్లస్, నానో డి.ఎ.పి తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయని, ద్రవ ఎరువుల వాడకం వల్ల పంట నాణ్యత పెరగడమే కాకుండా పర్యావరణానికి ఎలాంటి హాని జరగదని, భూసారం కూడా దెబ్బతినదని వివరించారు. స్ప్రేయర్లు డ్రోన్ల సహాయంతో పొలాల్లో సులభంగా పిచికారీ చేసుకోవచ్చని, సాంకేతికతను జోడించి చేసే వ్యవసాయం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్, ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, వ్యవసాయ అధికారి శివ, మండల వ్యవసాయ అధికారి నాగేష్ రెడ్డి, సర్పంచ్ మాదవి కిషన్, శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టం అమలు కావాలి...

ప్రభుత్వ పాఠశాలలను తగ్గించాలనే ప్రకటనను సీఎం గారు వెనక్కి తీసుకోవాలి....

బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలో మంగళవారం రోజున సత్యశిల సాగర్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. వారు ఇచ్చిన అవకాశం మేరకు నాగర్ కర్నూల్ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 సీట్లు కేటాయింపు జరగాలని తల్లిదండ్రులలో తల్లి గాని లేదా తండ్రి గాని లేని పిల్లలకు ఉచిత విద్యను అందించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలో వారి మౌలిక వసతులకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో ఒక నిర్దిష్ట ఫీజులను ఏర్పాటు చేసుకోవాలి. అంతేకానీ ఇష్టానుసారంగా పుస్తకాలు, షూస్, టై, బెల్టు, డ్రెస్సులు, బస్సు ట్రాన్స్పోర్ట్ అని నానా రకాల ఫీజులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం 27 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వాటి నుండి 23 వేల పాఠశాలలు తీసివేసి 4000 పాఠశాలలకు కుదించి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల పేరుతో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నట్లు ఉంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత నేత డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి జీవో 18 మరియు 50 తీసుకువచ్చి ఎంబీఏ, ఎంసీఏ, మెడిసిన్, పీజీ, ఇంజనీరింగ్ కోర్సులలో విద్యార్థుల ఫీజులు కట్టి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండగలిగారని అన్నారు. దానికి విరుద్ధంగా ఇంజనీరింగ్ చదవాలంటే 10 నుండి 12 లక్షలు డొనేషన్ల పేరుతో కాలేజీ యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయని. సంవత్సరానికి మూడు లక్షలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు మరియు కార్పొరేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం ప్రకారం 25 సీట్లు అమలయ్యేంతవరకు, ఫీజుల నియంత్రణ ఏర్పాటు జరిగే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు. సామాజిక తెలంగాణ సాధన సమితి జిల్లా అధ్యక్షులు దాసర్ల వెంకటస్వామి, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, టిఆర్పి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు జయపాల్ రెడ్డి మున్నూరు కాపు, టి అర్ పి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, టిఆర్పి వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ బీసీ జేఏసీ నాయకులు అబ్బ కరుణాకర్, జహంగీర్, గుడ్ల నర్వ బాల్ లక్ష్మయ్య, సతీష్, తదితర బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్బంగా ఘన నివాళి



టౌన్ ప్రెసిడెంట్ చెవ్వ ప్రమోద్ కుమార్

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ బస్టాండ్ కూడలి లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఘన నివాళులర్పించడం జరిగింది..ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ . శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు 1901 లో బెంగాల్లోని కలకత్తాలో జన్మించడం జరిగింది.1951లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన సంఘ్ స్థాపించడం జరిగింది. 33 ఏళ్ల అతి చిన్న వయసులో కలకత్తా విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్గా నియమించబడ్డారు. బెంగాలీ, ఇంగ్లీష్ డిగ్రీ పూర్తి చేయడం జరిగింది. ఇంగ్లాండ్లో బారిస్టర్ అర్హత సాధించారు. 1943 నుండి 46 వరకు ఆంధ్ర మహాసభ ఆలిండియా అధ్యక్షులుగా పనిచేయడం జరిగింది. నెహ్రూ ప్రధానమంత్రి నాయకత్వంలో పరిశ్రమల శాఖామంత్రిగా పనిచేయడం జరిగింది. నెహ్రూ లియాకతూ ఒప్పందం వ్యతిరేకంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగింది. 370 ఆర్టికల్ బలంగా వ్యతిరేకించారు. ఇద్దరు ప్రధానులు, రెండు విధానాలు, రెండు జెండాలు దేశంలో చెల్లవని గట్టిగా నినాదించాడు. ధో నిషాన్, దో ప్రధాన్, దో విధాన్, నై చలింగే అని తెలియజేశాడు.19 51లో జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా ప్రయత్నంలో భాగంగా జమ్మూ కాశ్మీర్ సరిహద్దులోఅరెస్ట్ కాబట్టాడు. 1953 జూన్ 26 నాడు జైలులో అనుమానాస్పదంగా చనిపోవడం జరిగింది.ఆయన త్యాగానికి గుర్తుగా జమ్మూ కాశ్మీర్ 9.28 కిలోమీటర్ల చేనేనీ -నిశ్రా సొరంగ మార్గానికి శ్యాం ప్రసాద్ ముఖర్జీ పేరు ప్రకటించడం జరిగిందన్నారు ఎందరో మహానుభావుల త్యాగరీతి వలన ఈరోజు మనం ఇంత స్వేచ్ఛావాయులు పిలుస్తున్నాం. మనకు మరో శ్యాంప్రసాద్ ముఖర్జీ లాంటి గొప్ప వ్యక్తి మన నరేంద్రమోడీహయాంలో అద్భుతమైన రీతిలో ప్రపంచ ప్రఖ్యాతి నాయకుడిగా కొనియాడుతూ అభివృద్ధి పనుల తో ముందుకు సాగుతున్నారుఅని అన్నారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి పూలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ మాజీ అధ్యక్షులు ఎలిమె రాము వారిదిశీను, రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు సైదులు, చటమోని రాము, వేణు, , శ్రీనివాసులు, మల్లారెడ్డి ,లక్ష్మయ్య ,ప్రగతి గౌడ్, పస్తాం బాబు, తాడూరు మండల అధ్యక్షు డు సుదర్శన్, మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయవంతం

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాలల బంద్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో విజయవంతమైంది అన్ని పాఠశాలలో పనిచేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహించబడింది.అని అన్నారు ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం గ్రామీణ, ఆదివాసీ, గిరిజన, దళిత మరియు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును కచ్చితంగా అమలు చేయాలని కోరారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును పకడ్బందీగా అమలు చేయాలి. ఖాళీగా ఉన్న వీజూ, ఐజూ, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలి. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి, నాణ్యమైన భోజనం అందించాలి. జాతీయ విద్యా విధానం (2020) అమలు చేయాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను నిషేధించాలి.ప్రభుత్వం విద్యా రంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, విష్ణు, జీవన్,మల్లేష్ యాదవ్, రమేష్,సందీప్, చెందు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో త్వరగా పూర్తి చేయాలి...



అదిలాబాద్ జిల్లా జూన్ 23 (లోకల్ గైడ్)ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం దైహిగూడ గ్రామంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారులతో నిర్మాణ పురోగతి, ప్రభుత్వ ఆర్థిక సాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పేదలందరికీ సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు, లబ్ధిదారులకు స్పష్టం చేశారు. మంజూరైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు పనులను త్వరగా పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేయాలని ఆయన కోరారుఅనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు గ్రామీణ మండలం తహసీల్దార్ గోవింద్, సర్పంచ్ గంటుబాయి, ఏఈ లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, ఎమ్మెల్సీ శ్రీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు, కేకులు తినిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.అలాగే పలువురు అధికారులు, వ్యాపార మరియు వర్తక సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు సేవ చేయడమే తనకు లభించిన అతిపెద్ద వరమని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు.

## టౌన్ ఏసీపీ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మంవ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసిన టౌన్ ఏసీపీడ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ హైస్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రధమ, ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఖమ్మం టౌన్ ఏసీపీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..యువత మాదక దవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిల్లో అఘైత్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నునవత్ కిరణ్ కుమార్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాల మరల పునఃప్రారంభం

### ఐదేల్లా తర్వాత సర్పంచ్ చొరవతో గ్రామ పిల్లలకు దక్కిన అవకాశం



ఖమ్మం జిల్లా , కారేపల్లి : లోకల్ గైడ్ , జూన్ 23 : సింగరేణి మండలంలో గత కొన్నేండ్లుగా మూతబడిన ప్రభుత్వ పాఠశాల తిరిగి ప్రారంభం కావడానికి సిద్ధమైంది. పాఠశాలకు విద్యార్థులు రాకపోవడంతో 2022లో ఆ పాఠశాల మూతబడింది. రాష్ట్ర ప్రభుత్వం మూతబడిన పాఠశాలలను మళ్లీ తెరిపించాలని ఆదేశాలు జారీ చేయగా తమ గ్రామంలో తిరిగి పాఠశాల ప్రారంభం కాబోతుండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి) మండలం గంగారం తండాలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరతతో 2022 సంవత్సరంలో మూతబడింది. అప్పటి ఉపాధ్యాయులు పాఠశాలను మళ్లీ తిరిగి ప్రారంభించాలని ప్రయత్నించినప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపేందుకు ముందుకు రాకపోవడంతో ప్రారంభానికి నోచుకోలేదు. తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గంగారమ్ తండా సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా కిరణ్ తల్లిదండ్రులను చైతన్య పరిచి విద్యార్థులను రప్పించేందుకు ప్రయత్నం చేశాడు . దీంతో గంగారం తండా గ్రామంలో గురువారం నుండి పాఠశాలను తెరిపించేందుకు మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ ముహూర్తం ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయరాజు మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తుందని, అంతేకాకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ కిరణ్ హామీ ఇచ్చారు. పాఠశాల ప్రారంభానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.

## రైతు వేదికలో సన్న వరి విత్తనాలు పంపిణి రైతులకు ప్రభుత్వ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 23 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో వానకాలం సీజన్ సందర్భంగా విత్తన మేళా రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల కార్యక్రమాన్ని ప్రారంభించి సబ్సిడీపై రైతులకు విత్తనాలు పంపిణి చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని, సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, క్వింటాల్ సన్న వడ్లకు ?500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ?1,750 కోట్ల బోనస్ నిధులు కేటాయించగా, ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికే ?88 కోట్ల 40 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే సుల్తానాబాద్ మండలానికి ?16 కోట్ల 12 లక్షలు, కాట్నపల్లి గ్రామానికి ?62.91 లక్షలు, నర్సయ్యపల్లికి ?25.75 లక్షలు, బొంతకుంటపల్లి రైతులకు ?33.15 లక్షల బోనస్ అందిందని వివరించారు.

**విపక్షాలపై ధ్వజం:**

గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు రకాల మేలైన పంట రకాలను ఎంపిక చేసి రైతులకు మేలు చేస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వడ్లు, మక్కలు, కందులు వంటి ఏ పంటను సక్రమంగా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ లలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు అక్కడి మొక్కజొన్నలను ఇక్కడ దొంగతనంగా అమ్ముకుంటుంటే స్థానిక బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం మద్దతు ఇవ్వకపోయినా, రాష్ట్ర ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా ?2,400 మద్దతు ధరతో 15 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. శాస్త్రీయంగా ఎంపిక చేసిన 7 రకాలు అంతర్జాతీయ మార్కెట్ మరియు ఎగుమతి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ నిపుణుల సబ్ కమిటీ సూచించిన సాంబ మసూరి (దీూ), తెలంగాణ సోన, హెచ్ఎంటి (ఎమీ) సోన, జై శ్రీరామ్, కూనారం సన్నలు (1638), వరంగల్ 4444 (సిద్ది), ఖచీవీ 7715 అనే ఏడు రకాల సన్న వడ్లను మాత్రమే రైతులు సాగు చేయాలని, వీటికి ప్రభుత్వం పూర్తి బోనస్ అందిస్తుందని స్పష్టం చేశారు.



అలాగే రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ ఎరువులను వాడాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ వ్యవసాయ అధికారులు మాధవి, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వార్డు సభ్యులు రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్ ' ఖమ్మంప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి వెలుగుమట్ల లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం.. వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలునిర్ధిష్ట గడువులోగా పనులు జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టావెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ఖమ్మం, ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా పునాదుల నిర్మాణం, గోడల నిర్మాణం, పైకప్పు పనులు, తుదిదశ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వం ప్రత్యేక చొరవతో వేగంగా కొనసాగు ఉన్నాయని తెలిపారు. వెలుగుమట్ల కాలనీకి ప్రధాన రహదారి, వాటర్ సౌకర్యం, విద్యుత్ స్తంభాలు పూర్తిస్థాయిలో లైట్లు ఏర్పాటు చేశామన్నారు. ఆదేవిధంగా ఇండ్లకు విద్యుత్ కనెక్షన్ తో పాటు మీటర్లు అమరుస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు స్థిరమైన గృహ వసతి కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. ఇంటి నిర్మాణం వివిధ దశలను పూర్తిచేసిన వెంటనే ప్రభుత్వ ఆర్థిక సహాయం విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతోందన్నారు. పునాదుల నిర్మాణం పూర్తయిన తర్వాత, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశ పూర్తయిన తర్వాత, తుదిదశ పనులు పూర్తయిన తర్వాత మొత్తం రూ.5 లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పునాది దశ పనులు ప్రారంభించలేని కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. స్వయం సహాయక సంఘాల సహకారంతో లబ్ధిదారులు నిర్మాణ పనులు నిలిచిపోకుండా కొనసాగించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల విషయంలో రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్, మున్సిపల్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సహాయం, పరిపాలనా అనుమతులు సకాలంలో అందించడంతో పాటు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసచారి, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నార

## సుల్తానాబాద్ మండల కేంద్రంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్)



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 23 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, దేశ సమైక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, కందుల శ్రీనివాస్ మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ గార్లు మాట్లాడుతూ, దేశంలో "ఏక్ దేశ్ -- ఏక్ నిషాన్ -- ఏక్ విధాన్" సిద్ధాంతం కోసం పోరాడిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దుకు ఆయన చేసిన త్యాగం, పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం ఆయన చేసిన సేవలు ప్రతి భారతీయుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలు సాకారమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట నాగేశ్వర్, మెండే శంకరయ్య, మల్క భాగ్యలక్ష్మి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, భూషణవేణి మనోహర్, బండారి లత, పెరక రమేష్ పటేల్, ఎనగందుల ఎల్లయ్య, దాసరి చందు పటేల్, సాట్లు నరేష్, శాలిగంటి కొమురయ్య, చట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, ఇరుకొండ పర్శరాములు, దశరథమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి : --- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..

### ----- ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు వనపర్తి లో 2కే రన్ నిర్వహణ ..




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 23 : చనిపోయిన వ్యక్తుల పేర్లు, డబుల్ ఓట్లు వంటి వాటిని తొలగించడం ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా రూపొందించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం వనపర్తిలో 2కే రన్ నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన ఈ రన్ నూతన బస్టాండ్ వరకు వెళ్లి తిరిగి ప్రారంభ ప్రదేశం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. అనంతరం రన్ లో పాల్గొన్న వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం ఓటర్ల పేర్లు తొలగించేందుకు కాదని, ఓటరు జాబితాను మరింత ప్రామాణికంగా రూపొందించేందుకు చేపడుతున్న ప్రక్రియ అని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి ఓటరుకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని, ఓటర్లు వాటిని పూర్తిగా నింపి తిరిగి సమర్పించడం ద్వారా తమ పేరు ఓటరు జాబితాలో కొనసాగుతున్నట్లు నిర్ధారించుకోవాలని సూచించారు. నిజమైన ఓటర్ల జాబితా తయారు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, చనిపోయిన వ్యక్తుల పేర్లు, డబుల్ ఓట్లు వంటి వాటిని తొలగించడం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2కే రన్‌లో యువత, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి సూర్య ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిపిఓ హరికృష్ణ, డీఎస్పీ గిరి ప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం పిప్పల్‌దరి గ్రామానికి చెందిన బోనగిరి నారాయణ

లోకల్ గైడ్ ఇంటిని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్వయంగా సందర్శించి, వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. స్థానికంగా అందుతున్న ప్రభుత్వ పథకాలు, గ్రామంలోని మౌలిక వసతులపై వారితో ఆరా తీశారు. ఈ పర్యటనలో ఆదిలాబాదు గ్రామీణ మండలం తహసీల్దార్ గోవింద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూన్ 23 :అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐఆర్ ) కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఈ కార్యక్రమం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 25 నుంచి అక్టోబర్ 30 వరకు నిర్వహించనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ మాట్లా డుతూ నాణ్యమైన ఓటరు జాబితా రూపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మరణించిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డబుల్ ఓట్లు, అర్హత లేని నమోదులను తొలగించడం ద్వారా స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించడం ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమ న్నారు. వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 2,75,570 మంది ఓటర్లు, 316 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జూన్ 25 నుంచి ప్రతి ఓటరికి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమ రేషన్ ఫారాలను అందజేసే విధంగా బూత్ లెవల్ అధికారులు ( బీ ఎల్ ఓ) చర్యలు చేపడతారని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 82 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తి అయినట్లు వెల్లడించారు. ఓటర్లు తమ వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో జాగ్రత్తగా నమోదు చేసి, సంబంధిత గుర్తింపు కార్డులతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల తరఫున నియమించబడిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీ ఎల్ ఏ) కూడా ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ అనంతరం జులై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాలను పరిష్కరించి తుది ఓటరు జాబితా అక్టోబర్ 1న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు ఒక పోలింగ్ కేంద్ర పరిధిలో మాత్రమే నమోదు కావాలని, ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాలు లేదా పోలింగ్ కేంద్రాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం ఇచ్చిన చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని తెలిపారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహణ కోసం 316 మంది బీఎల్ఓలకు ఇప్పటికే శిక్షణ అందించామని, అవసరమైన గుర్తింపు కార్డులు, సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాల ప్రక్షాళనకు సంబంధించిన ఈ ప్రక్రియను ప్రజలందరూ విజయవంతం చేయాలని, ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచూసుకొని సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మహిళ అభివృద్ధికి పెద్దపీట... కలెక్టర్ రాజర్షి



అదిలాబాద్ జిల్లా జూన్ 23 (లోకల్ గైడ్)ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని మామిడిగూడ గ్రామంలో నూతనంగా విలేజ్ ఆర్గనైజేషన్ భవన నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే గ్రామాల పరిధిలో అన్ని వసతులతో కూడిన సంఘ భవనాల నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. మామిడిగూడ గ్రామంలో నిర్మించనున్న ఈ వివో బిల్డింగ్ పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ప్రతినిధులు నిర్మాణ పనులను పర్యవేక్షించాలని సూచించారు. గ్రామీణ మహిళలు సంఘాల ద్వారా పొందుతున్న ప్రభుత్వ పథకాలను, రుణా అవసరాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల బలోపేతానికి, వారి ఆర్థిక స్వాలంబనకు ఈ వివో భవనాలు ఎంతగానో దోహదపడతాయని, మహిళలు ఒకే చోట సమావేశమై తమ సంఘాల పురోగతిపై చర్చించుకోవడానికి, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్ పరిశీలించి, వైద్య సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోవింద్, అధికారులు, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలి -- బీఆర్ఎస్వీ నాయకుల డిమాండ్

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డీఈవో కార్యాలయంలో వినతిపత్రం**



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 23:జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) నాయకులు డిమాండ్ చేశారు.జిల్లా విద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో తాత్కాలిక డీఈవో రాజేశ్వరి గారికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజులు పెంచి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ఫీజుల వసూళ్లపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నియంత్రించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాలల సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి యాదగిరి, గరిపల్లి మహిపాల్ గౌడ్, గణగోని శ్రవణ్ గౌడ్, వాటు ప్రశాంత్, కర్రోళ్ల సతీష్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, పిట్ల రాకేష్, చెట్టుపల్లి భాను చందర్, గుండెల్లి నాగరాజు, పర్శరాములు, సందీప్, చందు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నీనో ప్రభావం దృష్ట్యా పంటల సాగులో మార్పులు చేసుకోవాలి : కలెక్టర్ హైమావతి

నీటి లభ్యత ఉన్న రైతులు సన్నవరి, వర్షాభావ ప్రాంతాల్లో పప్పు దినుసులు, కూరగాయలు సాగు చేయాలి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 23:జిల్లాలో ఎల్‌నీనో ప్రభావం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో సన్నవరి సాగు చేయాలని, వర్షాభావ పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, నూనెగింజలు, మిల్లెట్స్, కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ ఈ సూచనలు చేశారు.రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల ద్వారా సబ్సిడీపై నాణ్యమైన విత్తనాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.భారత వాతావరణ శాఖ ఎల్‌నీనో ప్రభావంపై హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. వరి సాగుకు సకాలంలో వర్షాలు లేకపోతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల నీటి వనరులు సమృద్ధిగా ఉన్న రైతులు ఏడు రకాల సన్నవరి విత్తనాలను సాగు చేయాలని సూచించారు.వర్షాభావ ప్రాంతాల్లో కంది, మినుము, పెసర, నూనెగింజలు, మిల్లెట్స్, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో నారుమడులు కూడా వేయలేని పరిస్థితి ఉండటంతో అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని వాతావరణానికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం రైతు చిన్ని శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా సాగు చేస్తున్న అరటి, బొప్పాయి, కోకో, మునగ తోటలను పరిశీలించారు. సేంద్రియ పద్ధతుల్లో ఎరువుల తయారీ, సూక్ష్మ నీటి సరఫరా విధానాలను తెలుసుకొని రైతును అభినందించారు. ఇలాంటి సహజ వ్యవసాయం జిల్లా రైతులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఏఓ స్వరూపరాణి, ఏఈఓ మీరా, సర్పంచులు అమ్ములు వెంకటయ్య, మౌనిక నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సృజన సంపత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు 'యాంటీ డ్రగ్ సోల్జర్స్'గా సమాజంలో అవగాహన

**మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 23 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా,జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఎగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ ) సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం గర్రెపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు,ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటం అభినందనీయమని అన్నారు.విద్యార్థుల్లో మంచి విలువలు, క్రమశిక్షణ ఉన్నప్పుడు వారు ఎప్పటికీ మత్తు పదార్థాల బారిన పడరని పేర్కొన్నారు. ఇందుకు కృషి చేస్తున్న పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.తమ గ్రామాలు,కాలనీలు, పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ 'యాంటీ డ్రగ్ సోల్జర్స్'గా ముందుండాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాలు మొదట్లో ఆకర్షణీయంగా కనిపించినప్పటికీ, తరువాత అవి వ్యసనంగా మారి వ్యక్తి ఆరోగ్యం, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక,మానసిక సమస్యలు తలెత్తడంతో పాటు కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు.అందువల్ల విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.పాఠశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని,అలాగే సమాజంలో ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కష్టపడి పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర శ్రమతోనే ఉన్నతాధికారులు, క్రీడాకారులు, కళాకారులు, నాయకులుగా ఎదగగలరని అన్నారు.లక్ష్యంపై దృష్టి సారించి కృషి చేస్తే ప్రతి విద్యార్థి జీవితంలో విజయాన్ని సాధించగలడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, పెద్దపల్లి నార్కోటిక్ టీం ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్,ఎస్సై చంద్రకుమార్, జూలపల్లి ఎస్సై మల్లేష్ ఎలిగేడు ఎస్ఐ మధుకర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి .

**వర్షాకాల వ్యాధుల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఆస్తి పన్ను వసూళ్లు, అభివృద్ధి పనులపై సమీక్ష .**




లోకల్ గైడ్.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 23:వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, అంటువ్యాధుల నివారణ, ఇందిరమ్మ ఇండ్ల అమలు, ఆస్తి పన్ను వసూళ్లు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో డెంగ్యూ, మలేరియా, కలరా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, దోమల వ్యాప్తికి కారణమయ్యే నిల్వ నీటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కాలనీలు, డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నా లేదా పారిశుద్ధ్య సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపిక, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన పేదలకు గృహాలు అందేలా చర్యలు చేపట్టాలని వార్డ్ ఆఫీసర్లకు సూచించారు. అలాగే గతంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్పొరేషన్ పరిధిలో సుమారు రూ.32 కోట్ల మేర ఉన్న ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ తెలిపారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సిబినిధులతో చేపడుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు, కొత్తగా మంజూరైన ఫిల్టర్ బెడ్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం కఠినంగా వ్యవహరించాలని, ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇకపై వారానికొకసారి జరిగే సాధారణ సమీక్షలతో పాటు శాఖల వారీగా ప్రత్యేక సమీక్షలు నిర్వహించి, పెండింగ్ పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కమిషనర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, హానికర వ్యర్థాలను విడివిడిగా మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కోసం ఖర్చు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. మనోహర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్లు దిలీప్, ప్రవీణ్, అసీం బాబా, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, మేనేజర్ కళ్యాణి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, సెక్షన్ క్లర్కులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరి లోగా వినియోగదారులందరికి బయో : మెట్రిక్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 23: కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ, అలాగే హైదరాబాద్ పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని ఎల్పీజీ (ఫ్లా+) వినియోగదారులందరికీ బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ (దీూూా) ప్రక్రియను ఈ నెల 30 లోగా వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ (పౌరసరఫరాలు) స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎల్పీజీ డీలర్ల అసోసియేషన్‌తో కలెక్టర్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ కింది ముఖ్యమైన ఆదేశాలను జారీ చేశారు:



### గ్యాస్ సరఫరా నిలిపివేయరాదు:

బయోమెట్రిక్ ఆధార్ ప్రక్రియ పూర్తి కాలేదనే కారణంతో ఏ ఒక్క వినియోగదారునికి కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేయకూడదు. ఈ ప్రక్రియను కొనసాగిస్తూనే, సమాంతరంగా గ్యాస్ సరఫరాను నిరంతరాయంగా అందించాలి.గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్దకే సిలిండర్లను సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ (పౌర సరఫరాలు) ఆదేశించారు. ఇన్వాయిస్ (బిల్లు) లో ఉన్న ధర కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయకూడదు. అదనపు వసూళ్లపై ఫిర్యాదులు వస్తే సదరు గ్యాస్ ఏజెన్సీ డీలర్లనే బాధ్యులను చేస్తూ ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సబ్సిడీ సిలిండర్లు పక్కదారి పట్టకుండా ఉండేందుకు, ప్రతి డెలివరీ సమయంలోనూ వన్-టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ) ఆధారిత డెలివరీ విధానాన్ని (డీ ఏ సి ) ఖచ్చితంగా అమలు చేయాలని డీలర్లను ఆదేశించారు. జిల్లాలోని గ్యాస్ వినియోగదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డీలర్లు తమ కార్యాలయాల్లో గడువు తేదీలు మరియు ఫిర్యాదుల నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సరఫరా అధికారి , జిల్లా సహాయ సరఫరా అధికారి, ఎల్పీజీ డీలర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తొగుట నూతన ఎస్ఐగా వి. నవీన్ బాధ్యతల స్వీకారం

**అసాంఘిక కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి -- ఎస్ఐ నవీన్**




లోకల్ గైడ్ తొగుట, జూన్ 23:తొగుట పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వి. నవీన్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన రవి కాంత్ రావ్ ఇటీవల బదిలీపై సీసీఆర్‌బీకి వెళ్లగా, ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన నవీన్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ, గతంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, మంచి భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

## గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి

**రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలి.. నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 23:సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పాఠశాల వంటగదిని సందర్శించిన కలెక్టర్, అక్కడ తయారవుతున్న అన్నం, బీట్‌రూట్ కూర, పప్పు, సాంబార్ వంటి ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రతి వంటకం రుచికరంగా, నాణ్యంగా ఉండేలా వండాలని వంట సిబ్బందికి సూచించారు.మొక్కుబడిగా వంటలు చేస్తే సహించబోమని హెచ్చరించిన కలెక్టర్, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. వంటగది, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అనంతరం స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు ఆధారంగా సరిపడా వంట సరుకులు, కూరగాయలు తీసుకొని ప్రమాణాలకు అనుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## 'మన పోలీస్ -- మన ఊరు'తో ప్రజలకు చేరువైన పోలీస్ శాఖ: సీపీ రష్మి పెరుమాళ్




**గుడికందులలో సీసీ కెమెరాల ప్రారంభం.. డ్రగ్స్, ట్రాఫిక్ భద్రతపై విద్యార్థులకు అవగాహన**



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 22:ప్రజలకు, పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సిద్దిపేట పోలీస్ శాఖ చేపట్టిన "మన పోలీస్ -- మన ఊరు" కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ సోమవారం మీరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడికందుల గ్రామాన్ని సందర్శించారు.గ్రామానికి చేరుకున్న సీపీకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. "సిద్దిపేట సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను, గ్రామ గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించారు.మీరుదొడ్డి పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల గోడలపై రూపొందించిన ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన చిత్రాలను పరిశీలించిన సీపీ, విద్యార్థులు రూపొందించిన ట్రాఫిక్, డ్రగ్స్, సైబర్ క్రైమ్ అంశాలపై ముగ్గుల ప్రదర్శనలను తిలకించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, చైల్డ్ అబ్యూస్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు.యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు గ్రామ యువత, పోలీస్ సిబ్బంది మధ్య నిర్వహించిన వాలీబాల్ మ్యాచ్‌ను సీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో రోడ్డు భద్రత, డ్రగ్స్ మహమ్మారిపై లఘు చిత్రాలను ప్రదర్శించగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సీపీ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనించాలని కోరారు.సిద్దిపేటలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కేంద్రంలో ఉచిత కౌన్సెలింగ్ అందిస్తున్నామని, వ్యసనాలకు బానిసలైన వారిని సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గుడికందుల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమని, ఇతర గ్రామాలు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అనంతరం గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న సీపీ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర" వెబ్‌సైట్ ద్వారా యువతకు ఉపాధి, శిక్షణ అవకాశాలు అందిస్తున్నట్లు వివరించారు.ముగ్గుల పోటీల విజేతలకు, వాలీబాల్ క్రీడాకారులకు సీపీ చేతుల మీదుగా హెల్మెట్లను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీ రవీందర్, సీఐ రాజేష్, ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతా,శిశు మరణాలు అరికట్టాలి ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించాలి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే .కృష్ణ**




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది మాతా శిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ తెలిపారు. మంగళవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని మినీ సమావేశం మందిరంలో వైద్య అధికారులకు మరియు పర్యవేక్షణ సిబ్బందికి డి ఎం హెచ్ ఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ కె. కృష్ణ మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరు మాత శిశు సంరక్షణకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలని, గర్భవతులను 12 వారాల లోపే నమోదు చేయాలని, ముఖ్యంగా రక్తహీనతను అరికట్టాలని, ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యే విధంగా ప్రసవ ప్రణాళిక తయారు చేయాలని , సాధారణ ప్రసవానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. గర్భవతుల పరీక్షలకు 102 వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి గర్భవతి స్త్రీ వైద్య నిపుణులచే తప్పనిసరిగా పరీక్ష చేయించాలని తెలియజేశారు. మాత శిశు సంరక్షణ కార్డులో గర్భవతుల పరీక్షల మరియు ఇతర వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని తెలియజేశారు. జూన్ 28వ తేది నిర్వహించి ఉధృత పల్స్ పోలియో కార్యక్రమానికి అవసరమైన వ్యాక్సిన్ క్యారియర్స్, ఐస్ పాక్స్ సిద్ధం చేసుకోవాలని, ప్రతి వ్యాక్సినేటర్ కు శిక్షణలో కార్యక్రమ నిర్వహణకు అవసరమైన సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక ప్రజాప్రతినిధుల, ఇతర శాఖల సహాయం తీసుకోవాలని తెలియజేశారు. 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యచరణ ప్రణాళిక ఉండాలని తెలియజేశారు. వైద్య అధికారులు ఇతర క్షేత్ర సహాయ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ రఫిక్ ,డాక్టర్ సురేష్ బాబు ,డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి ,డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ తారా సింగ్, డిపిఓ రేనయ్య, డి డి ఎం సందీప్, ఏ పి ఓ లు బాలస్వామి,కొత్త నిరంజన్, విజయ్ కుమార్, విజయ్, ఆరిఫ్ , శివకుమార్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పర్యవేక్షణ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# ఏబీవీపీ తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 23: (లోకల్ గైడ్): ప్రైవేటు ,కార్పోరేట్ పాఠశాలలో అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీలు, ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలని విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి 25% పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, పాఠశాలలు ప్రారంభమైన యూనిఫారంలు ఇప్పటికీ అందించలేదని, రాష్ట్రవ్యాప్తంగా 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే కుట్ర జరుగుతుందని పలు అంశాలను ఆరోపిస్తూ ఏబీవీపీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చిన సంగతి విధితమే.పిలుపు మేరకు చౌటుప్పల మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేశారని చౌటుప్పల్ ఏబీవిపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు బాతరాజు కార్తీక్ మాట్లాడుతూ ఏబీవీపీ ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దూసరి శివ సాయి ,పల్చం రిత్విక్, అభి, కొత్త సాయి, నందగిరి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్

0-5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి -- వైద్య అధికారులకు శిక్షణ




లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 23:జూన్ 28 ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ ధనరాజ్ సూచించారు. మంగళవారం ఐడీఓసీ సిద్దిపేటలోని ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో వైద్య అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈరోజు పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఆయన తెలిపారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో ప్రతి చిన్నారిని చుక్కల కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.జూన్ 29, 30 తేదీలలో బూత్‌లకు రాని పిల్లలకు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఇటుక బట్టీలు, వలస కార్మికుల కాలనీలు, రహదారి పనుల ప్రాంతాల్లోని పిల్లలకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.రూట్ సూపర్వైజర్లు, మొబైల్ బృందాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించి జిల్లాలోని అర్హులైన ప్రతి చిన్నారికి 100 శాతం పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో వ్యాక్సినేటర్లు, సూపర్వైజర్లు మరియు ఇతర శాఖల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.జిల్లాను పోలియో రహిత జిల్లాగా కొనసాగించేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామపంచాయతీలు, ఐసీడీఎస్, విద్యాశాఖ అధికారులు, గ్రామ పెద్దలు సహకరించాలని డీఎంహెచ్‌వో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ మీనాకుమారి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ సుధీర్ రాజ్, డెమో నవీన్ రాజ్‌కుమార్, ఎస్ఓ శ్రావణి, ఏఎస్ఓ రమాదేవి, హెచ్ఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకురికి సోమన ప్రాంగణం'లో ఘనంగా 'తెలంగాణ ప్రజా కళా' కవి సమ్మేళనం: నిజామాబాద్ కవి 'సుమేర్'కు రాష్ట్ర స్థాయి సత్కారం



కుత్బుల్లాపూర్ జూన్ 23 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో 'తెలంగాణ ప్రజా కళా' వేదికపై రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం, సత్కార కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మట్టి చేతనను, ప్రజా అస్తిత్వాన్ని చాటిచెప్పేలా సాగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం దేవాన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ యువ కవి, సమద్ గారి కుమారుడు 'సుమేర్'ను రాష్ట్ర స్థాయిలో ఘనంగా సత్కరించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు (డైరెక్టర్) డా. ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్, , అడిషనల్ డైరెక్టర్ నరసింహులు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. విజయ్ కుమార్ పెద్దపల్లి ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవి సుమేర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు.మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు నిర్బంధించబడిన నిజామాబాద్ జైలు మట్టి నుంచే ఉద్భవించిన కవి సుమేర్, దాశరథి అమర వాక్యం 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అనే స్ఫూర్తిదాయక నినాదంతో తన కవితా గానాన్ని ప్రారంభించారు. ఆ గంభీర శబ్దం సదస్సులో సరికొత్త ఉత్తేజాన్ని, ఉద్వేగాన్ని నింపింది. ఆయన చదివిన "ధూళి చైతన్యం" అనే కవితా వస్తువు ( థీమ్) మట్టి మనుషుల శ్రమను, చైతన్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించి, సభలో ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది.ఈ కార్యక్రమంలో శాఖ సలహాదారులు, సీనియర్ జర్నలిస్ట్ ముచర్ల దినకర్ అన్న, పల్లె నరసింహులు అన్న, ప్రముఖ కవి యాకూబ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కవిత్వాన్ని విశ్లేషించారు. ప్రముఖ కవయిత్రులు హేమలత రెడ్డి గారు, లక్కరాజు నిర్మల గారు, అలాగే తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు విద్యానంద చార్య , శ్రీనివాస్ రాజు రేలారే ప్రసాద్ , మాపల్లె శంకర్ , జ్యోష్ణ , వీణ తో పాటు పలువురు కవులు, కళాకారులు, మేధావులు ఈ అస్తిత్వ వేడుకలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



మిడ్జిల్ జూన్ 23 (లోకల్ గైడ్ ):మిడ్జిల్ గ్రామానికి చెందిన బరిగెల సుందరమ్మ కు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ వారి సొంత ఇంటి కలను సాకారం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో బరిగెల సుందరమ్మ ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు గౌస్, మున్ననూరు సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బంగారం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోదా కృష్ణ యాదవ్, పసుల శివ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి నివేదిక కార్యక్రమ విజయాలను కేస్ స్టడీలుగా నమోదు చేయాలి...

జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి

ప్రతి శాఖ విజయాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వివరాలతో సమగ్ర నివేదికలు రూపొందించాలి

రోడ్డు ప్రమాదాల తగ్గుదలపై గత ఏడాదితో పోల్చి విశ్లేషణ చేయాలి

గురుకులాల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

ప్రతి శాఖ విజయగాథలు, ఉత్తమ ఫొటోలతో ఐదు రోజుల్లో ప్రత్యేక బుక్‌లెట్ సిద్ధం చేయాలి

99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ప్రత్యేక అధికారి






ఖమ్మం, జూన్- 23:లోకల్ గైడ్ :99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో సాధించిన విజయాలను కేస్ స్టడీల రూపంలో నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి, గనుల శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం విజయగాథలను గుర్తించి నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి శాఖ తమ విజయాలు, సాధించిన ఫలితాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలను సంక్షిప్తంగా పొందుపరుస్తూ నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి శాఖ నివేదికలో స్పష్టమైన వివరాలు ఉండాలని, ఇతర జిల్లాల్లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులను ప్రత్యేకంగా పేర్కోవాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కార వివరాలను కూడా నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలతో ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్‌ల సవరణ చర్యల వల్లమరణాల సంఖ్యలో వచ్చిన తగ్గుదలను గత ఏడాది గణాంకాలతో పోల్చి చూపించాలని, ప్రమాదాల తగ్గుదల స్పష్టంగా ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకూడదని, నిరుపేదలు, అనాథలు,ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ప్రాధాన్యతనిస్తూ ఖాళీ సీట్లను భర్తీ చేయాలని సూచించారు. మంచి విద్య పిల్లలకు జీవితాంతం ఉపయోగపడే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టీజీఎంఐడీసీ, మన ఇసుక వాహనం ద్వారా ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, ఖమ్మంజిల్లాలో ఇసుక సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రతి నియోజక వర్గంలో నాణ్యమైన ఇసుక బజార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కేటాయింపులు కూడా టీజీఎంఐడీసీ ద్వారా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి అన్ని శాఖలు తమ అవసరమైన ఇసుక ప్రతిపాదనలు పంపాలని సూచించారు.99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై రూపొందించే బుక్‌లెట్‌లో ప్రతి శాఖ విజయ గాథలు, ఉత్తమ కేస్ స్టడీలు, థీమ్ వారీగా ఎంపిక చేసిన ఉత్తమ ఫొటోలను పొందుపరచాలని సూచించారు. బుక్‌లెట్ పరిమాణం కంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో బుక్‌లెట్ పూర్తి చేయాలని ఆదేశించారు.99 రోజుల కార్యక్రమంలో ప్రారంభమైన పనులకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను కూడా బుక్‌లెట్‌లో చేర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యాచరణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు ఇప్పటివరకు అద్భుతంగా పనిచేశారని అభినందించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించిన పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమంలో 11,326 ఫైళ్లను పరిష్కరించామని తెలిపారు. జిల్లాలోని 571 గ్రామాలు, 177 పట్టణ వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.మాతృ మరణాల రేటును సున్నాకు తీసుకురావాలనే లక్ష్యంతో తల్లి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. "ప్రతి ప్రసవం సురక్షితం" కార్యక్రమం ద్వారా హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ తో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలు, రోడ్డు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. బాలల భద్రత వారోత్సవాలు నిర్వహించి అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 53 మంది అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా 610 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.వ్యవసాయ వారోత్సవాలు నిర్వహించి రైతు భరోసా, నానో యూరియా వినియోగం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, పంట అవశేషాల దహనం నివారణ, వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ పామ్ సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నేల ఆరోగ్య నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే విద్యా వారోత్సవాలు, యువజన, క్రీడా వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే రైతులకు అధిక దిగుబడులు సాధ్యం.

జిల్లేడు చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడ మండల రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమం.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరి గూడెం.వ్యవసాయ రంగంలో రైతులు ఆధునిక పద్ధతులను ఉపయోగించడంతో పాటు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకున్నప్పుడేరైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతం కావచ్చని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ అన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడ మండల రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల ప్రాధాన్యం, శాస్త్రీయ సాగు విధానాలు, పంటల నిర్వహణపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన విత్తనాలు అందుబాటులోకి తీసుకొస్తోందని తెలిపారు. రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని సూచించారు.వరి సాగులో అధిక దిగుబడులు ఇచ్చే బీపీటీ--5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎం--1638, కేఎన్ఎం--7715, డబ్ల్యూజీఎల్--44, జై శ్రీరామ్ వంటి వంగడాల గురించి రైతులకు వివరించారు. అలాగే నీటి వినియోగాన్ని తగ్గించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా అవగాహన కల్పించారు.నానో యూరియా వినియోగం వల్ల ఎరువుల ఖర్చు తగ్గడంతో పాటు పంటల ఎదుగుదల మెరుగుపడి అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేసి, వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీఓ హన్మంత్ రెడ్డి, ఎస్ఐ విజయ్, చౌదరిగూడెం సర్పంచ్ శ్వేతా చంద్రబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహా రెడ్డి, మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ అజాహార్ అలీ, మాజీ సర్పంచ్‌లు సలీం, యాదయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల దుకాణాల యజమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.'

## ఖమ్మం కలెక్టర్ తో ఫోన్లో మాజీ మంత్రి హరీష్ రావు



లోకల్ గైడ్' ఖమ్మం మొన్న వెలుగుమట్ల. ఇప్పుడు రఘునాథపాలెం.సర్వే నెంబర్ 218 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలు, స్థలాలు ఇచ్చింది. కరెంటు పోల్స్, నల్లా కలెక్షన్లు, ప్లాట్లకు నెంబర్లు కూడా కేటాయించింది . ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూములు లాక్కుంటోంది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావ్

## ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కలిసిన సర్వే నెంబర్ 218 బాధితులు





లోకల్ గైడ్ ' ఖమ్మంయంగ్ ఇండియా స్కూల్ పేరుతో కొన్ని ప్లాట్లు , అమరావతి హైవే పేరుతో మరికొన్ని ప్లాట్లు అధికారులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపిన బాధితులు. ఏ అవసరం లేకపోయినా , ఎవరికి అడ్డం రాకపోయినా మిగిలిన 350 ప్లాట్లను అన్యాయంగా ప్రభుత్వం లాక్కుంటుందని బాధితుల ఆవేదన.ప్లాట్ లో నిర్మించుకున్న షెడ్లు బేస్మెంట్ లను అధికారులు గుట్టు చప్పుడు కాకుండా కూలగొట్టారని కన్నీటి పర్యంతం అయిన బాధితులు. ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని మంత్రి తుమ్మలను జిల్లా కలెక్టర్ ను కలిసి వేడుకున్నట్లు అజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చిన బాధితులు.తమకు స్థలాలు ఇప్పించాలని మాజీమంత్రి పువ్వాడకు బాధితుల వినతి. అండగా ఉంటామని , బాధితుల పక్షాన పోరాడుతామని హామీ ఇచ్చిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..

## విత్తన మేళాతో రైతులకు కొత్త ఆశలు.. ఆమనగల్ రైతు వేదికలో సందడి

ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ చేతుల మీదుగా ప్రారంభం



(లోకల్ గైడ్): ఆమనగల్లు, జూన్ 23 రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, అధిక దిగుబడులు సాధించేందుకు అవగాహన కల్పించడం లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు, రైతు వేదికలో మంగళవారం ఘనంగా విత్తన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్మన్ గీతా ఆచారి ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతుల కోసం వివిధ రకాల వరి విత్తనాలు ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం-1638, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715, బీపీటీ-5204తో పాటు మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు రైతు వేదికల ద్వారా పంపిణీ చేపడుతోందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ తమ భూములకు అనుకూలమైన అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలను ఎంపిక చేసుకొని ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత, చింతలపల్లి సర్పంచ్ యాదయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డీలర్లు వెంకయ్య, సందీప్, చంద్రమౌళి, ఆమనగల్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు నికిత, ప్రభావతి, మీనాక్షి, భూదేవి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై విత్తనాల వివరాలను తెలుసుకొని ఆసక్తి కనబరిచారు.

## సర్ పై అపోహలు

## అనుమానాలు కల్పించొద్దు విపక్షాలకు బిజెపి హితవు



నారాయణపేట జూన్ 23లోకల్ గైడ్ ::దేశ స్వాతంత్రం తరువాత దాదాపు పది పదిహేను సార్లు ఓటర్ లిస్ట్ ల గురించి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జరిగిందని కేవలం భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరగడంలేదని భారత ఎన్నికల కమిషన్ సూచనల మేరకు దేశమంతా జరుగుతున్నదని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు,జిల్లా నాయకులు మిర్చి వెంకటయ్య ,కిరణ్ అన్నారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 70 శాతం ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్ జరిగిందని ఇప్పుడు మిగతా 30 లో తెలంగాణలో జూన్ 25వ తేదీ నుండి ఇంటికి ఓటర్ లిస్ట్ ప్రాక్షాల కోసం ప్రభుత్వం తరపున బిఎల్ఓ లు వస్తున్నారని తెలిపారు.వారు ఇచ్చే ఎన్నుమరేటర్ ఫారాలను పూర్తిగా నింపి మళ్లీ రెండు మూడు రోజుల తర్వాత వారు వస్తే వారి చేతికి ఇచ్చి తమ ఓట్లను నిలుపుకో వాలని ఓటర్లకు సూచించారు.ఈ విషయంలో కొన్ని రాజకీయ పార్టీలు భారతీయ జనతా పార్టీ పై బురద జల్లుతూ ఓటర్లలో లేనిపోని అపోహలను కల్పిస్తూ అనుమానాలు సృష్టిస్తూ కోటి ఓట్లను తీసే స్తున్నారని విమర్శించారు.ప్రజలు వదంతులను నమ్మవద్దని మీ ఇంటి వద్దకు వచ్చే బిఎల్ఓ లకు మీ ఓటర్ వివరము లను సవివరంగా రాయించి మన ఓట్లను రక్షించుకో వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎస్ ఐ ఆర్ అనేది కేవలము డబుల్ ఓట్లను తీసేయడం దొంగ ఓట్లను తీసేయడం మన వివరాలను సరి చేసుకోవడం కేవలం ఈ భారతీయులైన పౌరులకు మాత్రమే ఓటు హక్కు కల్పించడం అనే ఉద్దేశంతోనే జరుగుతున్నదని వివరిం చారు.

## ముఖర్జీ ఆదాయాలను కొనసాగిద్దాం రతంగ్ పాండురెడ్డి



నారాయణపేట జూన్ లోకల్ గైడ్ :23:,జనసంఘ్ నేత డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆదాయాలను కొనసాగిద్దామని బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి పిలువునిచ్చారు.మంగవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ ను పురస్కరించుకొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురా మయ్య గౌడ్ , పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ సీనియర్ నాయకులు రఘువీర్ యాదవ్ ,మిర్చి వెంకటయ్య, సైదప్ప ,ఆశప్ప నక్క సత్యనారాయణ , పాండు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువుల సంత ఏర్పాటుకు స్థల పరిశీలన



నారాయణపేట జూన్ 23లోకల్ గైడ్ :: నారాయణ పేట్ జిల్లా లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి ఆధ్వర్యంలో జూలై 1న పున ప్రారంభం చేయడానికి మంగళవారం స్థలం ను పారశీలించి, అట్టి స్థలాన్ని జే సి బి ట్రాక్టర్ ద్వారా శుభ్రపరిచి మళ్ళీ పశువుల సంత ప్రతి బుధవారం జరిగే సంత తో పాటు పశువులు పశువులు మేకలు, గొర్రెలు, కోడీలు, లాంటి వి కూడ ఈ సంత లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చుట్టూ పక్కల ఉన్న గ్రామస్తులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ కోనేంగేరి హన్మంతు మార్కెట్ డైరెక్టర్ లు బోయ శరణప్ప,మార్కెట్ కమిటీ సెక్రటరీ భారతి మేడం, సీనియర్ సూపర్ వైజర్ లక్ష్మన్న , సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ బీజేవైఎం నారాయకులు మనీశంక ర్,కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ అసెంబ్లీ సెక్రటరీ కార్తీక్ రెడ్డి,నాయకులు వెంకోబ, హన్మంత్ రెడ్డి, ఆకుల వెంకటకప్ప,శ్రీను శాసనపల్లి, గాంధీ, శరణ్,శ్రీను, మొనప్ప, వెంకటప్ప, తమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన మేళా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మేళాను ప్రారంభించిన కలెక్టర్.



నారాయణపేట జూన్ 23 లోకల్ గైడ్ :జిల్లాలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. రైతులు మేళాలో లభించే నాణ్యమైన విత్తనాలను తీసుకోవాలన్నారు. మంగళ వారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయ ణపేట మండలంలోని జాజా పూర్ గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను ఆ గ్రామ సర్పంచి సంగీత తో కలిసి కలెక్టర్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభు త్వం ఈ సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని అన్ని రైతు వేదికలలో ఇలాం టి విత్తన మేళాలను ఏర్పా టు చేసిందని చెప్పారు. జిల్లాలో రైతులు ఎక్కువగా వరిని పండిస్తారన్నారు. ఈ సీజన్ లో జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేశామని ఆమె చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యాన్ని ప్రభుత్వం రికార్డు స్థాయిలో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సీతా ఫలాలు, మామిడి తోటలనుసాగు చేసే రైతులు కూడా ఉన్నార ని, ఉద్యాన పంటలు కూడా సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అంతర్ పంటలను కూడా ప్రోత్సహిస్తోందనీ, రైతులు ఆ దిశగా ఆసక్తి కనబరచాలని కోరారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయం చేసుకుని ఆయిల్ ఫామ్ సాగు చేసేలా జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం యూరియా ఆన్ లైన్ యాప్ ను కలెక్టర్ లాంఛ నంగా ప్రారంభించారు. అంత కు ముందు జిల్లా వ్యవసా య శాఖ అధికారి సక్రియా నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 76 రైతు వేదికలుండగా 60 రైతు వేదికలలో విత్తన మేళాలను ఏర్పాటు చేయడం జరుగు తుందని, తొలిరోజు జిల్లా లోని అన్ని మండల కేంద్రా లలోని రైతు వేదికలలో విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనీ, బుధవారం రోజు జిల్లాలోని మిగతా రైతు వేదికలలోనూ విత్తన మేళాలను ప్రారంభిం చడం జరుగుతుందన్నారు. ఈ నెల 23 నుంచి 30 వరకు రైతు వేదికలలో విత్తన మేళా లు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఆయా విత్తన మేళాలలో 7 రకాల సన్న రకం వరి విత్తనాలతో పాటు కంది, పెసర, నూనె గింజలు, కూరగాయల విత్త నాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విత్తన మేళాలలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా ఉద్యా న శాఖ అధికారి సాయిబా బా, ఏ.వో. బాలదినకర్, ఏ.ఈ.వోలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పానీయాల నియంత్ర ణపై కళా ప్రదర్శన



నారాయణపేట జూన్ 23 లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకా రులు మంగళవారం ఉద యం నారాయణపేట జూని యర్ కళాశాలలో మత్తు పానీయాలు,మత్తు పదార్థాల నిర్మూలనపై ఆంటీ డ్రగ్స్ అవగాహన కోసం కళా ప్రద ర్శనలు నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా కళాకారులు పల్లె జానపదాల ద్వారా కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ పై అవ గాహన కలిగించడం జరిగిం ది. గ్రామాల్లోని తల్లిదండ్రులు మత్తు పానీయాలకు లోనై కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయని అదే విధంగా నేటి యువత సెల్ ఫోన్ లో పడి చెడు వ్యసనా లకు లోనవుతున్నారని తద్వారా భవిష్యత్ అంధ కారమవుతుందని పాన్, జర్దా, గుట్కా, తంబాకు, నల్ల మందు బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని కళారూ పాల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రషీద్ , కళాశాల లెక్చరర్స్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్ ,నరసింహ ,బాలయ్య సుగుణ పాల్గొన్నారు.

## కేటీఆర్ సూచలను పాటిద్దాం పార్టీ బలోపేతంకు కృషి చేద్దాం

ఎస్ఐఆర్ పై క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలినికార్సైన గులాబీ సైనికులకు పార్టీ అండగా ఉంటుంది

కార్యకర్తలే కారు డ్రైవర్లని తెలిపిన కేటీఆర్వర్కింగ్ ప్రెసిడెంట్ ను ప్రత్యేకంగా సన్మానించిన చిర్రా

కేటీఆర్ కు ఫోటో ఫ్రేమ్ అందజేసిన రవీందర్ యాదవ్సమావేశంకు వచ్చిన కేటీఆర్ ఘన స్వాగతం

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగరవేద్దాంఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచలను ప్రతి ఒక్కరం పాటిద్దామని, క్షేత్రస్థాయిలోకి ఎస్ఐఆర్ పై అవగాహనను తీసుకువెళ్దామని ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి ంచారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు ఎస్ఐఆర్ పై పని చేయాలని, వర్కింగ్ ప్రెసిడెంట్ సూచించినట్లుగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం మియాపూర్ లో జరిగిన ఎస్ఐఆర్ మరియు కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కు చిర్రా రవీందర్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా శాలువాతో సన్మానించిన ఆయన.. ఫోటో ప్రేమ్ ను అందజేశారు. కేటీఆర్ రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసిన చిర్రా రవీందర్ యాదవ్, అనంతరం మాట్లాడుతూ.. కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ భారాస మాత్రమేనని చెప్పారు. సమావేశంలో సైతం కార్యకర్తలే పార్టీకి బలమని కేటీఆర్ చెప్పారని, కారు డ్రైవర్లు కార్యకర్తలు, ఉద్యమకారులేనని స్పష్టం చేశారని గుర్తు చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే వరకు నిరంతరంగా కృషి చేయాలని కోరారు. కేటీఆర్ మార్గదర్శకంలో హైదరాబాద్ వ్యాప్తంగా గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## రైతులు నాణ్యమైన,ధృవీకరించిన విత్తనాలను వాడాలి.

కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. పురుషోత్తం రెడ్డి.

కొందుర్గు రైతు వేదికలో విత్తన మేళా విజయవంతం.



లోకల్ గైడ్, కొందుర్గు.+రైతులు నాణ్యమైన, ధృవీకరిచిన విత్తనాలను వాడుట ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోగురి.పురుషోత్తం రెడ్డి అన్నారు.రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా (సీడ్ మేళా) ప్రచార కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలు అందించడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విత్తన మేళాలో నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగం, అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల ఎంపిక, పంటల వైవిధ్యీకరణ, నీటి లభ్యతకు అనుగుణమైన పంటల సాగు, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎం--1638, కేఎన్ఎం--7715, డబ్ల్యూజీఎల్--44, జై శ్రీరామ్ తదితర అధిక దిగుబడి వరి రకాలను రైతులకు పరిచయం చేశారు. అలాగే అధిక నీటి అవసరం ఉన్న పంటలకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుములు, శనగలు, నువ్వులు, కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు. నానో యూరియా వినియోగం వల్ల నత్రజని ఎరువుల సామర్థ్యం పెరగడంతో పాటు సాధారణ యూరియా వినియోగం తగ్గి దిగుబడి మెరుగుపడుతుందని వివరించారు. రైతులు ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని, విత్తన ప్యాకెట్లపై లాట్ నంబర్, మొలక శాతం, గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు లక్ష్మీకాంత్, రమణ, వాసవి, వెంకటేష్, ఎరువుల దుకాణాల యజమానులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గానికి సన్మానం

పేద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు 26 - 28 కాలానికి కాను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఖమ్మం నగర మరియు జిల్లా నుండి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు ఉపాధ్యక్షులు , కార్యదర్శులు , మహిళా విభాగం ఉపాధ్యక్షులుగా మరియు వివిధ కమిటీలకు అవకాశం కల్పించిన సందర్భంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం తరపున అమరవాది లక్ష్మీనారాయణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడ వెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ కమిటీలకు నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేస్తూ వారిని సన్మానించడం జరిగినది . ఈ సందర్భంగా పేద ఆర్యవైశు ్యలకు నాలుగు కుటుంబాలకు నిత్యవసర సరుకులు బియ్యం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంకు పులిపాటి ప్రసాద్ , వనమా విశ్వేశ్వరరావు , కడివేండి శ్రీనివాస్ , గెల్లా కృష్ణవేణి , రాయల ఈశ్వరి , పెండ్యాల విజయభాస్కర్ , మాజీ జిల్లా అధ్యక్షులు వనమా సూరి , ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు సీతారామచంద్రరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి , నగర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ మాశెట్టి వరప్రసాద్ , ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ , కోశాధికారి రాయపూడి జయరామ్ , ప్రథమ ఉపాధ్యక్షులు ఊటూరి లక్ష్మీనరసింహారావు , అదనపు కార్యదర్శి యడమకంటి రామారావు , ప్రోగ్రాం చైర్మన్ బూర్లే పుల్లారావు , కార్యవర్గ సభ్యులు కురువెళ్ళ గోపాలకృష్ణమూర్తి , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం టౌన్ నుండి కూడా పదవులు పొందిన వారందరూ పాల్గొన్నారు .

## అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు

ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి

కలెక్టర్ తో కలిసి నవీపేటలో స్థల పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 23 : విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నవీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం అనువైన పరిస్థితులను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పబ్లిక్ స్కూల్ కోసం అందుబాటులో ఉన్న స్థలం, ఇతర వసతులను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలతో 4 ఎకరాల విస్తీర్ణంలో ఒకే చోట ఒకటవ తరగతి నుండి 12 తరగతి వరకు నాణ్యమైన విద్యా బోధన జరిగేలా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో రూ. 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాగా, అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మమేకం అయ్యారు. పలు ప్రశ్నలు వేస్తూ, విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు చాక్లెట్లు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. వీరి వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

## జులై 7 న మాదిగల పుణ్యక్షేత్ర మహోత్సవానికి తరలిరండి

హలో మాదిగ! చలో ఈదుమూడి..



తిరువూరు :లోకల్ గైడ్ :జూలై 7 న ఈదుమూడి లో లో జరిగే మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం జయప్రదం చేయాలని వీ౼ూా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మారబత్తుల గోపాల్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను తిరువూరు ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. హిందువులకు తిరుపతి ఎలాగో, క్రైస్తవులకు జెరూసలెం, ముస్లింలకు మక్కా పుణ్యక్షేత్రాల్లాగా "మాదిగలకు కూడా కూడా పవిత్ర పుణ్యక్షేత్రంగా" ఈదుమూడి గ్రామంలో వీ౼ూా వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ గారి నాయకత్వంలో జూలై 7 న రెండు ఎకరాల స్థలంలో "పవిత్ర పుణ్యక్షేత్రం శంకుస్థాపన కార్యక్రమ మహోత్సవ కార్యక్రమం"జరుగుతుంది. కాబట్టి తిరువూరు నియోజకవర్గం నుండి మాదిగలందరూ అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల ముఖ్య నాయకులు దొండపాటి భానుమూర్తి మాదిగ, వెంపాటి సురేష్ మాదిగ, మాదాసు టైటస్ మాదిగ,కొలికపోగు శ్రీనివాసరావు మాదిగ, కొలికపోగు అంజయ్య,ఎక్కిరాల రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ అవగాహన శిబిరంలో వైద్యాధికారి గైర్హాజరు?

- శిబిరం మధ్యలోనే వెళ్లిపోయిన వైద్యాధికారి

- రోగులకు సూచనలు ఇచ్చేది ఎవరు?

- క్షయవ్యాధి అవగాహన సదస్సుపై గ్రామస్థుల అసంతృప్తి



లోకల్ గైడ్ తాండూర్:ఘాజీపూర్ గ్రామంలో 99వ రోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన శిబిరం నిర్వహించారు. క్షయవ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, వైద్య పరీక్షల అవసరంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 140 మంది పాల్గొనగా, 74 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు అందజేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు.అయితే గ్రామ ప్రజలు, రోగులకు వ్యాధిపై అవగాహన కల్పించి, వారి సందేహాలకు సమాధానాలు ఇవ్వాల్సిన వైద్యాధికారి డాక్టర్ శ్వేత కొద్ది సేపు మాత్రమే హాజరై అనంతరం వెళ్లిపోయారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. దీంతో శిబిరానికి వచ్చిన పలువురు రోగులు తమ ఆరోగ్య సమస్యలపై పూర్తి స్థాయిలో వైద్య సలహాలు పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.ఇలాంటి ఆరోగ్య శిబిరాల్లో వైద్యాధికారి కార్యక్రమం ముగిసే వరకు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాల్సి ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యం ప్రజల్లో అవగాహన పెంచడమే అయితే, అందుకు వైద్యాధికారుల పూర్తి స్థాయి భాగస్వామ్యం అవసరమని వారు పేర్కొన్నారు. ఇక ముందైనా పూర్తిస్థాయిలో వైద్యాధికారులు అందుబాటులో ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రూ.50 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట మండలంలోని మూడు గ్రామాల్లో అభివృద్ధి పనుల

ప్రారంభం -- మట్టి రోడ్లు లేని పల్లెలే కాంగ్రెస్ లక్ష్యమని వ్యాఖ్య



లోకల్ గైడ్ తొగుట, జూన్ 23:తొగుట మండలంలోని వెంకట్రావుపేట, తొగుట, కాన్గల్ గ్రామాల్లో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.వెంకట్రావుపేట గ్రామంలో సీఆర్ఆర్ నిధుల ద్వారా రూ.20 లక్షలు, తొగుట గ్రామంలో సీఆర్ఆర్ కింద రూ.10 లక్షలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.5 లక్షలు, కాన్గల్ గ్రామంలో సీఆర్ఆర్ కింద రూ.10 లక్షలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5 లక్షలతో మొత్తం రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులు చేపడుతున్నారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మట్టి రోడ్లు లేని పల్లెలుగా గ్రామాలను తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిట్ల సత్తయ్య, సర్పంచులు బండారు కవిత, పాగల శోభా, రాంపురం రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జీడిపల్లి స్వామి, పిట్ల భిక్షపతి, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన ప్రవీణ్, ఉప సర్పంచ్ బండారు తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారు రమేష్ గౌడ్, బషీర్, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, పంది రాజు, మల్లారెడ్డి, కొండల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ప్రయోజనాలను కాపాడడమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 23 : రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నవీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. రైతులకు అందిస్తున్న వివిధ పంటలకు సంబంధించిన వంగడాలను, ఎరువులు, క్రిమిసంహారక మందుల నాణ్యతను పరిశీలించారు. నకిలీ, నాసిరకం విత్తనాల పంపిణీ జరగకుండా, ఎక్కడ కూడా రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. రైతులకు సమర్థవంతంగా సేవలు అందించేందుకు వీలుగా రైతు వేదికలలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు మేళా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సరిపడా యూరియా, ఇతర ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని రైతులకు భరోసా కల్పించారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందని, ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని అన్నారు. తెలంగాణాలో సమర్థవంతంగా అమలు అవుతున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పద్ధతిని దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని సూచించారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని అన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నానో యూరియా వినియోగంపై కూడా రైతులు దృషిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వ్యవసాయ అధికారి నవీన్ తదితరులు ఉన్నారు.



# ప్రజా సమస్యలను గాలికొదిలిన ఎమ్మెల్యే సీపీఐ నాయకుడు పోతిరెడ్డి వెంకటరెడ్డి

## అన్నపూర్ణ రిజర్వాయర్ కాలువ పనులు, రహదారుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శ



బెజ్జంకి జూన్ 23(లోకల్ గైడ్):మానకొండూరు ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పక్కనపెట్టి తన అనుచరుల పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారని సీపీఐ జిల్లా నాయకులు పోతిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.సోమవారం ఆయన మాట్లాడుతూ, అంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి వస్తున్న కొత్త కెనాల్ కాలువ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల పరిధిలోని అనేక గ్రామాలకు ఈ కాలువ పూర్తయితే తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కాలువలో తట్టెడు మట్టిని కూడా తొలగించలేదని విమర్శించారు.ప్రస్తుతం ఈ ప్రాంతంలో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో కాలువల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు రానున్న రోజుల్లో ఎల్నినో ప్రభావంతో తీవ్రమైన కరువు ఉన్నందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు కావున ఇప్పటికైనా ఈ కాలువని త్వరితగతిన పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజల్ని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రం సిద్దిపేటకు బెజ్జంకి మండలం నుంచి వెళ్లేందుకు సరైన రహదారులు లేక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. పోతారం-- బెజ్జంకి--వడ్డూరు రహదారి, బేగంపేట--చీమలకొండపల్లి--కొండాపూర్ రహదారి,బేగంపేట--గూడెం--తాళ్లపల్లి రహదారులు కంకర మట్టి రోడ్లుగా ఉండటంతో ప్రయాణికులు ప్రమాదాలు జరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.రానున్న వర్షాకాలంలో ఈ రహదారుల పరిస్థితి మరింత దారుణంగా మారి ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మండలంలో అభివృద్ధి పనులు జరగడం లేదని, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న కాలువ, రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోనగిరి రూపేష్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా పునఃపరిశీలనలో బీఎల్‌ఏలు చురుగ్గా పాల్గొనాలి: కలెక్టర్ కే. హైమావతి

### ఏ ఒక్క ఓటరు మిస్ కాకుండా, బోగస్ ఓటర్లు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలి



లోకల్ గైడ్ సిద్దిపేట,జూన్ 23:ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునఃపరిశీలన (ఎస్ఐఆర్) కార్యక్రమంలో రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుగ్గా పాల్గొని ఏ ఒక్క అర్హ ఓటరు మిస్ కాకుండా, అదనంగా బోగస్ ఓటర్లు నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి సూచించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్‌వోలతో పాటు రాజకీయ పార్టీల నుంచి నియమించబడిన బీఎల్ఏలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు.ఎస్ఐఆర్‌పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ఈ ప్రక్రియ ద్వారా ఒక ఓటరు ఒకే చోట ఓటరుగా నమోదై ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఓటరు జాబితా నుంచి పేర్లను తొలగించడం లక్ష్యం కాదని, కేవలం మరణించినవారు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను మాత్రమే తొలగించడం జరుగుతుందని తెలిపారు.జూలై 25న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ప్రజల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్వో నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్దిపేట అర్బన్ తహసీల్దార్, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులు ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలి:

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ జిల్లా జూన్ 23 (లోకల్ గైడ్)వానకాలం-2026 పంట కాలం ప్రారంభం సందర్భంగా రైతులకు నాణ్యమైన, ధృవీకరించబడిన (సర్టిఫైడ్) విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "విత్తన మేళా"ను జిల్లా కలెక్టర్ రాజర్షి షామంగళవారం అంకోలి రైతు వేదికలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 86 రైతు వేదికల ద్వారా వికేంద్రీకృత పద్ధతిలో విత్తనాల పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. విత్తన మేళా ద్వారా సోయాబీన్ 1,273.015 క్వింటాళ్లు, కంది 147.73 క్వింటాళ్లు, పెసర 30.44 క్వింటాళ్లు, మినుము 22.17 క్వింటాళ్లు, నానో యూరియా 3,053 సీసాలు, నానో డీఏపీ (ణ్యూ) 1,965 సీసాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్ నినో ప్రభావం, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తన శుద్ధి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.విత్తన మేళాలు జూన్ 23 నుంచి వారం రోజుల పాటు కొనసాగుతాయని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా పట్టాదార్ పాసుబుక్ లేదా ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అలాగే కొనుగోలు చేసిన ప్రతి విత్తన బస్తాకు సంబంధించి డీలర్ నుంచి నగదు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.అనధికారిక ప్రైవేట్ డీలర్లు సర్టిఫికేషన్ లేని లేదా చట్టవిరుద్ధమైన విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖలతో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తాయని, నకిలీ విత్తనాల విక్రయదారులపై సీడ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, వారి లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

# ఫుడ్ సేఫ్టీ నూతన కమిటీ

## - హాస్టల్లో అంగన్వాడి సెంటర్లో ఆకస్మాత్తుగా తనిఖీ

### - హాస్టల్ వంటశాలలో పరిశుభ్రత పాటించాలి

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటా చారి



లోకల్ గైడ్, వికారాబాద్ :జిల్లాలోని స్కూల్స్, హాస్టల్స్ లో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత మరియు భద్రతా ప్రమాణాల అమలుపై ఫుడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడమైనదని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటా చారి తెలిపారు. మంగళవారము చాంబర్ లో స్కూల్స్, ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టల్స్,అంగన్వాడి ల లో వంటశాలల పరిశుభ్రత, తాగునీటి నాణ్యత,ఆహార నిల్వ విధానాలు,వంట సిబ్బంది ఆరోగ్య పరీక్షలు మరియు పోషకాహార ప్రమాణాల అమలుపై సమీక్ష సమావేశము నిర్వహించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా స్కూల్స్ మరియు హాస్టల్స్‌లో,అంగన్వాడి లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని నిర్ణయించారు. ఆహార పదార్థాల కొనుగోలు, నిల్వ మరియు పంపిణీలో నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మరియు హాస్టల్ భోజనంలో పోషక విలువలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వంటశాలలు మరియు భోజనశాలల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలకు పాల్పడే సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, స్కూల్ యాజమాన్యాలు మరియు హాస్టల్ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశములో ఫుడ్ సేఫ్టీ అధికారులు జగన్నాథం,ఉదయ్ కిరణ్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహణ



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్23(లోకల్ గైడ్ న్యూస్):అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ (మీవీజు) దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ రిజర్వ్ బ్యాంక్ హైదరాబాద్ ఆర్థిక సమ్మిళితత, అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో 2026 జూన్ 23న హనుమకొండలో ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది అన్నారు.ఈ కార్యక్రమం ప్రధానంగా వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని సంప్రదాయ కళాకారులు, నేత కార్మికులు, సహకార సంఘాలు, సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన బ్యాంకింగ్, ప్రభుత్వ శాఖలు, ఇతర భాగస్వామ్య సంస్థల సహకారాన్ని అందించే దిశగా నిర్వహించబడిందని తెలిపారు. ముఖ్యంగా వరంగల్ కొత్తవాడ దరీస్ (తివాచీలు), శ్యాంపేట్ హ్యాండ్లూమ్స్, ఉర్సు-కరీమాబాద్ తివాచీ క్లస్టర్, రంగశాయిపేట ఇత్తడి కళాకారుల క్లస్టర్, మహాదేవ్‌పూర్ టసర్ సిల్క్ క్లస్టర్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంక్, హైదరాబాద్ ప్రాంతీయ సంచాలకులు చిన్మయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నాబార్డ్ వరంగల్ జిల్లా అభివృద్ధి మేనేజర్ వి. చైతన్య రవి థంగా నాబార్డ్ ఆధ్వర్యంలో అమలవుతున్న "మై డిస్ట్రిక్ట్ -- మై ప్రాజెక్ట్","ఎం సువిధ" కార్యక్రమాల కింద గుర్తించిన క్లస్టర్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు.కార్యక్రమంలో రెండు ప్రత్యేక ప్యానెల్ చర్చలు నిర్వహించారు. మొదటి ప్యానెల్‌లో చేనేత, హస్తకళలు, గ్రామీణ పరిశ్రమల క్లస్టర్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటి పరిష్కారానికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, శాఖల సహకారం గురించి చర్చించారు. ఈ చర్చలో తెలంగాణ రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు, వరంగల్, హనుమకొండ జిల్లా పరిశ్రమల కేంద్రాలు, చేనేత ,వస్త్ర శాఖ, టీజీఎస్‌కో హ్యాండ్లూమ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.రెండవ ప్యానెల్ చర్చలో ఉత్పత్తుల రూపకల్పన, బ్రాండింగ్, ప్యాకేజింగ్, డిజిటల్ ప్రచారం, ప్రదర్శనలు, కొనుగోలుదారులతో అనుసంధానం ద్వారా మార్కెట్ అవకాశాలను ఎలా పెంచుకోవచ్చనే అంశాలపై చర్చించారు. ఈ చర్చలో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ, వీ-హబ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంఎస్ఎంఈ ప్రతినిధులు పాల్గొన్నారు.యూనియన్




బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్, ప్రాంతీయ అధిపతి కమలాకర్ గంటి మాట్లాడుతూ, కళాకారులు, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు బ్యాంకు రుణాల ప్రాముఖ్యత, క్రెడిట్ క్రమశిక్షణ, అనుకూల ఆర్థిక సహాయ అవకాశాల గురించి వివరించారు.ఈ సదస్సు ద్వారా వరంగల్, హనుమకొండ పరిసర ప్రాంతాల్లోని సంప్రదాయ క్లస్టర్ల పునరుజ్జీవనం, బలోపేతం కోసం వివిధ శాఖలు, ఆర్థిక సంస్థలు, అభివృద్ధి భాగస్వాములు ఒకే వేదికపైకి రావడం విశేషమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ. నరసింహమూర్తి, హనుమకొండ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి. నవీన్ కుమార్, హనుమకొండ చేనేత ,వస్త్ర శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, టీజీఎస్‌కో ప్రతినిధి బొట్టు వెంకటేశ్వర్లు, క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధి అర్జున్ నార్నే, జాహిద్ అఖ్తర్ షేక్, ఉషా సజ్జా (వీ-హబ్) తదితరులు పాల్గొన్నారు.మహాదేవ్‌పూర్ టసర్ సిల్క్ క్లస్టర్‌కు చెందిన నేత కార్మికులు, రంగశాయిపేట ఇత్తడి కళాకారులు, తివాచీ తయారీదారులు, వివిధ కళారంగాలకు చెందిన శిల్పులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏ బీ వీ పీ పిలుపుతో ఇబ్రహీంపట్నం లో విజయవంతమైన పాఠశాలల బంద్

### ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై వెంటనే స్పందించాలి -- రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ పటేల్



ఇబ్రహీంపట్నం జూన్ 23 ( లోకల్ గైడ్ ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు మేరకు ఏబీవీపీ ఇబ్రహీంపట్నం శాఖ పరిధిలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలు విజయవంతంగా బంద్ నిర్వహించబడ్డాయి. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ పటేల్ మాట్లాడుతూ, విద్యార్థుల హక్కులు మరియు నాణ్యమైన విద్య కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 27,000 ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000 ల స్కూళ్లను మూసివేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి.ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.ఖాళీగా ఉన్న ఎంఈఓ , డిఇఓ పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు




కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ వెంటనే అందించాలి.గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలి. ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి. ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలి.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్ళలో "బ్రేక్ ఫాస్ట్" స్కీమ్ తక్షణమే అమలు చేయాలి. విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్రపల్లి మహేందర్ , ఏబీవీపీ స్టేట్ ఎస్ ఎఫ్ ఎస్ కో కన్వీనర్ పుప్పాల ఆదర్శ్ ,భరత్ వంశీ , పవన్, కార్తీక్ , మహేష్ , హనుమంతు, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ బడి బాటకు శ్రీకారం..

## చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది కౌన్సిలర్ సునీత.



(లోకల్ గైడ్): ఆమనగల్, జూన్ 23 చిన్నారుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఆమనగల్ మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో "అంగన్‌వాడీ బడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆటలు, పాటలు, ఆరోగ్య సంరక్షణతో పాటు మానసిక వికాసానికి అవసరమైన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ,చిన్న వయస్సులోనే పిల్లల్లో విద్యపై ఆసక్తి పెంపొందించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్‌వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమీప అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, రాజ్యలక్ష్మి, సంధ్య, ఆయమ్మ దేవమ్మ,సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )- 2026లో మొదటి దశ ప్రక్రియ అత్యంత కీలకం -- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

### కలెక్టరేట్ లో సర్ పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఈ నెల 25 నుంచి జులై 24వ తేదీ వరకు నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) 2026 మొదటి దశ కార్యక్రమం అత్యంత కీలకమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )-2026 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) హౌస్-టు-హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ అత్యంత కీలకమని తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారమ్‌ల ముద్రణ, పంపిణీ, శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయని, అన్ని మండలాలకు అవసరమైన ఫారమ్‌లు, ఓటరు జాబితాలు అందజేయడం జరిగిందన్నారు. బీఎల్‌ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు, పీఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలకు అవసరమైన శిక్షణ పూర్తి చేసినట్లు చెప్పారు. జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే హౌస్-టు-హౌస్ కార్యక్రమంలో ప్రతి ఓటరికి తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారమ్ అందజేయాలని, ఇంట్లో లేని సందర్భాల్లో కనీసం మూడు సార్లు సందర్శించి ఫారమ్ అందించే ప్రయత్నం చేయాలని ఆదేశించారు. ఫారమ్ అందించినట్లు రసీదు లేదా తగిన ఆధారాలు ఉండాలని పేర్కొన్నారు.2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న అర్హులైన ఓటర్లకు ఈ దశలో ఎటువంటి సహాయక పత్రాలు అడగాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాను 2002 జాబితాతో మ్యాపింగ్ చేసి, ఆ వివరాలను ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. ఓటర్లకు సంబంధించిన వివరాలు సి ఈ ఓ తెలంగాణ. ఈ సి ఐ, ఎశీవతీం.వ.ఖ్జఅ.వ్రశీజ.అఅ వెబ్‌సైట్‌లలో సులభంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జూలై 31న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఎన్యుమరేషన్ ఫారమ్‌లు సమర్పించిన వారి పేర్లు మాత్రమే ఉంటాయని, ఫారమ్‌లు సమర్పించని వారి పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో కనిపించకపోవచ్చని తెలిపారు . అందువల్ల ఫారమ్ పంపిణీ సరైన వివరాలతో నమోదు చేయడం , తిరిగి సేకరించడం అనే మూడు దశలను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో షిఫ్టెడ్ ఓటర్లు, అద్దెకు నివసిస్తున్న వ్యక్తులు, కొత్తగా వచ్చిన నివాసితుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని, వారు ఇతర నియోజకవర్గాల్లో ఓటర్లుగా ఉంటే ఫారమ్-8 ద్వారా బదిలీ చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడైన వ్యక్తికి ఫారమ్-6 అందించి కొత్తగా ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఓటరు నివాసం మార్చినట్లు, మరణించినట్లు లేదా అక్కడ నివసించడం లేదని పేర్కొంటే దానికి తగిన ఆధారాలు, స్థానికుల స్టేట్‌మెంట్లు నమోదు చేయాలని సూచించారు. ఆధారాలు లేకుండా ఏ పేరును తొలగించరాదన్నారు. సర్ కార్యక్రమంలో పనిచేస్తున్న బీఎల్‌ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు తదితర అధికారులు రాబోయే మూడు నెలల పాటు ప్రధానంగా ఈ కార్యక్రమంపైనే దృష్టి సారించాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం, భారత ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశాయని తెలిపారు. ఈ సర్ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, ప్రతి అర్హత గల ఓటర్ వారి వివరాలు సక్రమంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత్ రెడ్డి, వికాస్ మహాతో, ఐఏఎస్, జోనల్ కమిషనర్, ఎల్.బి.నగర్ ఎంఎంసి, కె. పార్థసింహ రెడ్డి, ఈ ఆర్ ఓ అండ్ ఆర్ డి ఓ చేవెళ్ళ,ఎన్.ఆర్.సరిత, ఈఆర్ఓ ం ఆర్డీఓ, షాద్ నగర్, వై. శ్రీనివాస్ రెడ్డి ఈ ఆర్ ఓ అండ్ ఆర్ డి ఓ , ఇబ్రహీంపట్నం, బి.ప్రేమ్ కుమార్ ఈ ఎం సి అండ్ ఏ ఈ ఆర్ ఓ, శేరిలింగంపల్లి ఎం.పి.జనార్ధన్ రెడ్డి, ఈఆర్ఓ ం ఆర్డీఓ, కల్వకుర్తి, ఎన్.జగదీశ్వర్ రెడ్డి, ఈ ఆర్ ఓ అండ్ ఆర్ డి ఓ కందుకూరు, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, జోనల్ కమిషనర్ ం ఈ ఆర్ ఓ , రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆ ఐ ఎం ఐ ఎం నాయకులు మహమ్మద్ తాహెర్, బి ఆర్ ఎస్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, కె. వాసు బాబు ఎ.సూర్యం ఎ.బాబులాల్, ఏ పి పి నాయకులు ,పి.యాదయ్య, సిపిఎం నాయకులు ఎం.చంద్ర మోహన్, బి. సమీర్, సి హెచ్.శంకర్ ఇతర పార్టీల నాయకులు కె బాల్ రాజ్, పి.కిరణ్ కుమార్, ఈ. సంజీవా, బి.నితిన్ కుమార్, కె. బహుగణ నాయక్, లాట్వి రాజు, జగన్, సిహెచ్.బుగ్గి రాములు తదితరులు పాల్గొన్నారు.

# నగర పార్కుల అభివృద్ధికి ఆధునిక నమూనాలు రూపొందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి**

**డబ్ల్యూఆర్ఐ ప్రతినిధులతో నగర పార్కుల అభివృద్ధిపై సమీక్ష సమావేశం**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్23(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, నగరంలోని పార్కులను ప్రజలకు మరింత ఆకర్షణీయంగా, ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక నమూనాలు (డిజైన్లు) రూపొందించి అభివృద్ధి పనులను చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి సూచించారు.మంగళవారం హన్మకొండ కలెక్టరేట్ లో వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) ప్రతినిధులు, బల్దియా అధికారులతో నగర పార్కుల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వినోద, విశ్రాంతి సౌకర్యాల కల్పనకు సంబంధించి పలు సూచనలు చేశారు. బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్కు అభివృద్ధికి డబ్ల్యూఆర్ఐ అందించిన ఆధునిక డిజైన్లను అనుసరించి పార్కును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అదే తరహాలో నగరంలోని ఇతర పార్కుల అభివృద్ధికి కూడా డబ్ల్యూఆర్ఐ సాంకేతిక సహకారం అందించాలని కోరారు.వరంగల్ పరిధిలోని కీర్తినగర్ పార్కుతో పాటు నగరంలోని మరికొన్ని పార్కులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ఎంపిక చేసి వాటి అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల అవసరాలు, పిల్లల వినోదం, పర్యావరణ పరిరక్షణ అంశాలను దృష్టిలో ఉంచుకొని పార్కులను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.నగరంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించే దిశగా పార్కుల అభివృద్ధి కీలకమని, ఈ కార్యక్రమంలో డబ్ల్యూఆర్ఐ పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలోడబ్ల్యూఆర్ఐ కన్సల్టెంట్ ప్రతినిధి ఎలైన్ అగీత్ జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సంతోష్‌బాబు, డిప్యూటీ ఇంజనీర్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం, చింతకాని మండలంలో

**ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయండి**

**సూడా చైర్మన్ పువ్వాళ దుర్గ ప్రసాద్**



చింతకాని :లోకల్ గైడ్ :మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ది 23-06-2026 న వైరా లో ముఖ్య కార్యకర్తలసన్నాహక సమావేశం నిర్వహించనైనది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు, అదే విధంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం నుండి 9000 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారని, మన ఖమ్మం జిల్లా నుండి నిధులు విడుదల చేయటం మన జిల్లా రైతాంగానికి గర్వకారణం అని రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమమును జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేశారు అదే విధంగా జన సమీకరణకు నియోజకవర్గాల వారీగా,మండలాల వారీగా ఇంచార్జీలను నియమిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా టౌన్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు...

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.




నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 23(లోకల్ గైడ్) జిల్లాలో అన్ని శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, వివిధ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారీగా జిల్లాలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, శాఖలు, ఏజెన్సీలు సమర్పించిన ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు అందగానే ఏజెన్సీలు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఖాతాల్లోకి జీతాలు జమ చేయాలన్నారు. వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఎఫ్ డబ్బులను సకాలంలో జమ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన పోస్టులను నియమ నిబంధనల ప్రకారం, పారదర్శకంగా భర్తీ చేయాలని చెప్పారు. ఉద్యోగుల వివరాల వెల్లడింపులో ఆలస్యం చేయకూడదన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఔట్సోర్సింగ్ ఏజెన్సీల నిర్వాహకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## : ఎరువులు,విత్తనాలు అధిక ధరకు విక్రయించకూడదు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మంగళవారం ఎం ఆర్ పెంటయ్య ఫర్టిలైజర్ మరియు సురేష్ ఏజెన్సీ దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల పట్టిక, నిలువల రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తో పాటు తహసిల్దార్ లక్ష్మీనారాయణ,ఉన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ను పకడ్బందీగా పూర్తి చేయాలి




కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట జూన్ 23లోకల్ గైడ్:ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత కీలకమని, ఈ ప్రక్రి యను జిల్లాలో సమర్థవంతం గా పకడ్బందీగా పూర్తి చేయా లని నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. ఎస్. ఐ ఆర్ లో భాగంగా నిర్వహించే ప్రత్యేక ఓటరు సవరణ కార్య క్రమాన్ని సజావుగా నిర్వ హించడంలో బూత్ స్థాయి అధికారులదే కీలక బాధ్యత ఉంటుందని, ఇంటింటికి వెళ్లి సర్వే చేసేటప్పుడు వచ్చే అనుమానాలను శిక్షణా తర గతిలోనే నివృత్తి చేసుకోవా లని ఆమె సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నారాయణ పేట నియోజక వర్గ స్థాయి బీ ఎల్ వో లు, సూపర్ వైజర్ల కు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి వచ్చే నెల 24 వరకు ఈ కార్యక్రమం కొనసాగు తుందని, మొదటి నాలుగైదు రోజుల్లో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫామ్స్ పంపి ణీ చేయాలన్నారు. పంపిణీ చేసే సమయంలోనే ఆయా ఇంటి యజమానులకు ఫామ్స్ పూర్తి చేయాలని చెప్పాలని, మళ్ళీ తిరిగి వస్తామని తెలపాలన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపి తిరిగి ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేరు ఉండదు అని ఇంటి యజ మానులకు తెలియజేయా లన్నారు. ఫామ్స్ నింపలేని నిరక్షరాస్యులకు బీ ఎల్ వో లు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. బి ఎల్ వో లు, ఏ ఈ ఆర్ వో లు ఎన్ని ఫామ్స్ ఇచ్చారు ! ఎన్ని తిరిగి తీసు కున్నారు అనే విషయం తమకు తెలుస్తుందని ఆమె చెప్పారు. ఈ ప్రక్రియ పూర్త య్యేవరకు ఎవరికి సెలవు లు,బదిలీలు, మినహాయిం పులు ఉండవు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక వ్యక్తికి ఒక్క ఓటు మాత్రమే ఉండా లని, రెండు ఓట్లు ఉన్నా, రెండుచోట్ల ఓటు వేసినా చట్ట పరమైన చర్యలు ఉంటాయ ని ఆమె తెలిపారు. ఎన్యూ మరేషన్ ఫామ్స్ పంపిణీ చేసే సమయంలోనే ఆ పోలింగ్ బూత్ ల పరిధిలోని వీ ఐ పీ ల జాబితా ను తయారు చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రి యలో ఎక్కడా ఏ చిన్న పొర పాటు చేయవద్దని ఆమె తెలిపారు.బీ ఎల్ వో లు రెగ్యులర్ విధులతో పాటు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ను కూడా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. అంగన్ వాడీ టీచర్ల మొబైల్ ఫోన్ లలో యాప్ డౌన్ లోడ్ చేసే లా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్ వో రాజేశ్వరి, ఆర్డీవో రమేష్, కలెక్టరేట్ ఏ వో అనిల్, కోయి ల కొండ, దామరగిద్ద, నారా యణపేట, ధన్వాడ, మరికల్ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్రపతి శివాజీ విగ్రహం -- స్మృతివనం నిర్మాణంలో మహిళలదే కీలక పాత్ర

మహిళా కమిటీ ఏర్పాటు దిశగా నారాయణపేటలో సమావేశం



నారాయణపేట జూన్ 23:లోకల్ గైడ్:నారాయణపేట పట్టణ గర్వ కారణంగా, భావితరాలకు స్ఫూర్తిగా నిలిచే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం , స్మృతివనం నిర్మాణ కార్య క్రమంలో మహిళల భాగస్వా మ్యాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మంగళవారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశం ఛత్ర పతి శివాజీ విగ్రహ నిర్మాణ సమితి గౌరవాధ్యక్షులు జి. కుర్మన్న ఆధ్వర్యంలో జరి గింది. కార్యక్రమంలో పట్ట ణంలోని వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, టీఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ ప్రతినిధులు, ఆర్పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రముఖ మహిళలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మా ణం స్మృతివనం ప్రధాన కార్యదర్శి శ్రీపాద కులకర్ణి మాట్లాడుతూ నారాయణ పేటలో నిర్మించబడుతున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కేవలం ఒక విగ్రహం మాత్రమే కాదని, అది మన చరిత్ర, సంస్కృతి, స్వాభిమా నం, ధైర్యసాహసాలకు ప్రతీక అని పేర్కొన్నారు. భావిత రాలకు శివాజీ మహారాజ్ ఆశయాలను పరిచయం చేసే స్మృతివనం నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, అందుకే త్వర లోనే ఒక బలమైన మహిళా కమిటీని ఏర్పాటు చేసి ప్రత్యే క బాధ్యతలు అప్పగించను న్నట్లు తెలిపారు. సమావే శంలో పాల్గొన్న మహిళలకు ప్రాతినిధ్యం వహిస్తూ టీఎల్ ఎఫ్ అధ్యక్షురాలు సాయికు మారి మాట్లాడుతూ నారా యణపేట చరిత్రలో నిలిచి పోయే ఈ మహత్తర కార్య క్రమంలో మహిళలను భాగ స్వాములను చేయడం అభి నందనీయమని అన్నారు. ప్రతి ఇంటికీ శివాజీ మహా రాజ్ గొప్పతనాన్ని, ఆయన దేశభక్తి, ధర్మరక్షణ, మహిళా గౌరవ పరిరక్షణ వంటి విలు వలను తీసుకెళ్లేందుకు మహి ళలందరూ సమిష్టిగా పనిచే స్తామని తెలిపారు.పలువురు మహిళలు మాట్లాడుతూ సాధారణంగా ఇలాంటి నిర్మా ణ కార్యక్రమాల్లో పురుషులకే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుం దని, అయితే మహిళలకు సమాన స్థానం కల్పిస్తూ వారిని భాగస్వాములను చేస్తున్న ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. సమితి తమపై ఉంచి న నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ విగ్రహ నిర్మాణం , స్మృతివనం అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే అతి త్వరలో భారీ మహిళా సమావేశం నిర్వ హించి అధికారిక మహిళా కమిటీని ప్రకటించి, పట్ట ణంలోని ప్రతి గడపకు చేరు కొని ఛత్రపతి శివాజీ మహా రాజ్ గొప్పతనం, విగ్రహ నిర్మాణ అవసరం, స్మృతివ నం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. “ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం , స్మృతి వనం నిర్మాణం నారా యణపేట ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ కార్యక్రమం విజయవంతం కావడం మనందరి బాధ్యత. మహిళ లందరం భుజం భుజం కలిపి ముందుకు సాగి ఈ మహ త్తర సంకల్పాన్ని సాకారం చేస్తాం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ సమితి కార్యదర్శి పల్లా రఘు గారు, ఎస్ఎల్ఎఫ్ ఓబీలు సత్యమ్మ, రాధిక, వనిత, ఆర్పీలు సౌభాగ్య, జ్యోతి, రఘుబాయి, అనిత, పుష్ప, మాధురి, పరమేశ్వరి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి ఎస్పీ వినీత్



నారాయణపేట జూన్ 23:లోకల్ గైడ్:నారాయణపేట జిల్లా ప్రజలందరూ మొహరం పండుగను పరస్పర గౌరవం, సోదరభావం, సామాజిక సామరస్యంతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూమొహరం పండుగ సందర్భంగా సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్ తదితర మాధ్యమాలలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు, మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీసే వీడియోలు, ఫోటోలు లేదా సందేశాలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు.ఇతర మతాలు, వర్గాలు లేదా వ్యక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న పోస్టులు చేసిన వారిపైన, వాటిని షేర్ చేసిన వారిపైన, అవసరమైతే సంబంధిత గ్రూప్ అడ్మిన్లపైన కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.మొహరం పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమైన ప్రార్థనా స్థలాలు, పీర్ల చావిడీలు, ఊరేగింపు మార్గాల వద్ద పోలీసు బలగాలు మోహరించబడతాయని పేర్కొన్నారు.సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడిందని, 24 గంటల పాటు సైబర్ మానిటరింగ్ కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు 8712670399 కి సమాచారం అందించాలని కోరారు.ప్రజలందరూ పుకార్లను నమ్మవద్దని, నిర్ధారణ లేని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు శాఖకు సహకరించి మొహరం పండుగను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఫీజుల నియంత్రణ చట్టం తీసుకరావాలి. ఏబీవీపీ మండల కన్వినర్ సాయి కుమార్ గౌడ్




నారాయణ పేట జూన్ 23:లోకల్ గైడ్:ప్రభుత్వ పాఠశాలలను కాపా డుకొని ప్రైవేట్ పాఠశాల ల ఆర్థిక దోపిడీ ని అరికట్టి పీజుల నియంత్రణ చట్టం తీసుకరావాలని ఏబీవీపీ మండల కన్వినర్ సాయి కుమార్ గౌడ్ అన్నారు, ప్రభుత్వ పాఠశాలలు ఎత్తి వేత కు కుట్ర చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల ఆర్థిక దోపిడీకి కొమ్ము కాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా మంగళవారం ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల తరగతులను బహిష్కరించారు, ఈ సందర్భంగా సాయి గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిపామ్స్ విక్రయాలను నిలిపివెయ్యాలని అన్నారు, ప్రభుత్వ పాఠశాల లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల లో 25% సిట్లను పేద విద్యార్థుల కు కేటాయించే విద్య హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చెయ్యాలని కోరారు, ఏబీవీపీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నితిన్ గౌడ్ సందీప్ గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ రూరల్ సర్కిల్, డీఎస్పీ కార్యాలయాలను తనిఖీ

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




లోకల్ గైడ్,తాండూర్,/వికారాబాద్ జిల్లా జూన్ 23 : వార్షిక తనిఖీలలో భాగంగా వికారాబాద్ జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ) స్నేహ మెహ్రా తాండూర్ రూరల్ సర్కిల్, డీఎస్పీ కార్యాలయాలను మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయాల పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ, అనంతరం వివిధ రికార్డులు, కేస్ ఫైళ్లు, పరిపాలనా పత్రాలను తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచిస్తూనే, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, చక్కటి టర్నౌట్‌ను ఆమె అభినందించారు. గ్రామీణ పోలీసింగ్‌ను బలోపేతం చేయడానికి ‘వి.పి.ఓ’ (విలేజ్ పోలీస్ ఆఫీసర్) వ్యవస్థను మరింత ప్రభావవంతంగా మారుస్తామని, అలాగే “సురక్ష మిత్ర” కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణ, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ చట్ట పరిధిలో త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమితులైనా కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 23 : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా కారేపల్లికి చెందిన కొండబోయిన నాగేశ్వరావు ఎన్నికయ్యారు. వ్యవసాయ కార్మిక సంఘం 4 వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు మహబూబ్ నగర్ లో ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు జరిగాయి. ఈ మహాసభలో సంఘం రాష్ట్ర కమిటీ ని ఎన్నుకున్నారు. ప్రస్తుతం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా, వైరా డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యల రాజీలేని పోరాటాలు, నిర్వహించిన కొండబోయిన నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ పేదలకు కూలీ, భూమి, పోడు, ఉపాధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తుందన్నారు. పోరాటాల ఫలితంగా అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ హామీల అమలు లక్ష్యంగా పనిచేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కొండబోయిన నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ ఎన్నికైన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## మైనర్లకు వాహనం ఇచ్చి చట్టపరమైన చిక్కుల్లో పడోద్దు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్23(లోకల్ గైడ్ న్యూస్):వాహనదారులు మైనర్లకు వాహనం అందజేసి వారి కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలకు వాహన యజమాని చట్టపరమైన చిక్కుల్లో పడోద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతి పోలీసు అధికారి నిరంతరం కృషి చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం, కార్యక్రమాలను నిర్వహిస్తున్న కొంత మంది వాహనదారుల బాధ్యతరాహిత్య కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతునే వున్నాయి. ప్రధానం ఈ రోడ్డు ప్రమాదాలు అధికంగా మైనర్ వాహనదారుల కారణంగా అధికంగా జరుగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వృద్దులతో పాటు, ఒక మైనర్ బాలుడు మరణించగా, మరో మైనర్ బాలుడు తీవ్ర గాయలతో ప్రస్తుతం చికిత్స పోందుతున్నాడు. ఈ రోడ్డు ప్రమాదానికి ప్రధాన కారణంగా మైనర్ బాలుడు అతి వేగంగా వాహనం నడుపుతూ ఇద్దరు వృద్దులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా ఢీ కోట్టడం కారణంగానే సంఘటన స్థలంలోనే మైనర్ బాలుడితో పాటు ఏ పాపం ఎరుగని ఇద్దరు వృద్దులు మరణించారు. ఈ సంఘటన చాలా బాధకరమైన విషయం. ఈ సంఘటనపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి వుండాలని, ముఖ్యంగా మైనర్లకు వాహనం అందజేయడం చట్టరీత్యా నేరమని, ఇలా మైనర్లకు వాహనం అందజేయడం ద్వారా మైనర్ల డ్రైవింగ్ కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలకు వాహన యజమాని లేదా మైనర్ తల్లిదండ్రులు బాధ్యులుగా చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో వారిని జైలులు తరలించడం కూడా జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులను హెచ్చరించారు. ఇకనైన వాహనదారులు తమ వాహనదారులు మైనర్ డ్రైవర్లకు వాహనాలు అందజేయడం లేదా వారిని ప్రోత్సహించవద్దని పోలీస్ కమిషనర్ వాహనదారులకు హితవు చేసారు.

## నిజామాబాద్ లో ఏ సి బి ఆకస్మిక దాడులు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), నిజామాబాదు జిల్లా ఎక్సైజ్? సూపరింటెండెంట్? అవినీతి, అక్రమ ఆస్తులు చూసి ఏసీబీ అధికారులు విస్తుపోయారు. నిజామాబాద్? జిల్లా ఎక్సైజ్? సూపరింటెండెంట్? మల్లారెడ్డి ఇళ్లలో, అయన సన్నిహిత బంధువుల ఇళ్లల్లో మంగళవారం ఉదయం ఏకకాలంలో సోదాలు చేశారు . ఆయన అక్రమాస్తులను చూసి ఏసీబీ అధికారులే షాక్? అయ్యారు. ఇటీవల జరుగుతున్న ఏసిబి దాడులతో అవినీతి అధికారుల బండారం బయట బడుతుంది. రాష్ట్రంలోని పలు శాఖల్లో అవినీతి అధికారులు పాతుకుపోయారని చెప్పచ్చు . ఏళ్లుగా లంచాలు తీసుకుంటూ వందల కోట్ల అక్రమాస్తులు కూడబెట్టారని వారి అవినీతి అక్రమస్తుల చిట్టా బయట పడుతుంది . ఇటీవల ఆకస్మిక దాడులతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఏసిబి దూకుడు పెంచింది. అయితే ఏ అధికారి ఇంట్లో సోదాలు చేసిన రూ.వంద కోట్లకు పైగా అక్రమాస్తులు వెలుగు చూడటం రాష్ట్రంలో అవినీతికి అద్దం పడుతోంది. తాజాగా నిజామాబాద్? జిల్లా ఎక్సైజ్? సూపరింటెండెంట్? కొమ్మూరి మల్లారెడ్డి ఇళ్లలో మంగళవారం సోదాలు చేసింది. ఆయన అక్రమాస్తులను చూసి ఏసీబీ అధికారులే షాక్? అయ్యారు.నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయింది. దీంతో ఏసీబీ అధికారులు మంగళవారం అతని నివాసంలో, అతని బంధువులు, బినామీలు ఇతర సహచరులకు చెందిన మరో 10 ప్రదేశాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఆస్తుల వివరాలు తనిఖీల సమయంలో ఏసీబీ అధికారులు మల్లారెడ్డి పేరిట 5 నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు. అందులో 4 నివాస గృహాలు, 1 వాణిజ్య భవనం ఉన్నాయి. ఆయన పేరిట 8 ఖాళీ స్థలాలు(ప్లాట్లు ), మరో 10.23 ఎకరాల వ్యవసాయ భూమిని గుర్తించారు. అలాగే అతని ఇంట్లో సుమారు రూ. 3.31 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు ఖాతాలో రూ.50 లక్షలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎక్సైజ్? సూపరింటెండెంట్? భార్య, అతని కుటుంబ సభ్యుల పేర్ల మీద 3 బ్యాంకు లాకర్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని త్వరలో తెరవనున్నారు. అవి తెరిస్తే మరిన్ని అక్రమాస్తుల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.సోదాల సమయంలో అధికారులు నిందితుడి వద్ద ఒక గ్రాండ్ విటారా కారు, ఒక టీవీఎస్ స్కూటీ లభించాయి. ఈ మొత్తం ఆస్తుల విలువ రూ.3 కోట్లు పైనే ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే బహిరంగ మార్కెట్?లో వీటి విలువ రూ.100 కోట్ల వరకు ఉంటుందని పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉందని, నిందితుడైన అధికారిని జ్యుడిషియల్ రిమాండ్ కోసం హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని అధికారులు తెలిపారు.

## బీఎల్ఓ లకు కిట్లు అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 23 : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్వహించనున్న బూత్ లెవెల్ అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి బీ ఎల్ ఓ కిట్లు అందజేశారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం నుండి ఈ కిట్లు కేటాయించగా, కలెక్టర్



మంగళవారం తన ఛాంబర్ లో జిల్లా అధికారులతో కలిసి బీఎల్ఓ లకు అందించారు. పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా బీ ఎల్ ఓ లకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ శిక్షక్ దైనందిని ని ఆవిష్కరించిన డీ.ఈ.ఓ



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్23(లోకల్ గైడ్ న్యూస్):హిందీ ఉపాధ్యాయుల కోసం హనుమకొండ హిందీ ఫోరం రూపొందించిన హిందీ శిక్షక్ దైనందిని ఆవిష్కరణ మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి గిరి రాజ్ గౌడ్ హాజరై హిందీ శిక్షక్ దైనందిని ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.ఈ.ఓ మాట్లాడుతూ హిందీ భాషా బోధనలో ఈ దైనందిని హిందీ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పాఠ్య ప్రణాళికలు,బోధనా అంశాలను క్రమబద్ధీకరించుకోవడానికి ఈ దైనందిని ఒక చక్కని మార్గదర్శి అని ఆయన అభిప్రాయపడ్డారు. హిందీ భాషాభివృద్ధికి హిందీ ఫోరం హిందీ ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలను మెరుగుపరచడంలో ఇటువంటి దైనందిని లు తోడ్పడతాయన్నారు. హిందీ శిక్షక్ దైనందిని రూపకల్పనకు కృషిచేసిన హిందీ ఫోరం హిందీ ఉపాధ్యాయులను డి.ఇ.ఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ .ఎం.ఓ డాక్టర్ మన్మోహన్, హిందీ ఫోరం హనుమకొండ అధ్యక్షులు, జిల్లా రిసోర్స్ పర్సన్ ఎఫ్.ఎస్. అలీ, ప్రధాన కార్యదర్శి, హిందీ స్టేట్ రిసోర్స్ పర్సన్ గౌస్ పాషా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖాజీపేట్ జాగీర్ ప్రధానోపాధ్యాయులు స్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మహేష్ హిందీ భాషా పండితులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన పోలీసులకు ఘన సన్మానం




నారాయణపేట జూన్ 23: లోకల్ గైడ్ :మాగనూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుల్ లకు బదిలీ అయింది.అందులో నీలయ్య గౌడ్ పిసి 3093, రవీందర్ నాయక్ పిసి 2487 కోస్గి, మద్దూర్ పిఎస్ పోస్టింగ్ జరిగింది.ఈ సందర్భంగా బదిలీ అయిన కానిస్టేబుళ్లు నీలయ్య గౌడ్, రవీందర్ నాయక్ లను మంగళవారం ఎస్ఐ అశోక్ బాబు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండలంలో వారు చేసిన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు

# రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో అన్ని రంగాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం లింగన్నపేట,ఏదుల బంధం,సిర్స,రొయ్యలపల్లి,ఆల్గాం,వెంచపల్లి గ్రామాలలో సిసి రోడ్లు,డ్రైనేజీల పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,మండల తహసిల్దార్ రాఘవేంద్ర,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి,డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి ప్రతి గ్రామానికి10లక్షల చొప్పున కేటాయించి పనులు చేపట్టినట్లు తెలిపారు.లింగన్నపేట గ్రామంలో గతంలో 14నూతన విద్యుత్ పోల్స్,4బోర్ వెల్స్ పనులను 20లక్షల రూపాయల ఈజీఎస్,ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టి10లక్షలు కేటాయించినట్లు తెలిపారు.ఏదుల బంధంలో 15లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్,డి ఎం ఎఫ్ టి నిధులతో పనులు చేపట్టామని,ఆల్గాం,వెంచపల్లి,జనగాం గ్రామాలలో




10లక్షల రూపాయల చొప్పున కేటాయించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని,రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం అందజేస్తు,200యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూరు నియోజకవర్గ పరిధిలో 2తెలంగాణ పబ్లిక్ స్కూల్స్,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.200కోట్ల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు,మురుగునీటి వ్యవస్థ పనులు చేపట్టినట్లు తెలిపారు.100కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ 2.0పథకం ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు నీటి ట్యాంకులు,పైపులైన్ల ఏర్పాటు పనులు చేపట్టినట్లు తెలిపారు.46కోట్ల రూపాయల వ్యయంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,వృత్తి విద్య కోర్సులు అందించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయడంతో పాటు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చెన్నూరులో నీటి వనరుల ఏర్పాటుకు 40కోట్ల రూపాయలతో ప్రత్యామ్నాయ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వైద్య రంగ బలోపేతం దిశగా కృషి చేస్తు ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని,23మంది వైద్యులను నియమించి చెన్నూరులో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని,మందమర్రి ప్రాంతంలో 50పడకల ఆసుపత్రి పున:ప్రారంభానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.సింగరేణి సంస్థను లాభాల బాటలోకి తీసుకువచ్చి11వేల కోట్ల రూపాయల లాభాన్ని సాధించినట్లు తెలిపారు.ఇసుక మాఫియా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని,సిసి కెమెరాలు,వే బ్రిడ్జిల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.ఆల్గాం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు,మూత్రశాలలు,విద్యుత్,ఇతర మరమ్మత్తు పనులపై అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,జిల్లాలో మాదక ద్రవ్యాలు,గంజాయి విక్రయాలపై పోలీసు శాఖ అధికారులు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## మాగనూర్ లో విత్తన మేళా



నారాయణపేట జూన్ 23: లోకల్ గైడ్ :మాగనూరు మండల కేంద్రంలో సోమవారంరైతు వేదికల లో విత్తనాల మేళలు ప్రారంబించారు.మాగనూరు మండల కేంద్రంలో ని రైతు వేదిక లో వ్యవసాయ విత్తన మేళాల ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో భాగంగా రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ గౌడ్,పిఎసిఎస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల ఆనంద్ గౌడ్,బిజెపి మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డి, మాగనూర్ మాజీ సర్పంచ్ రాజు, అగ్రికల్చర్ సిబ్బంది పవన్ కుమార్, రాధిక , రైతులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో

## నాణ్యమైన విత్తనాలు -- అధిక దిగుబడులే లక్ష్యం

### సరైన విత్తనం -- అధిక దిగుబడులకు బాట: సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



కరకగూడెం : లోకల్ గైడ్ : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి అధిక దిగుబడులు సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల సర్పంచ్ బాడిష పార్వతి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించి పంటల ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సలహాలను పాటిస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం విత్తన మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులు, సాగు విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, బట్టుపల్లి ఉపసర్పంచ్ ఇర్రి వెంకన్న, మాజీ రేగళ్ల ఉపసర్పంచ్ బాడిష లక్ష్మీనారాయణ, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టియువి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కేశెట్టి సంతోష్ కుమార్



బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని సజీవంగా నిలబెట్టి,ఉద్యమకారుల హక్కులు,గౌరవం,సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కమిటీ కీలక నియామకాలను చేపట్టింది.ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా తాండూర్‌కు చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,సామాజిక సేవకుడు కేశెట్టి సంతోష్ కుమార్‌ను టియువి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తు రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ విషయాన్ని మండల అధ్యక్షుడు నిరంజన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం,గౌరవ పరిరక్షణ,ఉద్యమ చరిత్రను భావితరాలకు చేరవేయడం,ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆయన నియామకాన్ని స్వాగతిస్తు మండల అధ్యక్షుడు నిరంజన్ రావు,రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ వేదిక అధ్యక్షుడు మాసాడి శ్రీరాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దిబోయిన అర్జున్,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోడ సతీష్ హర్షం వ్యక్తం చేశారు.ఉద్యమం పట్ల అంకితభావం,సామాజిక సేవలో విశిష్ట సేవలు అందిస్తున్న ఆయన నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ విలువలను కాపాడుతు ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీయూవీకి ఆయన నియామకం మరింత బలం చేకూర్చునుందని పలువురు ఉద్యమకారులు అభిప్రాయపడ్డారు.

## రఘునాథపాలెం గిరిజన గ్రామాలకు రూ.110 కోట్లు ఇవ్వండి



లోకల్ గైడ్ ' ఖమ్మం'కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖరద నీటి కాలువల నిర్మాణానికి నిధుల కోసం విజ్ఞప్తి37 పంచాయతీల్లో 28 ఏజెన్సీ, గిరిజన గ్రామాలుశివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖఖమ్మంఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీలకు వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం కోసం రూ.110 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. సోమవారం రాసిన ఈ లేఖలో మండలంలోని డ్రైనేజీ సమస్యలను మంత్రి వివరించారు.మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 28 ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో సరైన వరద నీటి కాలువలు లేక ఈ గ్రామాలు తీవ్ర నీటి నిల్వ, పారిశుధ్య సమస్యలను ఎదుర్కొంటున్నాయని, గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులకు రూ.110 కోట్లు అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తన నియోజకవర్గ పరిధిలోని ఈ గిరిజన ప్రాంతాలకు సరిపడా స్థానిక వనరులు లేనందున, గ్రామీణాభివృద్ధి లేదా గిరిజన ప్రాంత అభివృద్ధి పథకాల ద్వారా నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని తుమ్మల కోరారు.ప్రతిపాదిత పనులు ఈ గిరిజన ప్రాంతాల్లో పారిశుధ్యం, ప్రజారోగ్యం, జీవన పరిస్థితులు, మొత్తం మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. డీపీఆర్‌తో పాటు గ్రామ పంచాయతీల జాబితాను లేఖకు జతచేస్తూ, నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించాలని కేంద్ర మంత్రిని ఆయన అభ్యర్థించారు.

# ఐదేళ్లుగా ఆ పని నేనే చేసుకుంటున్నాను.. ఒక్కసారి కూడా సెలూన్‌కు వెళ్లలేదు...



నటి శ్రుతి హాసన్ తన ఫ్యాషన్, జీవనశైలితో ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తారు. తాజాగా ఆమె తన జుట్టు సంరక్షణ గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. గత ఐదేళ్లుగా తాను కనీసం హెయిర్ సెలూన్‌కు కూడా వెళ్లలేదని, తన జుట్టును తానే కత్తిరించుకోవడంతో పాటు అవసరమైన ట్రీట్‌మెంట్ కూడా ఇంట్లోనే చేసుకుంటానని వెల్లడించారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించిన శ్రుతి, 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు ఈ సమాధానం ఇచ్చారు. మీ పొడవైన, నల్లని జుట్టు సౌందర్య రహస్యం ఏంటి? సెలూన్‌కు ఎంత తరచుగా వెళ్తారు? అని అడగ్గా, శ్రుతి ఏమాత్రం దాచుకోకుండా సమాధానమిచ్చారు. "నేను సెలూన్‌కు వెళ్లి దాదాపు ఐదేళ్లయింది. చివరిసారిగా 2017లో నా జుట్టుకు రంగు వేశాను. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి హెయిర్ కలర్ ఉపయోగించలేదు. నా జుట్టును నేనే కత్తిరించుకుంటాను, ట్రీట్‌మెంట్ కూడా నేనే చేసుకుంటాను" అని ఆమె స్పష్టం చేశారు. గ్లామర్ ప్రపంచంలో



సెలబ్రిటీలు ఎప్పుడూ తమ బ్యూటీషియన్లు, హెయిర్ స్టైలిస్టులతో బిజీగా ఉంటారు. అలాంటిది 'సలార్' వంటి భారీ చిత్రాల్లో నటించిన శ్రుతి... ఏడేళ్లుగా హెయిర్ డైకి, ఐదేళ్లుగా సెలూన్‌కు దూరంగా ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కొందరు అభిమానులు ఆమె నిజాయతీని మెచ్చుకోగా, మరికొందరు ఇంత బిజీగా ఉండి కూడా ప్రొఫెషనల్స్ సహాయం లేకుండా ఎలా మేనేజ్ చేస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, శ్రుతి నిర్ణయం వెనుక కేవలం సౌలభ్యం మాత్రమే కాదు, ఒక బలమైన ఫిలాసఫీ కూడా ఉంది. ఆమె ఎప్పటినుంచో స్వీయ సంరక్షణ, మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడుతూ ఉంటారు. తన ఫ్యాషన్, సంగీతం, ఫిట్‌నెస్ ఇలా ప్రతి విషయంలోనూ ఇతరుల ఆమోదం కన్నా తన సహజత్వానికే ప్రాధాన్యం ఇస్తారు. రసాయనాలతో కూడిన ట్రీట్‌మెంట్లు, సెలూన్లకు దూరంగా ఉండటం కూడా ఆమె జీవనశైలిలో భాగమే. సెలబ్రిటీల బ్యూటీ రొటీన్లు చాలా ఖరీదైనవి, సామాన్యులకు అందుబాటులో ఉండవనే అభిప్రాయం ఉంది. కానీ, శ్రుతి హాసన్ ఐదేళ్లుగా సెలూన్‌కు వెళ్లకుండానే అందమైన జుట్టును కాపాడుకోవడం ద్వారా ఒక కొత్త సందేశాన్ని ఇచ్చారు. మంచి జుట్టు కోసం ఖరీదైన ఉత్పత్తులు, నిపుణుల బృందం అవసరం లేదని, క్రమశిక్షణతో కూడిన సంరక్షణ ఉంటే చాలని ఆమె నిరూపించారు. గతంలో కూడా అభిమానుల కోసం తాను ఇంట్లో తయారుచేసుకునే హెయిర్ ఆయిల్ రెసిపీని ఆమె పంచుకున్న విషయం తెలిసిందే.





# వృషకర్మ రిలీజ్ డేట్.. నాగచైతన్య అప్డేట్!

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య చేస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు విడుదల కాబోతోంది? అనే విషయాలపై చైతన్య స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా బడ్జెట్ నుంచి విలన్ వరకు అన్నీ ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని విశేషాలు చూద్దాం..

షూటింగ్ క్లైమాక్స్‌కు - చైతన్య ఖుషి: నాగచైతన్య తన కెరీర్‌లో ముందెన్నడూ చేయని ఒక విభిన్నమైన రోల్‌లో ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తాజాగా మీడియా ఇంటరాక్షన్‌లో చైతూ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. ఇక ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయిందని, కేవలం 15 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఆ కొద్ది భాగాన్ని కూడా చకచకా పూర్తి చేసి, ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. అవుట్‌పుట్ చూశాక చైతన్య ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం.

చైతూ కెరీర్‌లోనే భారీ బడ్జెట్: ఈ సినిమాను నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఏకంగా 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. నాగచైతన్య మార్కెట్ దృష్ట్యా ఇది చాలా పెద్ద రిస్క్ అయినప్పటికీ, కథ మీద ఉన్న నమ్మకంతో మేకర్స్ ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఇక ఈ ప్యాన్-ఇండియా చిత్రానికి సుకుమార్ రైటింగ్స్ కూడా సహకారం అందిస్తుండటం సినిమాపై క్రేజ్‌ను డబుల్ చేసింది. 'వృషకర్మ'లో విజువల్స్ మరియు మిస్టరీ ఎలిమెంట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

క్రేజీ కాస్టింగ్ - మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ: సినిమాలో నాగచైతన్యకు జోడీగా టాలెంటెడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తోంది. అయితే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నది ఎవరంటే లాపతా లేడీస్ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్పర్ష్ శ్రీవాస్తవ. ఈ సినిమాలో ఆయన విలన్ ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతున్నారు. హీరో, విలన్ మధ్య జరిగే మైండ్ గేమ్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ మిస్టికల్ అడ్వెంచర్‌కు ప్రాణం పోయనుంది.

### అక్కినేని ఫ్యాన్స్‌కు పండగే:

చివరగా, 'వృషకర్మ' సినిమాతో నాగచైతన్య తన బాక్సాఫీస్ సత్తా చాటుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. కార్తీక్ దండు 'విరూపాక్ష'తో ఎలాగైతే థ్రిల్ చేశారో, అంతకు మించి ఈ సినిమాలో మ్యాజిక్ ఉండబోతోందని సమాచారం. ఇక షూటింగ్ పూర్తయిన వెంటనే గ్రాండ్ లెవల్‌లో ప్రమోషన్స్ ప్రారంభించి, విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 120 కోట్ల భారీ బడ్జెట్, మిస్టికల్ కథాంశం వెరసి ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చైతన్యకు ఒక విజువల్ పరంగా సాలిడ్ హిట్ దక్కుతుందని ఆశిద్దాం.

# గ్లామర్ లోకంలో డాక్టర్ శ్రీలీల!



తెలుగు నటి శ్రీలీల డ్యాన్స్‌లు, నటనతోనే కాదు. చదువు పట్ల తనకున్నఅంకితభావంతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం హీరోయిన్లలో అరుదైన విషయం. నటిగా కొనసాగుతూ డాక్టర్ల లాంటి పెద్ద చదువును పూర్తి చేయడం అంటే ఆషామాషీ కాదు. రెండు రంగాలపై ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. మరి వీటిని శ్రీలీల ఎలా బ్యాలెన్స్ చేస్తుంది? అంటే సినిమా షూటింగులు - మెడికల్ చదువులను మేనేజ్ చేయడం ఎలా సాధ్యమని అడిగితే ఆసక్తికర సమాధానం చెప్పింది. దీనికి అచంచలమైన సంకల్పం ఓపిక ఎంతో అవసరం. ఒక్కోసారి పరిస్థితులు క్లిష్టంగా మారతాయి. ఏమీ అర్థం కానట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు సహనంతో నిరణజ్ఞాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంత ఇష్టమున్నా? ఒకేసారి రెండింటిలో కొనసాగి ఇబ్బంది పడటం అవసరమా? అనిపిస్తుంది. కానీ మనసు ప్రశాంతంగా ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ఏదైనా సాధించొచ్చు అంటుంది. వైద్య వృత్తిపై ఉన్న ఇష్టం, ఆ సబ్జెక్టుపై ఉన్న మక్కువ తనను ముందుకు నడిపించాయంది. పని ఒత్తిడిలో కూడా మనసును ఒక విషయం నుండి మరొక విషయానికి మార్చుకోగలగడం తన విజయ రహస్యంగా తెలిపింది. శ్రీలీల మామ్ కు, తాతయ్యకు ఇచ్చిన మాట కోసం ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఎంతో శ్రమించింది. షూటింగ్ బ్రేక్స్‌లో కారవాన్‌లో కూర్చుని చదువుకునేది. సెట్స్‌లో ఉన్నప్పుడు కూడా మెడికల్ పుస్తకాలను వెంట ఉంచుకో వడం అలవాటుగా మార్చుకుంది. ముంబైలోని డి.వై. పాటిల్ యూనివర్సిటీ నుండి ఇటీవల పట్టా పొందిన సమయంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారంటే? ఆ డిగ్రీ వెనుక ఎంతటి కష్టం ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తన తల్లి స్పెషలైజేషన్ అయిన గైనకాలజీలో ఆమె మంచి మార్కులు సాధించడం విశేషం. శ్రీలీల తల్లి స్వర్ణలత వృత్తిరీత్యా గైనకాలజిస్ట్. తల్లిని చూస్తూ పెరగడం వల్లే తనకు కూడా వైద్య వృత్తిపై గౌరవం ఏర్పడిందని శ్రీలీల చెబుతుంది. స్టార్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా? తన ప్రాథమిక బాధ్యత చదువేనని ఆమె ఎప్పుడూ నమ్ముతుంది. సినిమా సెట్స్‌లో లైట్ల వెలుతురులో గడుపుతూనే, రాత్రిపూట దీపం వెలుగులో మెడికల్ టెక్స్ట్ బుక్స్‌తో కుస్తీ పట్టడం ఆమె దైనందిన జీవితంలో భాగమైపోయింది. ఒకే సమయంలో రెండు విభిన్నమైన కష్టతరమైన రంగాల్లో రాణించడం అనేది నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. నటనపై ఫ్యాషన్ ఉన్నా? విద్యను నిర్లక్ష్యం చేయకుండా రెండు లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీలీల నిరూపించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఆమె ప్రస్థానం చూస్తే అర్థమవుతుంది. గ్లామర్ రంగంలో ఉన్నవారికి చదువు అబ్బదు అనే పాతకాలపు ఆలోచనలను శ్రీలీల పటాపంచలు చేసింది. కేవలం అందం మాత్రమే కాదు. మెదడుకు కూడా పదును పెట్టాలని నిరూపించింది. రోగులకు సేవ చేస్తూనే, మరోవైపు ప్రేక్షకులను అలరించనుంది.

# బన్నీ ఫ్యాన్స్‌కు టెస్ట్ టైమ్.. రాకా కోసం ఇంకా ఎంత వెయిట్?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ రాకా చుట్టూ తాజా బజ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొదట 2027 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా, ఇప్పుడు ఆ టైమ్‌లైన్‌ను మిస్ అయ్యే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా రిలీజ్ డిసెంబర్ 2027 లేదా సంక్రాంతి 2028కు షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై రిలీజ్ వాయిదా వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తితో పాటు కొంత ఆందోళనను కూడా పెంచుతున్నాయ్" 2027 ఏప్రిల్ వరకు రాకా షెడ్యూల్స్ ఈ ఊహాగానాలకు కారణంగా మారింది ముంబై షూటింగ్ నుంచి బయటకు వచ్చిన ఓ చిన్న క్లూ. చిత్ర యూనిట్ ఉపయోగిస్తున్న ఐడెంటిటీ ట్యాగ్‌పై ఉన్న వివరాల ప్రకారం, షూటింగ్ షెడ్యూల్ ఏప్రిల్ 2027 వరకూ కొనసాగవచ్చని సంకేతాలు కనిపించాయి. సాధారణంగా పెద్ద సినిమాలకు లాంగ్ షెడ్యూల్స్ ఉండటం కొత్త విషయం కాదు. కానీ రాకా విషయంలో ఈ స్థాయి లాంగ్ షూటింగ్ ఎందుకు అవసరమైంది అన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. డైరెక్టర్ అట్లీ తన స్టైల్‌కు తగ్గట్టుగా ప్రతి సీన్‌ను గ్రాండియర్‌గా ప్లాన్ చేస్తున్నారనే టాక్ ఉంది. రాకా హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా ఇక ఈ ఆలస్యానికి మరో కీలక కారణంగా చెప్పబడుతున్నది భారీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన పలువురు టెక్నీషియన్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఈ సినిమా, పోస్ట్ ప్రొడక్షన్‌కే ఎనిమిది నెలల కంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉందని ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే, రాకా కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫ్యాన్స్ మిక్స్డ్ రియాక్షన్స్ అయితే ఈ భారీ స్కేల్ ఒకవైపు హైప్‌ను పెంచుతుండగా, మరోవైపు వెయిటింగ్ టైమ్ కూడా పెరుగుతోంది. కాగా ఈ విషయంలో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రియాక్షన్ మిక్స్‌డ్‌గా ఉంది. మంచి క్వాలిటీ కోసం ఎంతైనా వెయిట్ చేస్తామని ఓ వర్గం చెబుతుండగా, ఇంకా ఎంత కాలం వెయిట్ చేయాలంటూ మరో వర్గం ప్రశ్నిస్తోంది. అల్లు అర్జున్ ఫ్యాన్ బేస్ లో మాత్రం ఈ ప్రాజెక్ట్‌పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతూనే ఉంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న రాకా గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తోందని స్పష్టమవుతోంది. అందుకే మేకర్స్ రిలీజ్ టైమింగ్ విషయంలో కూడా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి 2028 సీజన్‌ను టార్గెట్ చేస్తే, భారీ బాక్సాఫీస్ రన్ సాధించే అవకాశం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, ఇతర స్టార్ సినిమాలతో క్లాష్ ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తికర అంశంగా మారింది. మొత్తానికి, భారీ అంచనాలు, విస్తృతమైన నిర్మాణ ప్రక్రియ, హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వర్క్ అన్నీ కలిపి రాకాను ఒక లాంగ్ గెస్టేషన్ ప్రాజెక్ట్‌గా మార్చుతున్నాయి.




# త్రిష కృష్ణన్ 100 కోట్ల సామ్రాజ్యం 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో అరుదైన మైలురాయి!



దక్షిణాది సినీ పరిశ్రమలో -ఎవర్ గ్రీన్ క్వీన్-గా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో కేవలం నటిగానే కాకుండా ఒక బ్రాండ్‌గా ఎదిగారు. ప్రస్తుతం త్రిష నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్ల రూపాయలకు చేరుకోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 1999లో -జోడి- చిత్రంతో సహాయ నటిగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష.. నేటికీ అగ్ర కథానాయికగా కొనసాగుతూ తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఒక నటిగా ఇన్ని దశాబ్దాల పాటు తన క్రేజ్‌ను కాపాడుకుంటూ ఆర్థికంగా ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడం ఆమె పట్టుదలకు నిదర్శనం. త్రిష ఆదాయ వనరులను పరిశీలిస్తే.. ఒక్కో సినిమాకు సుమారు 3 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. -పొన్నియిన్ సెల్వన్- వంటి భారీ విజయాల తర్వాత డిమాండ్ మరింత పెరిగింది. సినిమాలతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రకటనల ద్వారా కూడా ఆమె భారీగానే ఆర్జిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. స్థిరమైన ఆదాయాన్ని గడించారు. ఈ సంపాదనను తెలివిగా వివిధ రంగాల్లో పెట్టుబడిగా మలిచారు. త్రిష ఆస్తిపాస్తుల్లో ప్రధానమైనవి హైదరాబాద్ - చెన్నైలలోని విలాసవంతమైన నివాసాలు. ముఖ్యంగా చెన్నైలోని ఆమె సొంత ఇల్లు అత్యంత ఖరీదైన ఇంటీరియర్స్‌తో సకల సౌకర్యాలతో కూడి ఉంది. దీని విలువ దాదాపు 10 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. ఇవే కాకుండా.. రియల్ ఎస్టేట్ రంగంలో కూడా భారీగా పెట్టుబడులు ఉన్నాయి. పలు నగరాల్లో విలువైన భూములు - వాణిజ్య సముదాయాల్లో భాగస్వామ్యం ఉండటం త్రిష ఆర్థిక భవిష్యత్తుకు మరింత భరోసాగా నిలిచాయి. విలాసవంతమైన జీవనశైలికి మారుపేరైన త్రిషకు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. గ్యారేజీలో బిఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, రేంజ్ రోవర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. కేవలం భౌతిక సంపాదనే కాకుండా..జంతు సంరక్షణ .. పలు సేవా కార్యక్రమాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ సమాజం విషయంలో తన బాధ్యతను చాటుకుంటున్నారు. త్రిష లైఫ్ స్టైల్ నేటి తరం యువ నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోంది. వృత్తిపరమైన ఒడిదుడుకులు ఎదురైనా.. వ్యక్తిగత జీవితంలో ఎన్ని విమర్శలు వచ్చినా కుంగిపోకుండా తన కెరీర్‌ను విజయవంతంగా మలుచుకున్న త్రిష ప్రయాణం స్ఫూర్తిదాయకం. 40 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీనిస్తూ..మరోవైపు వంద కోట్ల ఆస్తిని కూడబెట్టడం చూస్తుటే.. త్రిష వృత్తి గతంగా చూపే అంకితభావానికి ప్రతిఫలం.



Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed at VASANTHA SREENIVASULA REDDY, & Published atirk : 41/1077, SANKARAPURAM, KADAPA, Y.S.R., ANDHRA PRADESH - 516002, APTEL/25/A0282,Published by D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343. CELL:9494741301.9494741301

## 8 మంది రెబెల్ ఎమ్మెల్యేలపై వేటు వేసిన మమతా బెనర్జీ

**మమతా బెనర్జీ స్థానంలో పార్టీ కొత్త అధ్యక్షుడిని ప్రకటించిన రెబెల్ వర్గం**

**మరుసటి రోజే 8 మంది కీలక నేతలపై వేటు వేసిన మమత**

**టీఎంసీలో తార స్థాయికి చేరిన అంతర్గత పోరు**



తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు తార స్థాయికి చేరింది. 1998లో పార్టీని స్థాపించి, దశాబ్దాలుగా ఏకఛత్రాధిపత్యంగా నడిపిస్తున్న అధినేత్రి మమతా బెనర్జీ స్థానంలో కొత్త అధ్యక్షుడిని ప్రకటిస్తూ రెబల్ వర్గం సంచలన నిర్ణయం తీసుకుంది. దీనికి రివర్స్ కౌంటర్‌గా మమతా బెనర్జీ 8 మంది రెబల్ ఎమ్మెల్యేలపై వేటు వేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ తన మాజీ రైట్ హ్యాండ్, మాజీ మంత్రి ఫిర్హాద్ హకీమ్‌తో పాటు మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలను పార్టీ నుంచి మమత శాశ్వతంగా బహిష్కరించారు. బహిష్కరణకు గురైన వారిలో ఫిర్హాద్ హకీమ్, జావేద్ అహ్మద్ ఖాన్, అరూప్ రాయ్ (రెబల్స్ ప్రకటించిన కొత్త ప్రెసిడెంట్), రథిన్ ఘోష్, బిప్లబ్ మిత్ర, సబీనా యాస్మిన్, స్నేహాశిష్ చక్రవర్తి, మాజీ మంత్రి అరూప్ బిశ్వాస్ ఉన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మొత్తం ఉన్న టీఎంసీ ఎమ్మెల్యేల్లో మెజారిటీ నేతలు తమవైపే ఉన్నారని తిరుగుబాటు వర్గం చెబుతోంది. మొత్తం 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 60 మంది సపోర్ట్ తమకే ఉందని రెబల్స్ ప్రకటించారు. ఇప్పటికే 28 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీల్లో 20 మంది ఎంపీలు గ్రూప్‌గా విడిపోయి.. 'నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో విలీనమైన తరుణంలో... మెజారిటీ ఎమ్మెల్యేలు తిరగబడటం మమతా బెనర్జీ పార్టీ మనుగడకే ముప్పుగా మారింది.

## వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం: నారా లోకేశ్

**క్వారీల్లో వడ్డెరలకు 33 శాతం కేటాయిస్తామని యువగళం సమయంలో లోకేశ్ హామీ**

**వడ్డెరలకు 33 శాతం కేటాయిస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం**

**తమది చేతల ప్రభుత్వం అన్న లోకేశ్**



వడ్డెర సామాజికవర్గానికి క్వారీల్లో 33 శాతం వాటా కేటాయించాలని యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డెరలకు 33 శాతం వాటా కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఆ సమయంలో వడ్డెర సోదరులు తమ కులవృత్తిని కొనసాగించడానికి క్వారీలు కేటాయించాలని నన్ను కోరారు. ఆనాడు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో జారీ చేశాం" అని తెలిపారు. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వడ్డెర సంఘాల నేతలు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ కులవృత్తికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు వారు మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## దేశంలో 109 కోట్లు దాటిన ఇంటర్నెట్ యూజర్లు.. లైసెన్స్ ఫీజు రూపంలో వేల కోట్ల ఆదాయం

## టెలికాం రంగంపై కీలక నివేదిక విడుదల చేసిన ట్రాయ్

**గణనీయంగా పెరిగిన బ్రాడ్‌బ్యాండ్, వైర్‌లెస్ వినియోగదారులు**

**ఒక్కో వినియోగదారుడిపై సగటు ఆదాయం రూ.196కి పెరుగుదల**

**ప్రభుత్వానికి లైసెన్స్ ఫీజు రూపంలో రూ.6,936 కోట్ల ఆదాయం**




భారత టెలికాం రంగం అప్రతిహత వృద్ధిని కొనసాగిస్తోంది. దేశంలో ఇంటర్నెట్, టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 మార్చి నాటికి దేశంలో మొత్తం ఇంటర్నెట్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 109.27 కోట్లకు చేరింది. 2025 డిసెంబర్ చివరి నాటికి ఈ సంఖ్య 102.86 కోట్లుగా ఉండగా, కేవలం మూడు నెలల్లోనే 6.24 శాతం వృద్ధి నమోదైంది. ట్రాయ్ నివేదిక ప్రకారం.. మొత్తం ఇంటర్నెట్ వినియోగదారులలో 104.62 కోట్ల మంది వైర్‌లెస్ (మొబైల్) ద్వారా, 4.65 కోట్ల మంది వైర్డ్ కనెక్షన్ల ద్వారా ఇంటర్నెట్ సేవలు పొందుతున్నారు. వీరిలో బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య 106.58 కోట్లుగా ఉండగా, న్యారోబ్యాండ్ (56 కేబీపీఎస్ కంటే తక్కువ వేగం) సబ్‌స్క్రైబర్లు 2.69 కోట్లుగా ఉన్నారు. త్రైమాసిక ప్రాతిపదికన బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల బేస్ 5.81 శాతం పెరగడం విశేషం. ఇంటర్నెట్‌తో పాటు మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య కూడా 133.05 కోట్లకు పెరిగింది. దీంతో దేశవ్యాప్తంగా టెలి-డెన్సిటీ (ప్రతి 100 మందికి ఉన్న ఫోన్ కనెక్షన్లు) గత త్రైమాసికంలోని 91.74 శాతం నుంచి 93.26 శాతానికి మెరుగుపడింది. వైర్‌లైన్ టెలి-డెన్సిటీ సైతం 3.33 శాతం నుంచి 3.38 శాతానికి పెరిగింది. వినియోగదారుల నుంచి వచ్చే సగటు నెలవారీ ఆదాయం (ఏఆర్‌పీయూ) కూడా టెలికాం సంస్థలకు సానుకూలంగా ఉంది. వైర్‌లెస్ సేవలకు సంబంధించి ఏఆర్‌పీయూ 0.76 శాతం పెరిగి రూ.196.04కి చేరింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఇది 7.15 శాతం పెరుగుదల. అదేవిధంగా, వినియోగ సమయం (ఎంఓయూ) కూడా స్వల్పంగా పెరిగి నెలకు సగటున 1,017 నిమిషాలకు చేరింది. టెలికాం రంగం వృద్ధి ప్రభుత్వ ఆదాయానికి కూడా ఊతమిచ్చింది. 2026 మార్చితో ముగిసిన త్రైమాసికంలో టెలికాం కంపెనీల నుంచి లైసెన్స్ ఫీజు (ఎల్ఎఫ్) రూపంలో ప్రభుత్వానికి రూ.6,936 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు త్రైమాసికంలో ఇది రూ.6,733 కోట్లుగా ఉంది. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన 917 ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెళ్లు దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్నాయని కూడా ట్రాయ్ తన నివేదికలో పేర్కొంది.

# నేడు కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ స్థలానికి అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యటన

**భూసేకరణ ప్రక్రియకు తొలి అడుగు**

**ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో సర్వే, భూసేకరణ అంశాలపై సమీక్ష**

**సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, లోకల్ గైడ్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని కేపీ లక్ష్మీదేవిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు



సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించనున్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా భూసేకరణ, సర్వే ప్రక్రియ, ముంపు ప్రాంతాల గుర్తింపు, కాల్వల నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు సమాచారం.

### 5,300 ఎకరాల భూసేకరణకు సన్నాహాలు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన చివరి దశగా భావిస్తున్న కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 5,300 ఎకరాల భూమి అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో అధిక భాగం రిజర్వాయర్ ముంపు ప్రాంతానికి, మిగిలిన భూమి 197 కిలోమీటర్ల ప్రధాన గ్రావిటీ కాల్వల నిర్మాణానికి వినియోగించనున్నారు.ప్రాజెక్టు కోసం సేకరించే భూమిలో దాదాపు 4,100 నుంచి 4,300 ఎకరాలు ప్రైవేటు పట్టా భూములు కాగా, మిగిలిన 1,000 నుంచి 1,200 ఎకరాలు ప్రభుత్వ, అసైన్డ్ భూములుగా ఉన్నట్లు తెలుస్తోంది.

### ఏయే గ్రామాలు ప్రభావితమవుతాయి?

ప్రాథమిక సమాచారం ప్రకారం వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని సయ్యద్‌పల్లి, రావులపల్లి, చాకలి తండా గ్రామాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని పద్మారం, రంజాతండా, భోయగూడ, పెద్ద ఎల్కిచర్ల తదితర గ్రామాల భూములు ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.భూసేకరణ కోసం వచ్చే అధికారులు ఆయా గ్రామాల ప్రజలతో చర్చించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకోనున్నారు. ప్రభావిత రైతులకు ప్రభుత్వం కల్పించే నష్టపరిహారం, పునరావాస చర్యలపై కూడా వివరించే అవకాశం ఉంది.

### సాగుకు ఉపయోగపడే భూములపై ప్రత్యేక దృష్టి

ప్రాజెక్టు నిర్మాణంలో సాగుకు అనువైన సారవంతమైన భూములను వీలైనంత వరకు మినహాయించి, ఖాళీ భూములు లేదా ప్రత్యామ్నాయ ప్రాంతాలను ఎంపిక చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. అయితే భూసేకరణకు గ్రామీణ ప్రజలు ఎంత మేర సహకరిస్తారన్న అంశం కూడా చర్చనీయాంశంగా మారింది.

### ప్రాజెక్టు పూర్తైతే భారీ ప్రయోజనాలు

మొత్తం 2.80 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మితమవుతున్న కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తయితే మహబూబ్‌నగర్, నారాయణపేట, రంగారెడ్డి, వికారాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతాలకు కూడా సాగు, తాగునీటి అవసరాలు తీరనున్నాయి.సముద్ర మట్టానికి 670 మీటర్లకు పైగా ఎత్తులో నిర్మిస్తున్న ఈ రిజర్వాయర్‌కు నీరు చేరిన తర్వాత గురుత్వాకర్షణ శక్తి (గ్రావిటీ) ద్వారానే వందల కిలోమీటర్ల మేర నీటి పంపిణీ జరగడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకతగా నిలుస్తోంది.

### రైతుల్లో ఆశలు... ఆందోళనలు

ఒకవైపు ప్రాజెక్టు పూర్తైతే వెనుకబడిన ఉమ్మడి పాలమూరు ప్రాంతం పచ్చని పంటలతో కళకళలాడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతుండగా, మరోవైపు భూములు కోల్పోతున్న రైతుల్లో పరిహారం, పునరావాసంపై ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా జరిగి, రైతులకు న్యాయం జరిగితేనే ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో ప్రజల మద్దతు లభించే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రాజెక్టు ముఖ్యాంశాలు

ప్రాజెక్టు పేరు : కేపీ లక్ష్మీదేవిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పథకం : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిల్వ సామర్థ్యం : 2.80 టీఎంసీలు భూసేకరణ : సుమారు 5,300 ఎకరాలు ఎత్తు : 670 మీటర్లకు పైగా ప్రధాన గ్రావిటీ కాల్వ : 197 కి.మీ. లబ్ధి పొందే ప్రాంతాలు : మహబూబ్‌నగర్, నారాయణపేట, రంగారెడ్డి, వికారాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ, హైదరాబాద్

### హైలైట్

కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే దక్షిణ తెలంగాణలో దాదాపు 4.97 లక్షల హెక్టార్లకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

# రుతుపవనాల దగా?

ఒక్కోసారి కష్టాలు కూడబలుక్కుని వస్తాయంటారు. అసలే అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ యుద్ధాలతో ఏటికి ఎదురీదుతున్న ప్రపంచంపై ఈసారి ప్రకృతి కూడా పగబట్టినట్టు కనబడుతోంది. రాగల కాలంలో వాతావరణ పరిస్థితుల గురించి భారత వాతావరణ విభాగం(ఐఎండీ), ప్రపంచ వాతావరణ శాస్త్రవేత్తలు ప్రకటించిన అంచనాలు భయపెడుతున్నాయి. భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్ర జలాల్లో అత్యంత తీవ్రమైన ఎల్ నినో ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ఉష్ణోగ్రతలు భారీగా పెరగటంతోపాటు అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని ప్రపంచ వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించగా, మన దేశంలో రుతుపవనాలు బలహీనపడి సాధారణంకన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ ప్రకటించింది. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ సైతం ఇదేవిధంగా చెబుతోంది. వైద్య పరిభాష మాదిరే వాతావరణానికి సంబంధించిన పరిభాష కూడా సామాన్యులకు కొరుకుడు పడదు. 'సాధారణంకన్నా తక్కువ' వర్షపాతం ఉంటుందంటే-- తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడతాయని. మన దేశంలో 60 శాతంమంది రైతులు ఖరీఫ్ సీజన్‌లో పూర్తిగా రుతుపవనాల వర్షాలపైనే ఆధారపడతారు. శాస్త్రవేత్తల అంచనా నిజమైతే ఇప్పటికే అనేకచోట్ల వడగళ్లుపడి, వర్షాలు కురిసి నష్టపోయిన రైతులకు ఇది సహజంగానే గోరుచుట్టుపై రోకటి పోటువంటి దవుతుంది. ఒకప్పుడు 'వాన రాకడ... ప్రాణం పోకడ' ఎవరికీ తెలియదనేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. కనీసం మూడురోజులముందే వాన ఎక్కడెక్కడ పడే అవకాశం ఉన్నదో, దాని తీవ్రత ఎలావుంటుందో అంచనా వేస్తున్నారు. తుపాన్లు, ఉప్పెనలు, సునామీలు వంటివి ముందస్తుగా పసిగట్టి వాటివల్ల కలిగే నష్టాన్ని కనిష్ఠ స్థాయికి ఉంచగలుగుతున్నారు. అలాగని అన్నీ కచ్చితంగా చెప్పటం ఇంకా సాధ్యపడటం లేదు. ప్రకృతిని అంచనా వేయటం జూదంలాంటిది. అది అర్థమైనట్టే కనబడుతుంది. తీరా కొన్ని సందర్భాల్లో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తుంది. అలాగని ఏమరుపాటుతో ఉంటే ముంచేస్తుంది. అందుకే సమస్యలొస్తాయన్న అంచనాలతో ముందస్తు చర్యలు ఎప్పుడూ తప్పనిసరవుతాయి. అయితే ప్రస్తుత అంచనాలు ప్రాథమికమైనవి. వచ్చే నెలాఖరు నాటికి మరికొంత స్పష్టత వస్తుంది. ఎల్ నినో ఏర్పడటానికీ, రుతుపవనాలు బలహీనపడటానికీ మధ్య బలమైన సంబంధం ఉంది. గత 70 ఏళ్లలో 17 సార్లు ఎల్ నినో ఏర్పడితే అయిదుసార్లు సాధారణం లేదా అంతకన్నా ఎక్కువ వర్షాలు కురిశాయి. మిగిలిన సంవత్సరాల్లో తక్కువ వర్షపాతమే నమోదైంది. గ్రామీణ భారతంలో మెజారిటీ ప్రజానీకం వ్యవసా యంపై ఆధారపడతారు. అందువల్లే వర్షాలుపడక కరువుకాటకాలు ఏర్పడితే దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌వంటి ఒకటి రెండు రాష్ట్రాల్లో వానలు లేకపోవడం లేదా అకాల వర్షాలు పడటం కారణంగా పంటలు దెబ్బతిన్నాయిగానీ... దేశవ్యాప్తంగా గత రెండేళ్లుగా వర్షపాతం బాగానే ఉంది. సాగు దిగుబడి పెరిగింది. ఆహార ధరలు అదుపులో ఉన్నాయి. అందువల్లే రిజర్వ్‌బ్యాంకు వడ్డీరేట్లు తగ్గించింది. కానీ ఇదంతా తారుమారైతే ఆహార ద్రవ్యోల్బణం పెరిగి, వడ్డీరేట్లు మళ్లీ పైపైకి పోతాయి. నిజానికి ఇరాన్ యుద్ధంవల్ల ఇప్పటికే ఆ పరిస్థితి ఉంది. మన దేశానికి సంబంధించి కేవలం ఎల్ నినో ఒక్కటే నిర్ణాయక శక్తి కాదు. హిందూమహాసముద్రంలో పశ్చిమ(ఆఫ్రికా వైపు), తూర్పు(ఇండొనేసియా వైపు) ప్రాంతాలమధ్య ఉండే ఉష్ణోగ్రతల వ్యత్యాసం వల్ల అనుకూల, ప్రతికూల, తటస్థ ద్విధ్రువ (డైపోల్) స్థితులు ఏర్పడవచ్చు. అనుకూల స్థితి ఎల్ నినోవల్ల ముందుకు కదల్లేని రుతుపవనాలకు బలం చేకూర్చి భారత్ వైపు వచ్చేలా చేస్తుంది. మిగిలిన రెండూ అందుకు భిన్నమైన ఫలితాలనిస్తాయి. దానికితోడు యురేసియా ప్రాంతంలో ఈసారి మంచుకవచం తక్కువుందంటున్నారు. దాన్ని పరిగణనలోకి తీసుకుంటే రుతుపవనాలు మెరుగ్గానే ఉంటాయనుకోవచ్చు. ఏదేమైనా ఈసారి రుతుపవనాలపై ఏ ప్రభావాలు బలంగా పనిచేస్తాయో, వాటి ఫలితాలెలా ఉంటాయో పెద్ద సస్పెన్స్. అంతా సవ్యంగా ఉండాలని కోరుకోవటం మినహా ఎవరైనా చేయగలిగిందేమీ లేదు.

# డీ-లిమిటేషన్.. హైబ్రిడ్ పరిష్కారం!

దేశ రాజకీయ దిశను, రాష్ట్రాల మధ్య అధికార సమతుల్యతను శాసించే పెనుమార్పు కానున్నది. జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించాలనే రాజ్యాంగ సూత్రానికి, అభివృద్ధి చెందిన రాష్ట్రాల రాజకీయ ఉనికికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో 'మధ్యేమార్గం' వెతకాల్సిన బాధ్యత నేటి నాయకత్వంపై ఉంది. కేంద్రం లెక్కల ప్రకారం ఇప్పుడున్న పార్లమెంట్ సీట్లు 543ను 50 శాతం పెంచుతూ 850కి తేబోతున్నది. అందులో కేంద్రపాలిత ప్రాంతాలకు 35 సీట్లు కేటాయించింది. ఇక రాష్ట్రాలకు 815 సీట్లు దక్కనున్నాయి. అయితే, ఏ ప్రాతిపదికన ఈ సీట్లను పెంచుతున్నారనే విషయం స్పష్టంగా చెప్పడం లేదు. ఒక పక్క ఎంపీ సీట్లను 1971లో జరిగిన జనాభా లెక్కన ప్రకారం డీలిమిటేషన్ చేశారు. ఆ తర్వాత ఎలాంటి మార్పులు చేయలేదు. 2011లో జనాభా లెక్కలు జరిగినా.. ఆ తర్వాత జనాభా ఎన్యూమరేషన్ జరగనేలేదు. 2026లో జనాభా లెక్కించే ప్రక్రియ మొదలుకానున్న సమయంలోనే ఈ డీలిమిటేషన్ తీసుకురావడమే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అందులోనే మహిళా బిల్లును తెస్తా మనడం వల్ల గందరగోళంగా మారింది. కేంద్రం నియోజక వర్గాల సంఖ్య పెంచాలన్న ఉద్దేశం సరైనదే.. కానీ, అవలంబిస్తున్న విధానంపైనే దక్షిణాది రాష్ట్రాల్లో వ్యతిరేకత వస్తున్నది.

### డీలిమిటేషన్ అవసరమే.. కానీ,

1950లో ఒక ఎంపీ దాదాపు 5 లక్షల నుంచి 7.5 లక్షల మందికి ప్రాతినిధ్యం వహించేవారు. ఇప్పుడు అది ఏకంగా కొన్ని నియోజకవర్గాల్లో 30 లక్షలకు మించి పోయింది. దీనివల్ల ఓటరు ప్రయోజనాలకు గండిపడుతున్నది. ఒకవేళ జనాభా ప్రాతిపదికను మాత్రమే కొలమానంగా తీసుకుంటే అభివృద్ధి చెందుతున్న లేదా జీడీపీ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల ప్రయోజనాలకు ఇప్పుడు కాకున్నా.. భవిష్యత్తులో నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. తమిళనాడు, కర్ణాటక సీఎంలు ఫెడరల్ స్ఫూర్తికి పూర్తిగా విఘాతమని ప్రకటించారు. కానీ, విధానంలో మార్పులను సూచించలేదు. ఏపీ సీఎం చంద్రబాబు దక్షిణాదిలో వృద్ధుల జనాభా పెరుగుతున్నదని.. డివిడెండ్‌లా కేంద్రం గ్రాంట్ ఇవ్వాలని మాత్రం సూచించా రు. అయితే, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం




హైబ్రిడ్ విధానాన్ని ప్రో-రేటా పద్ధతిలో విభజన చేయవచ్చని విశ్లేషించారు.. కేంద్రం డీలిమిటేషన్ ప్రకారం ఉదాహరణకు 100సీట్లు పెంచాలని అనుకుంటే అందులో 50 శాతం 50 సీట్లు జనాభా ఆధారంగా పెంచాలి. మిగతా 50సీట్లు ఆదాయం వస్తున్న రాష్ట్రాలకు మాత్రమే పెంచాలి. దీనివల్ల ఆదాయం వస్తున్న రాష్ట్రాలకు చట్టసభల్లో తగిన గౌరవం కల్పించినట్టు అవుతుంది. లేదంటే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల మద్దతు ఉంటే చాలు.. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి వస్తే, దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో అరణ్య రోదనగానే మిగిలే ప్రమాదం ఉన్నది.

### ఫెడరల్ స్ఫూర్తికి 'విప్' విఘాతం

కేంద్రం చేస్తున్న వాదన ప్రకారం.. ఉత్తరాది అయినా, దక్షిణాది అయినా ఆయా రాష్ట్రాల్లో ఉన్న సంఖ్యలో 50 శాతం పెరుగుతుంది.. దానివల్ల నష్టమేంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. కానీ, చట్టసభల్లో ప్రాతినిధ్యం ఒక్కటే కాదు.. నియోజకవర్గాల నిధులు సహా ఎన్నో విషయాల్లో భారీ మార్పులు జరుగుతాయి. అందులో దక్షిణాదికి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా ఏదైనా బిల్లు విషయంలో అధికార పార్టీ చెప్పిందే ఎంపీలు చేయాల్సి వస్తుంది. సభ్యులు ఎక్కువ ఉన్న ఉత్తరాదికే ఏ పార్టీ అయినా ప్రాధాన్యం ఇవ్వక తప్పదు.. అది అధికారంలో ఉన్నదైనా, ప్రతిపక్షంలో ఉన్నదైనా 'ఓట్ పోలరైజేషన్' రాజకీయాలకే మక్కువ చూపిస్తారు. దానివల్ల అనివార్యంగా దక్షిణాది ప్రయోజనాలకు తూట్లు పడక తప్పదు. రాష్ట్ర ప్రయోజనాలకు మరో ముఖ్యమైన అడ్డంకి 'విప్'.. మనదేశంలో దక్షిణాది ప్రజల సంశయాలు పోగొట్టాలంటే ప్రతి బిల్లుకు విప్ జారీ చేసే సంస్కృతిని కేంద్ర ప్రభుత్వమే పక్కనబెట్టాలి. ముఖ్యమైన బిల్లులకు మాత్రమే విప్ జారీ చేయాలి. ఫలితంగా ప్రాంతీయ అసమానతలకు కారణమయ్యే బిల్లుల విషయంలో ఎంపీలు స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారు. వాళ్లు దొంగ ఓటు వేయాల్సిన అవసరం లేదు.. ప్రాంతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటున్నామని బహిరంగంగా ఓటు వేయాలి. దీనివల్ల దక్షిణాది ప్రయోజనాలకు భవిష్యత్తులోనూ నష్టం జరగకుండా ఉంటుంది.

### 'హైబ్రిడ్' ఫార్ములా.. 50:25:25

ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా శాస్త్రీయమైన వెయిటేజీ విధానం అమలు చేయాలి.. అంటే జనాభా ప్రాతిపదికన పెంచే సీట్లను 50 శాతానికి పరిమితం చేయాలి. దేశాభి వృద్ధికి నిధులు సమకూరుస్తున్న రాష్ట్రాలను ప్రోత్సహించడానికి 25 శాతం సీట్లు కేటాయించాలి. సామాజిక అభివృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకుని విద్య, ఆరోగ్యం, జనాభా నియంత్రణలో రాణించిన రాష్ట్రాలకు గుర్తింపుగా మిగిలిన 25 శాతం సీట్లు కేటాయించాలి. ఈ పద్ధతి వల్ల ఉత్తర-దక్షిణ రాష్ట్రాల మధ్య సీట్ల పంపిణీలో సమతుల్యత ఏర్పడుతుంది. అంతే కాకుండా మిగతా రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను స్ఫూర్తిగా తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. డీ-లిమిటేషన్ అనేది ఉత్తర-దక్షిణ విద్వేషాలకు దారితీయకుండా, అందరినీ కలుపుకుపోయే 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో జరగాలి. అంకెలు పెరగడం ముఖ్యం కాదు, ఆ అంకెల వెనుక ఉన్న ప్రజల ఆశయాలకు న్యాయం జరగడం అన్నింటికంటే ముఖ్యమని నాయకులు గుర్తించాలి. రాజకీయ ప్రయోజనాల కంటే దేశ సమగ్రతే మిన్న అని భావించినప్పుడే ఈ క్లిష్టమైన సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\